

పక్షుల కిలకిలరావాలు.. పచ్చదనం పరుచుకున్న కొండలు... అదే క్షణాన మంచు దుప్పటిని చీల్చుకుంటూ పూలవనం నుంచి నిద్రలేచిన సూరీడు లేలేత కిరణాలతో తొలిపొద్దుకు సిద్ధమయ్యాడు. నూతన సంవత్సరానికి స్వాగతం పలికేల ఆశల పల్లకిలో... ఆకాంక్షల హరివిల్లులా... ఆహ్లాదాన్ని పంచుతూ ప్రకృతి ఒడిలో సేదతీరినట్లుగా కనిపించాడు. పెద్దపల్లి శివారులో ఇదిగో ఇలా భానుడు కనువిందు చేశాడు. ఈ సుందర దృశ్యాన్ని 'సాక్షి' తన కెమెరాలో బంధించింది.

- ఫొటో: మర్రి సతీష్‌కుమార్, పెద్దపల్లి



సాక్షి 24|7
పెద్దపల్లి
సోమవారం 1-1-2018

కాలగమనంలో మరో వత్సరం గతించింది. కోటి ఆశలు.. కొంగొత్త ఊసులతో 2018 సంవత్సరం స్వాగతం పలుకుతోంది. కొత్త సంవత్సరానికి వెల్‌కం చెప్పేందుకు జిల్లావ్యాప్తంగా పిల్లా... పాప.. చిన్నా.. పెద్ద సిద్ధమయ్యారు. ఈ ఏడాది ప్రతి ఒక్కరి సంకల్పం నెరవేరాలని.. అందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ.. హ్యాపీ న్యూ ఇయర్...

ఓవర్ టు మంచిర్యాల

ఇన్‌చార్జి కలెక్టర్, జేసీగా కర్ణన్

ప్రభాకర్‌రెడ్డికి నో ఎక్స్‌టెన్షన్

జిల్లాకు మళ్లీ ఇన్‌చార్జి పాలనే



ఇన్‌చార్జి కలెక్టర్ కర్ణన్

సాక్షి, పెద్దపల్లి: ఇక నుంచి జిల్లా పరిపాలన మంచిర్యాల నుంచి సాగనుంది. ప్రస్తుత ఇన్‌చార్జి కలెక్టర్ ఎస్.ప్రభాకర్‌రెడ్డి ఆదివారం పదవీవిరమణ చేయగా, ఆయన స్థానంలో మంచిర్యాల కలెక్టర్ ఆర్.వి.కర్ణన్‌కు కలెక్టర్, జాయింట్ కలెక్టర్‌గా రెండు బాధ్యతలు అప్పగించారు. ముందుగా ప్రచారం జరిగినట్లు ఎస్.ప్రభాకర్‌రెడ్డికి ఎక్స్‌టెన్షన్ ఇవ్వలేదు. ఏడు నెలలుగా ఇన్‌చార్జి కలెక్టర్ పాలనలోనే జిల్లా కొనసాగుతుండగా, మరోసారి మంచిర్యాల కలెక్టర్‌కు అదనపు బాధ్యతలు అప్పగించడం చర్చనీయాంశంగా మారింది.

ఇన్‌చార్జి కలెక్టర్‌గా కర్ణన్

కలెక్టర్, జాయింట్‌కలెక్టర్‌గా మంచిర్యాల కలెక్టర్ ఆర్.వి.కర్ణన్‌కు పూర్తి అదనపు బాధ్యతలు(ఎఫ్ఏసీ) అప్పగించారు. ప్రస్తుత ఇన్‌చార్జి కలెక్టర్ ఎస్.ప్రభాకర్‌రెడ్డి ఆదివారం పదవీవిరమణ పొందారు. ఆయననే కొనసాగిస్తారని, కరీంనగర్ కలెక్టర్ సర్ఫరాజ్‌అహ్మద్‌కు ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగిస్తారని, గతంలో ఆర్డీవోగా పనిచేసిన నారాయణరెడ్డి, కరీంనగర్ కమిషనర్‌గా పనిచేసిన అమయ్‌కుమార్‌లను జేసీగా నియమిస్తారని ప్రచారం జరిగింది. కానీ అనూహ్యంగా మంచిర్యాల కలెక్టర్ కర్ణన్‌కు అదనపు బాధ్యతలు అప్పగిస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్.పి.సింగ్ శనివారం అర్ధరాత్రి ఉత్తర్వులు జారీ చేశారు. కర్ణన్‌కు పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించడం విశేషం.

ప్రభాకర్‌రెడ్డికి నో ఎక్స్‌టెన్షన్

ఇన్‌చార్జి కలెక్టర్ ఎస్.ప్రభాకర్‌రెడ్డికి ఎక్స్‌టెన్షన్ ఇచ్చి కొనసాగిస్తారని విస్తృతంగా ప్రచారం జరిగింది. ఆదివారంతో ఆయన సర్వీసు ముగిసిపోయినా, జిల్లాలో కొనసాగుతున్న కాళేశ్వరం ప్రాజెక్ట్ పనుల భూసేకరణ పూర్తి కాకపోవడంతో సర్వీసు పొడగిస్తారని అంతా భావించారు. కానీ ఆయన మాత్రం రిటైర్‌మెంట్‌కే మొగ్గుచూపుతూ వచ్చారు.

మళ్లీ ఇన్‌చార్జి పాలనే !

జిల్లాకు మళ్లీ ఇన్‌చార్జి పాలనే దిక్కయింది. పెద్దపల్లి జిల్లాగా ఏర్పడ్డాక కేవలం ఏడు నెలలు మాత్రమే పూర్తి స్థాయి కలెక్టర్ పరిపాలన కొనసాగింది. గత మే 2న అప్పటి కలెక్టర్ అలుగు వర్షిణిపై అనూహ్యంగా బదిలీ వేటు పడగా, అదేరోజు జాయింట్ కలెక్టర్‌గా ఉన్న ఎస్.ప్రభాకర్‌రెడ్డి కలెక్టర్‌గా అదనపు బాధ్యతలు చేపట్టారు. అప్పటి నుంచి కొత్త కలెక్టర్ వస్తారంటూ పలుమార్లు ప్రచారం జరిగినా, ప్రభాకర్‌రెడ్డియే జేసీ, కలెక్టర్‌గా కొనసాగుతూ వచ్చారు. ఆయన పదవీవిరమణ పొందడంతో కలెక్టర్, జేసీ పోస్టులు రెండూ ఖాళీ అయ్యాయి. ఇందులో ఏదో ఒక పోస్టును

- మిగతా 2లో▸

రైతుఖాతాకే రాయితీ

ఎరువుల దుకాణాల్లో ఈ–పాస్ మిషన్లు

ఆధార్‌కార్డు ఉంటేనే ఎరువులు • నేటి నుంచే అమల్లోకి



పీఓఎస్ యంత్రంపై వివరాలపై అవగాహన కల్పిస్తున్న అధికారులు

పెద్దపల్లిరూరల్: రాయితీ ఎరువులు పక్కదారి పట్టకుండా ఉండేందుకు వీలుగా కేంద్ర ప్రభుత్వం పకడ్బందీ చర్యలు చేపట్టింది. ప్రతి డీలరు వద్ద ఈ–పాస్ యంత్రాలను అందుబాటులో ఉంచి

- మిగతా 2లో▸


మినీ FOCUS **లైన్ క్లియర్**

- 7లో▸



- 16లో

నేరాలనియంత్రణపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు రామగుండం పోలీస్‌కమిషనర్ విక్రమ్‌జిత్ దుగ్గల్ తెలిపారు. కొత్త సంవత్సరంలో పోలీస్‌శాఖ చేపట్టే కార్యక్రమాలపై 'సాక్షి'తో వివరించారు. –గోదావరిఖని



ఆత్మీయ వీడ్కోలు

పెద్దపల్లి ఇన్‌చార్జి కలెక్టర్ ప్రభాకర్‌రెడ్డి ఆదివారం పదవీవిరమణ చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధికారులు ఆత్మీయ వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఉద్యోగ బాధ్యతలు విజయవంతం నిర్వహించేందుకు సహకరించిన జిల్లా ఉద్యోగులకు ప్రభాకర్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

–పెద్దపల్లిఅర్బన్

- 16లో

ఓవర్ టు మంచిర్యాల

▶మొదటిపేజీ తరువాయి

పూర్తి స్థాయిలో భర్తీ చేస్తారని ఊహించారు. కానీ ప్రభుత్వం అదనపు బాధ్యతల వైపే మొగ్గు చూపింది. ఫలితంగా గతంలో కనీసం జేసీగా అయినా పూర్తిస్థాయి అధికారి ఉండగా, ఇప్పుడు కలెక్టర్, జేసీ రెండు పోస్టులు ఇన్‌చార్జితోనే సరిపెట్టారు. ఇప్పటికే ఆర్‌డీఓ అశోక్‌కుమార్ డీఆర్వో ఇన్‌చార్జిగా ఉన్నారు. దీంతో జిల్లా అధికార యంత్రాంగానికి సంబంధించి కీలకమైన కలెక్టర్, జేసీ, డీఆర్‌ఓ పోస్టులు ఇన్‌చార్జీల చేతిలో ఉండడం పాలనపై ప్రభావం చూపే అవకాశం ఉంది. కాగా జిల్లాల కుదింపుపై విస్తృతస్థాయిలో ప్రచారం జరుగుతుండగా, కలెక్టర్, జేసీ రెండు అదనపు బాధ్యతలను ఒక్క అధికారికే ఇవ్వడం ప్రాధాన్యతను సంతరించుకొంది.



రైతుఖాతాకే రాయితీ

▶మొదటిపేజీ తరువాయి

ఆధార్‌కార్డు తెచ్చుకున్న రైతుకే ఎరువులు అందించేలా ఏర్పాట్లు చేశారు. ఈ విధానం జనవరి 1 నుంచి అమల్లోకి రానుంది. ఇప్పటికే పెద్దపల్లి జిల్లాలో 282 ఈపాస్ యంత్రాలను అందించారు. వినియోగంపై అవగాహన కల్పించారు. రూ.23వేల విలువ చేసే ఈపాస్ మిషన్లను ప్రభుత్వమే సమకూర్చింది.

రూ.75వేల కోట్ల రాయితీ

ఎరువుల అధిక వాడకాన్ని నియంత్రించేందుకు చర్యలు చేపట్టింది. ఇటీవల వరకు మార్కెట్‌లోకి వచ్చిన నిల్వలన్నింటికీ కేంద్రం రాయితీ ఇచ్చేది. దాదాపు రూ.75వేల కోట్లను రాయితీగా అందిస్తోంది. జనవరి 1 నుంచి రైతు ఖాతాకే నేరుగా రాయితీ (డైరెక్ట్ బెనిఫిషియరీ ట్రాన్స్‌ఫర్) పద్ధతిని అమల్లోకి తెస్తోంది. ఆధార్‌కార్డు నంబర్‌ను ఈ పాస్ మిషన్‌లో నమోదు చేస్తేనే రైతుకు ఎరువు అందనుంది.

నేటి నుంచి ఈ–పాస్ విక్రయాలు

ఎరువుల క్రయ, విక్రయాలన్నీ జనవరి 1 నుంచి ఈ–పాస్ యంత్రాల ద్వారానే జరగనున్నాయి. డిసెంబర్ 24 వరకు డీలర్లు తమ వద్ద ఉన్న ఎరువుల వివరాలను నమోదు చేసి ట్రయల్‌గా అమ్మకాలు సాగించారు. జనవరి 1 నుంచి ఈ పద్ధతినే అమ్మకాలు చేయాలని వ్యవసాయశాఖ కమిషనర్ పార్థసారథి ఆదేశాలను జారీ చేశారు. ఆదేశాలు ఉల్లంఘించే వ్యాపారులపై కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. స్థానికంగా ఉండే వ్యవసాయాధికారులు పర్యవేక్షిస్తూ డీలర్లు పొరపాట్లు చేయకుండా సూచనలిస్తున్నారు.

క్లస్టర్‌కో మినీ భూసారకేంద్రం

గ్రామాలవారీగా రైతులకున్న భూముల వివరాలను ఇప్పటికే రైతు సమగ్రసర్వే ఆధారంగా సేకరించిన వ్యవసాయశాఖ, ఇప్పుడు ఆ భూమిలో ఉన్న సారాన్ని గుర్తించి రైతుకు ఓ కార్డును అందించేందుకు సన్నద్ధమవుతోంది. దీని ఆధారంగా ఆ భూమిలో ఏ రకమైన ఎరువులను వినియోగించాలో కూడా నమోదు చేసి ఉంటుంది. ఆ అవసరం మేరకే సదరు రైతుకు ఎరువులను ఆధార్‌కార్డు నంబర్ ద్వారా అందిస్తారు. మండలాల్లోని క్లస్టర్‌కేంద్రాల్లో మినీ భూసారకేంద్రాలను ఇప్పుడిప్పుడే ప్రారంభించడంతో ఈ ప్రక్రియ నెమ్మదిగా సాగుతోంది.

జిల్లాలో 282 యంత్రాలు

జిల్లాలోని 14 మండలాల్లో ఉన్న 282 యంత్రాలను డీలర్లకు అందించారు. జిల్లా కేంద్రమైన పెద్దపల్లిలో పలుమార్లు సమావేశాలను ఏర్పాటు చేసి డీలర్లకు అవగాహన కల్పించారు. అయితే డీలర్లకు ఇచ్చిన ఈ–పాస్ యంత్రాల్లో ఆరు మిషన్లు పనిచేయడం లేదని అధికారులు గుర్తించారు. వాటిని పర్యవేక్షించే సిబ్బందితో సత్వరమే మరమ్మతులు చేయించి ఇబ్బందుల్లేకుండా అమ్మకాలు జరిపించేందుకు చర్యలు తీసుకుంటున్నారు.

గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

చీఫ్‌విప్ ఈశ్వర్



కండువా కప్పుతున్న చీఫ్‌విప్ కొప్పుల ఈశ్వర్

ధర్మారం(పెద్దపల్లి): గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని చీఫ్‌విప్ కొప్పుల ఈశ్వర్ అన్నారు. మండలంలోని కొత్తూరులో ఆదివారం పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈశ్వర్ మాట్లాడుతూ కులసంఘాల సభ్యుల కోరిక మేరకు ప్రతి కులానికి ఒక కమ్యూనిటీ భవనాన్ని నిర్మించుటకు నిధులు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. గ్రామాల అభివృద్ధికి తన శక్తివంచన మేరకు పనిచేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని మున్నూరుకాపు సంఘం నాయకులు టీఆర్‌ఎస్‌లో చేరారు. జిల్లా గ్రంథాలయసంస్థ చైర్మన్ రఘు వీర్‌సింగ్, సర్పంచ్ మద్దెల శంకరయ్య, ఎంపీటీసీ లింగ య్య, ఎంపీడీవో చంద్రప్రకాశ్, నాయకులు మేడారం సింగిల్‌విండో చైర్మన్ నర్సింగారావు, మార్కెట్ వైస్‌చైర్మన్ కె.మల్లారెడి పాల్గొన్నారు.











సిరిసిల్లక్రైం: మీ ఇంటికి తాళం వేశారా..అయితే పక్కింటి వారికి కాస్త చెప్పి వెళ్లండి. లేకుంటే మీరు తిరిగొచ్చే లోపే మీ ఇల్లు గుల్ల కావచ్చు. ఇటీవల ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో తాళం వేసి ఉన్న ఇళ్లే లక్ష్యంగా దొంగతనాలు జరుగుతున్నాయి. గత నెలలో వరుసగా మూడు రోజులు క్రిస్మస్ సెలవులు రావడంతో ఇళ్లకు తాళం వేసి బంధువుల వద్దకు వెళ్లిన వారి ఇళ్ల తాళాలు పగిలిపోయాయి. బీరువాలో సొమ్ము మాయమవుతోంది. చోరీకి గురవుతున్న సొమ్మును రికవరీ చేస్తున్నట్లు పోలీసులు చెబుతున్నప్పటికీ అసలు రాత్రి వేళ గస్తీ పెంచితే దొంగతనాలను నివారించవచ్చని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. డిసెంబర్‌లో వరుస దొంగతనాలు జరిగిన నేపథ్యంలో ప్రత్యేక కథనం.

- వరుస దొంగతనాలతో బెంబేలు
- సెలవులు వస్తే ముచ్చెమటలు
- రాత్రి నిఘా పెంచాలంటున్న జనం



తాళముంటే తస్కరణే!

దొంగతనాలు.. రికవరీ

రాజన్న సిరిసిల్ల జిల్లాలో 2017లో 90 దొంగతనాలు జరిగినట్లు గణాంకాలు చెబుతున్నాయి. బంగారం వెండితోపాటు పలు ఆభరణాలు, టీవీలు చోరీకి గురికాగా వాటి విలువ రూ.15.31లక్షలు ఉన్నట్లు పోలీస్ శాఖ వెల్లడించింది. దొంగలను అరెస్టు చేయడంతోపాటు వారి నుంచి రూ.14.97లక్షలు రికవరీ చేసినట్లు అధికారులు తెలిపారు. దొంగతనం జరిగిన తర్వాత దొంగలను అరెస్టు చేయడం, సొమ్ము రికవరీ చేయడం కంటే ముందస్తుగా గస్తీ పెంచితే బాగుంటుందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. ట్రాఫిక్ నియంత్రణ, డ్రంకెన్‌డ్రైవ్‌పై అధికంగా దృష్టి పెట్టినట్లు కేసు నమోదు, జరిమానాలతోనే తెలుస్తుంది.

మైనర్లు అధికం

దొంగతనాలు చేస్తూ ఇప్పటి వరకు పట్టుబడిన వారిలో ఎక్కువగా మైనర్లు, స్థానికులే ఉన్నట్లు పోలీసుల రికార్డులు తెలుపుతున్నాయి. స్థానికంగా ఉంటూ జులాయిగా తిరిగే వారే తాళం వేసిన ఇళ్ల సమాచారం సేకరిస్తూ చోరీలకు పాల్పడుతున్నట్లు పోలీసులకు చిక్కుతున్న వారితో బహిర్గతమైంది. దీనికి తోడు చిన్నపాటి వస్తువులు అమ్మేందుకు గల్లీల్లో తిరిగే వారు సైతం దొంగతనాలకు పాల్పడుతున్నట్లు తెలుస్తుంది. అయితే ఎక్కువమట్టుగా ఇతర ప్రాంతాలకు చెందిన వారు ముఠాలుగా ఏర్పడి దొంగతనాలకు పాల్పడుతున్నట్లు ఓ పోలీస్ ఉన్నతాధికారి తెలిపారు. సిరిసిల్ల, జగిత్యాల, సిద్దిపేట జిల్లాలో ఇలాంటి ఘటనలు చోటుచేసుకున్నాయన్నారు.

అవగాహన అవసరం



వరుస సెలవులు, పండుగలు ఉన్న సమయంలో ఇంటి యజమానులు పాటించాల్సిన జాగ్రత్తలను వివరించి దొంగతనాలకు చెక్ పెట్టవచ్చు. ఇంటిలో ఎవరు లేకుంటే ఆ విషయాన్ని సంబంధిత పోలీస్‌స్టేషన్‌లో సమాచారం అందించడం ద్వారా ఆ ప్రాంతంలో పోలీసుల గస్తీ అధికంగా ఉంటుందనే విషయం తెలుసుకోకపోవడం ప్రధాన సమస్య. పోలీస్‌శాఖ సైతం ఈ దిశగా అవగాహన కల్పించకపోవడం కూడా ఓ సమస్యే.

బుగ్గారంలో పలు ఇళ్లలో చోరీ

బుగ్గారం(ధర్మపురి): బుగ్గారంలో శనివారం అర్ధరాత్రి పలు ఇళ్లలో భారీ చోరీ జరిగింది. ఏడు ఇండ్లతో పాటు, ఒక చికెన్ సెంటర్‌లో దొంగలు చొరబడి చోరీకి యత్నించగా మూడు ఇళ్లలో ఆభరణాలు, నగదు ఎత్తుకెళ్లారు. ఆదివారం తెల్లవారుజామున స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. అక్కడికి చేరుకున్న పోలీసులు చోరీకి గురయిన ఇళ్లను పరిశీలించారు. గ్రామానికి చెందిన కప్పల పోశవ్వ ఇంట్లో రూ. 1, 30 లక్షల నగదు, రెండుతులాల బంగారం, 75 తులాల వెండి, ఆదిమల్ల లక్ష్మీ ఇంట్లో తులంబంగారం, రూ. 1500 నగదు, పోగుల ఎల్లవ్వ ఇంట్లో అర్ధతులం బంగారం చోరీకి గురైందని ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఎస్పీ అనంతశర్మ ఘటనా స్థలాన్ని పరిశీలించారు. దొంగల కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేసినట్లు తెలిపారు.

ఇటీవల జరిగిన దొంగతనాలు

- జగిత్యాల జిల్లా కేంద్రంలోని విద్యానగర్‌లో ఓ కుటుంబం గత ఆదివారం సెలవు కావడంతో తల్లిగారింటికి వెళ్లగా..దొంగలుపడి దాదాపు రూ.50వేల విలువైన బంగారు ఆభరణాలు, నగదు ఎత్తుకెళ్లారు.
- కోరుట్ల మండలం గుమ్లాపూర్‌కు చెందిన ఓ మహిళ, బంధువుల ఇంటికి వెళ్లగా.. ఎనిమిది తులాల బంగారు ఆభరణాలు, రూ.5వేల నగదు ఎత్తుకెళ్లారు.
- క్రిస్మస్‌కు ముందు వచ్చిన వరుస సెలవులతో పలువురు ఉద్యోగస్తులు సిరిసిల్ల నుంచి వారి స్వగ్రామాలకు వెళ్లారు. ఇదే అదనుగా దొంగలు తాళాలు వేసిన ఇళ్లే లక్ష్యంగా దొంగతనాలకు పాల్పడ్డారు. రూ.3లక్షల వరకు ఆస్తిని కొల్లగొట్టారు. సిరిసిల్ల పాతబస్టాండ్ ఏరియాలో బ్యాగుల దొంగతనం, పిక్‌ప్యాకెటింగ్ ఘటనలతో బాధితులు పోలీసులను ఆశ్రయించారు.

నైట్ పెట్రోలింగ్ పెంచుతాం



వరుస దొంగతనాలు జరుగుతున్నక్రమంలో నైట్ పెట్రోలింగ్ పెంచుతాం. సిరిసిల్లతోపాటు జగిత్యాల, సిద్దిపేట జిల్లాల్లోనూ ఒకే రోజు వరుసగా పలు ఇళ్లల్లో దొంగతనాలు జరిగాయి. వాటిపై సమీక్షించాం. ఇదంతా ఓ గ్రూప్ సభ్యుల పనిగా ప్రాథమిక అంచనాకు వచ్చాం. దొంగతనాల నివారణపై కఠిన నిర్ణయాలు తీసుకుంటున్నాం.

– వెంకటరమణ, డీఎస్పీ, రాజన్న సిరిసిల్ల

జిల్లాల్లో మహబూబ్‌నగర్ గ్యాంగ్

కోరుట్ల: ఆ గ్యాంగ్ ఊళ్లోకి వచ్చిందంటే చాలు.. ఒక్క ఇంటిలో చోరీతో సరిపెట్టుకోదు. ఏకకాలంలో ఐదు నుంచి పది ఇళ్లలో చోరీలకు పాల్పడుతూ బీభత్సం సృష్టిస్తుంది. ఒకరిద్దరు కాదు.. కనీసం ఏడుగురు సభ్యులతో ఉన్న ఈ ముఠా మహబూబ్‌నగర్ పరిసరాల్లోని అంతర్ రాష్ట్ర దొంగల ముఠాగా పోలీసులు అనుమానిస్తున్నారు. 'ఎర్కల గ్యాంగ్'గా పోలీసులు పిలుచుకునే ఈ ముఠా వారంరోజులుగా ఉమ్మడి కరీంనగర్ జిల్లాల్లో హల్‌చల్ చేస్తుంది.

శివారు ఇళ్లే టార్గెట్..

ఈ గ్యాంగ్ ముఠా సభ్యులు ఏదైనా ఓ ఊళ్లోకి వెళ్లి ఎవరికి వారు విడిపోయి పొద్దంతా ఊరిలో తిరుగుతారు. తాళాలు వేసి ఉన్న ఇళ్లను గమనిస్తారు. ఒక ఊళ్లో కనీసం పదితాళం వేసి ఉన్న ఇళ్లను దొంగతనం చేస్తారు. అక్కడి నుంచి వేరే గ్రామానికి వెళ్లిపోతారు.

పోలీసులకు సవాల్..

వారం వ్యవధిలో వరుసగా చోరీలకు పాల్పడుతున్న దొంగల ముఠాను పట్టుకోవడం పోలీసులకు సవాల్‌గా మారింది. ఈ దొంగల ముఠాను పట్టుకునేందుకు ప్రత్యేక పోలీసు బృందాలు ఏర్పాటుచేసినట్లు తెలిసింది. జిల్లాలోని గుమ్లాపూర్, చల్‌గల్, బుగ్గారం గ్రామాల్లో దొంగలకు చెందిన ఆనవాళ్ల కోసం డాగ్ స్క్వాడ్, క్లూస్ టీంల సాయంతో పోలీసులు ఆరా తీస్తున్నారు.

అనుమానం పెనుభూతమై..

- భార్య, కుమారుడిని హత్య చేసిన భర్త
- హుజూరాబాద్ మండలం రాంపూర్‌లో విషాదం



హత్యకు గురైన బాలమ్మ, వివేక్ మృతదేహాలు



బాలమ్మ (ఫైల్)



నిందితుడు శ్రీనివాస్

హుజూరాబాద్ రూరల్/ నస్పూర్: మంచిర్యాల జిల్లా నస్పూర్ మండలంలోని సీసీసీలో ఆదివారం ఉదయం కట్టుకున్న భార్య, కన్న కుమారుడిని కత్తితో గొంతుకోసి హత్య చేసిన సంఘటన పలువురిని దిగ్భ్రాంతికి గురిచేసింది. భార్యపై అనుమానం, కుటుంబ కలహాలతో సంపంగి శ్రీనివాస్ తన భార్య బాలమ్మ (19), వివేక్ (5నెలలు)లను కత్తితో గొంతు కోసి హత్య చేశాడు. సీసీసీలోని విద్యానగర్‌లో బండలు కొడుతూ జీవిస్తున్న (ఒడ్డెరులు) ఆలకుంట పీరక్క మొదటి కుమార్తె బాలమ్మకు ఏడాదిక్రితంమహబూబాబాద్ జిల్లా గూడూరుకు చెందిన సంపంగి శ్రీనివాస్‌తో వివాహం చేశారు. శ్రీనివాస్ కుటుంబంతో ఉపాధి నిమిత్తం హుజూరాబాద్ సమీపంలోని రాంపూర్‌కు వలస వచ్చాడు. భార్యపై అనుమానం పెంచుకున్న శ్రీనివాస్ నిత్యం మద్యం సేవించి ఇంట్లో తరచూ గొడవ పడుతుండేవాడు. గర్భిణిగా ఉన్న బాలమ్మను ఆమె తల్లి ఆరునెలల క్రితం ప్రసవం కోసం పుట్టింటికి తీసుకువచ్చింది. పలుమార్లు పెద్దల సమక్షంలో పంచాయితీ నిర్వహించినా శ్రీనివాస్‌లో మార్పురాలేదు. గుండెసంబంధిత వ్యాధితో జన్మించిన కుమారుడు వివేక్‌కు బాలమ్మ కూలీ పనులకు వెళ్లి ఆపరేషన్ చేయించింది. జులాయిగా తిరుగుతున్న శ్రీనివాస్ హుజూరాబాద్‌లో ఒక దొంగతనం కేసులో జైలుకు వెళ్లడంతో బాలమ్మ తల్లి విడిపించుకు వచ్చింది. క్రిస్మస్ పండుగకు సీసీసీకి వెళ్లిన శ్రీనివాస్ భార్యతో కలిసి అక్కడే ఏదైనా పని చూసుకుని ఉంటానని చెప్పాడు. రెండు రోజులుగా భార్యపై అనుమానంతో గొడవ పెట్టుకున్నాడు. ఆదివారం ఉదయం జరిగిన గొడవలో భార్య, కుమారుడిని కత్తితో గొంతు కోయడంతో వారు అక్కడికక్కడే మృతిచెందారు. సంఘటన స్థలాన్ని మంచిర్యాల డీసీపీ వేణుగోపాల్ రావు, సీసీసీ, నస్పూర్ సీఐ ప్రమోద్‌రావు, ఎస్సై ఉమాసాగర్ సందర్శించి వివరాలు సేకరించారు. నిందితుడు శ్రీనివాస్ పరారీలో ఉన్నాడు. ఈ మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. ఈ విషయమై హుజూరాబాద్ పోలీసులు రాంపూర్‌లో విచారించారు.

మూలగుట్టపై అస్థిపంజరం

- మూడేళ్ల క్రితం విద్యార్థి ఆత్మహత్య
- సర్టిఫికెట్ల ఆధారంగా గుర్తింపు



అస్థిపంజరాన్ని పరిశీలిస్తున్న పోలీసులు

గంగాధర (చొప్పదండి) : మండలం లోని కొండన్నపల్లి గ్రామశివారులో ఉన్న మాలగుట్టపై ఆదివారం అస్థిపంజరం లభ్యమైంది. అక్కడ లభించిన సర్టిఫికెట్ల ఆధారంగా ఓ విద్యార్థి మూడేళ్ల క్రితం ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు భావిస్తున్నారు. వారి వివరాల ప్రకారం... జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలం రంగపేట గ్రామానికి చెందిన మారెపు స్వామిదాసు (26) బెంగళూరులో ఎమ్మెస్సీ బయోటెక్నాలజీ చేస్తున్నాడు. మూడేళ్ల క్రితం అదృశ్యమయ్యాడు. ఆదివారం గొర్రెల కాపరులకు మాలగుట్టపైన ఉన్న ఓ సొరంగం సమీపంలో అస్థిపంజరం కనిపించగా సర్పంచ్‌కు సమాచారం అందించారు. సర్పంచ్ అంజలి, పోలీసులు అక్కడకు చేరుకుని పరిశీలించారు. అస్థిపంజరం పక్కనే ఉన్న బ్యాగును పరిశీలించగా అందులో మృతుడి చదువుకు సంబంధించిన ధ్రువపత్రాలు, అసెంబ్లీ ఎలక్షన్‌కు సంబంధించిన బ్యాలెట్ పేపర్ ఉంది. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

వాతావరణం

రానున్న 24 గంటల్లో ఢిల్లీ, వాయవ్య భారతదేశం, ఉత్తరప్రదేశ్, బిహార్, ఉత్తర మధ్యప్రదేశ్, ఉత్తర జార్ఖండ్, అస్సాంలలో దట్టమైన పొగమంచు ఆవరించి ఉంటుంది. అండమాన్, నికోబార్ దీవుల్లో మోస్తరు వర్షాలు, ఆంధ్రప్రదేశ్, ఒడిశా తీరప్రాంతాల్లో తేలికపాటి వర్షం కురిసే అవకాశం ఉంది. పశ్చిమ హరియాణా, ఉత్తర రాజస్తాన్‌లో చలిగాలులు వీచే అవకాశం ఉంది.

గుంటూరు/కరీంనగర్ వాతావరణం

గరిష్ఠం కనిష్ఠం

32.2°/14.2° 31.0°/12.0°

జాతీయం

నగరం	గరిష్ఠ	కనిష్ఠ
ఢిల్లీ	23.9	06.4
కోల్‌కతా	27.2	15.3
బెంగళూరు	26.8	16.1
ముంబై	31.7	16.3
చెన్నై	30.5	22.4

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ఠ/కనిష్ఠ	పట్టణం/జిల్లా	గరిష్ఠ/కనిష్ఠ
ఒంగోలు	33.7/20.9	తాడేపల్లిగూడెం	30.8/19.7
గుంటూరు	32.2/14.2	కర్నూలు	30.8/16.8
ఖమ్మం	31.8/11.0	హైదరాబాద్	30.8/12.0
చిత్తూరు	31.5/18.5	రంగారెడ్డి	30.8/12.0
తిరుపతి	31.5/18.5	కడప	30.7/17.5
విజయవాడ	31.5/18.5	విశాఖపట్నం	30.6/21.8
నెల్లూరు	31.4/22.0	నిజామాబాద్	30.5/13.9
మెదక్	31.2/09.7	ఆదిలాబాద్	30.4/05.7
అనంతపురం	31.1/16.2	కాకినాడ	30.0/19.4
మహబూబ్‌నగర్	31.1/15.0	వరంగల్	29.7/13.5
కరీంనగర్	31.0/12.0	నల్లగొండ	29.1/13.6
ఏలూరు	30.8/19.7	శ్రీకాకుళం	27.9/15.5
రాజమండ్రి	30.8/19.7	విజయనగరం	27.9/15.5

బుల్లితెర www.sakshi.com

SAKSHI TV


ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 గుడ్ మార్నింగ్
ఉ.07.30 కేఎస్ఆర్ లైవ్ షో
ఉ.08.30 న్యూస్ ఫీచర్
ఉ.09.00 రీజనల్ న్యూస్
ఉ.09.30 బతుకు చిత్రం
ఉ.10.30 జనపథం
ఉ.11.30 న్యూస్ ఫీచర్
మ.02.30 డాక్టర్స్ టైమ్
సా.04.30 మార్గం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 ఉర్దూ న్యూస్
సా.06.00 రీజనల్ న్యూస్
రా.07.30 పొలిటికల్ కారిడార్
రా.08.00 ఫోర్త్ ఎస్టేట్
రా.09.00 న్యూస్ 360
రా.09.30 మ్యాగజైన్ స్టోరీ
రా.10.30 స్క్రీన్‌ప్లే

టీవీలో ఈరోజు సినిమాలు



జెమిని మూవీస్
ఉ.07.00 అమ్మోరు తల్లి
ఉ.09.30 ఉలవచారు బిర్యాని
మ.12.00 గ్యాంగ్ లీడర్
మ.03.00 చెప్పవే చిరుగాలి
రా.09.00 తుఫాన్



మూవీస్ నౌ
ఉ.09.45 మినియన్స్
ఉ.11.30 జురాసిక్ పార్క్
మ.01.30 ద జంగిల్ బుక్
మ.03.20 స్కైఫ్
రా.09.00 ద రివెనెంట్




హెచ్‌బీవో
ఉ.06.00 ట్రేసర్స్
ఉ.07.27 స్టోర్క్స్
ఉ.10.53 సూసైడ్ స్క్వాడ్
సా.06.59 మీట్ ద ఫాకర్స్
రా.09.00 మ్యాన్ ఆఫ్ స్టీల్



స్టార్ మూవీస్
ఉ.06.32 జూమ్
ఉ.08.13 ద క్రూడ్స్
ఉ.11.36 డాక్టర్ స్ట్రేంజ్
మ.01.46 ఫైండింగ్ డోరీ
రా.09.00 ఫ్రోజెన్



మా మూవీస్
ఉ.07.00 ఆనంద్
ఉ.09.00 డాన్
మ.12.00 ఖుషి
సా.06.00 భలే భలే మగాడివోయ్
రా.09.00 మాస్



జీ సినిమా
ఉ.07.30 కొరియర్ బాయ్ కళ్యాణ్
మ.12.02 ఫిర్ హెరా ఫేరీ
మ.03.20 వివాహ్
రా.09.00 బాఘీ
రా.11.49 అర్ష్: ఏక్ దీవానా

తిరుమల సమాచారం

తిరుమలలో ఆదివారం భక్తుల రద్దీ చాలా తగ్గింది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 6 కంపార్ట్‌మెంట్లు మాత్రమే నిండాయి.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

ఉచిత గదులు	–	ఖాళీ లేవు
రూ.50 గదులు	–	ఖాళీ లేవు
రూ.100 గదులు	–	ఖాళీ లేవు
రూ.500 గదులు	–	ఖాళీ లేవు

రద్దీ కారణంగా జనవరి రెండో తేదీ వరకు ప్రత్యేక సేవలు రద్దు చేశారు.



వేములవాడ ఆలయ సమాచారం

వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి వారి సన్నిధిలో ఆదివారం భక్తుల రద్దీ కొనసాగింది. రాత్రి 7 గంటలకు అందిన సమాచారం మేరకు...

కాంప్లెక్స్ పేరు	ఖాళీల సంఖ్య	అద్దె రూ.
అమ్మవారి కాంప్లెక్స్	01	1,000
నందీశ్వర కాంప్లెక్స్ ఏసీ	02	750
నందీశ్వర సాధారణ	ఖాళీలేవు	350
రాజేశ్వరపురం ఏసీ	ఖాళీలేవు	750
రాజేశ్వరపురం సాధారాణ	ఖాళీలేవు	350
లక్ష్మీగణపతి	14	250
పార్వతీపురం స్పెషల్	ఖాళీలేవు	500
పార్వతీపురంసాధారణ	ఖాళీలేవు	200
శివపురం	17	150
శంకరపురం	20	50

లడ్డూప్రసాదం, పులిహోర, లడ్డూ భోగం అందుబాటులో ఉన్నాయి.

– వేములవాడ



చికెన్ ధరలు

లైవ్ కోడి	:	120	బోన్‌లెస్	:	350
చికెన్	:	150	మటన్ కిలో	:	500
స్కిన్‌లెస్	:	140			- కరీంనగర్



Padi-Panta

వాతావరణంపైనే..
నువ్వు పంట దిగుబడులు

జగిత్యాల అగ్రికల్చర్: నువ్వు పంటను వేసవి పంటగా జనవరి 15నుంచి ఫిబ్రవరి 15వరకు విత్తుకుంటారు. సాగు పూర్తిగా వాతావరణంపై ఆధారపడి ఉంటుంది. ఈ నేపథ్యంలో నువ్వు పంటకు, వాతావరణానికి గల సంబంధాన్ని పొలాస వ్యవసాయ కళాశాల ప్రొఫెసర్ శోభారాణి వివరించారు.

పొడి వాతావరణం నువ్వులు పండించడానికి అనుకూలం. కొమ్మల పెరుగుదల, పూతపై చలి ప్రభావం చూపుతుంది.

కొంతమంది రైతులు తెలియక సెప్టెంబర్, అక్టోబర్ నెలల్లో నువ్వులను వేసినట్లేయితే పూతదశలో చలి ప్రభావానికి గురవుతుంది. నవంబర్, డిసెంబర్ నెలల్లో విత్తితే తొలి శాఖీయదశలో చలి వలన మొక్కలు గిడసబారి పెరుగుదల ఆగిపోతుంది. 23 నుంచి 37 డిగ్రీల సెంటీగ్రేడ్ ఉష్ణోగ్రతలు పూతకు అనుకూలం. ఇందులో 24 నుంచి 27 డిగ్రీల ఉష్ణోగ్రత పూతకు మరింత అనుకూలంగా ఉంటుంది. పగటి ఉష్ణోగ్రతలు 23 డిగ్రీలు, అంతకు తక్కువ, రాత్రి ఉష్ణోగ్రతలు18 డిగ్రీలు, అంతకు తక్కువ ఉంటే కాండం పెరుగుదల పూర్తిగా తగ్గిపోతుంది. తొలి శాఖీయదశలో చలి ప్రభావంతో కణుపుల సంఖ్య తగ్గిపోతుంది. శాఖీయ పెరుగుదల ఆలస్యమై పూత రావడానికి సమయం పడుతుంది. అందువల్ల పంట యొక్క కాలపరిమితి పెరుగుతుంది. కానీ దిగుబడి పెరగదు. 12 డిగ్రీల వద్ద మొలకశాతం బాగా తగ్గిపోతుంది.

15డిగ్రీల కన్నా తక్కువ ఉష్ణోగ్రతల వద్ద పురుష వ్యంధ్యత్వం వల్ల పుప్పొడి క్షీణించి ఫలదీకరణం దెబ్బతిని కాయ ఏర్పడదు. నువ్వులలో పువ్వులు ఉదయం 6.30 నుంచి 7గంటల మధ్య విచ్చుకోవడం మొదలవుతుంది. కీలాగ్రం యొక్క గ్రాహ్యక శక్తి పువ్వు విచ్చుకునే ఒకరోజు ముందుగానే మొదలై రెండురోజుల వరకు ఉంటుంది. కేసరాలు ఉదయం 6.30 నుంచి 7 గంటల మధ్య విచ్చుకోవడం మొదలవగా పుప్పొడి క్రియాశీలత 3 గంటలు మాత్రమే ఉంటుంది. ఉష్ణోగ్రతలు 24 నుంచి 27డిగ్రీల సెంటీగ్రేడ్ వరకు పుప్పొడి క్రియాశీలతకు అనుకూలంగా ఉంటుంది. 23 డిగ్రీలు, అంతకన్నా తక్కువ ఉష్ణోగ్రతల దగ్గర పుప్పొడి క్రియాశీలత తగ్గుతూ వస్తుంది. అందువలన ఫలదీకరణం జరగడం, కాయ ఏర్పడటం, గింజల సంఖ్య, బరువు తగ్గిపోతుంది. నువ్వులలో ఉదయం 7–8 గంటల వరకు 40– 45 శాతం, 8–9 గంటల వరకు 30–35 శాతం, 9–10 గంటల వరకు 15–20 శాతం ఫలదీకరణం జరుగుతుంది. దీన్నిబట్టి ఉదయం 7–8 గంటల వరకు ఉండే అల్ప ఉష్ణోగ్రత ప్రభావం పంటపై చాల ఎక్కువగా ఉంటుంది. సాధారణంగా విత్తిన 30–35 రోజుల మధ్య పూత మొదలై, 60–65 రోజుల వరకు కొనసాగుతుంది. ఈ మధ్య కాలంలో వచ్చె పూత అల్ప ఉష్ణోగ్రతలకు గురైతే దిగుబడి తగ్గే అవకాశం ఎంతైనా ఉంటుంది. సాధారణంగా తెలంగాణ జిల్లాల్లో డిసెంబర్ నెలలో ఫలదీకరణం సమయంలో ఉదయం ఉష్ణోగ్రతలు 23 డిగ్రీల కన్నా తక్కువ నమోదవుతున్నాయి. దీని కారణంగా పుప్పొడి క్రియాశీలత తగ్గిపోయి దిగుబడి 30–70 శాతం వరకు తగ్గుతుంది.



నువ్వు పంట



శోభారాణి

ఫిబ్రవరి 15 నుంచి విత్తుకునే పంటలో పూత అధిక ఉష్ణోగ్రతలకు గురయ్యే అవకాశముంటుంది. 37 డిగ్రీల కన్నా ఎక్కువ ఉష్ణోగ్రతలు పూత, ఫలదీకరణానికి అనుకూలం కాదు. ఎక్కువ ఉష్ణోగ్రతల వద్ద పుప్పొడి క్షీణిస్తుంది. ఫలదీకరణం జరుగక వల్ల మొక్కలో కాయలు, గింజలు ఏర్పడవు. అందువల్ల మొక్కలో ఉన్న నిల్వ పదార్థాలు కాత, గింజలు ఏర్పడటానికి ఉపయోగపడక, కొమ్మలు మాత్రమే ఎక్కువగా పెరగడం జరుగుతుంది. ఈ పరిస్థితుల్లో కొమ్మలు, ఆకులు ఎక్కువగా కనిపిస్తాయి. పువ్వులు, కాయలు ఉండవు. పూతదశలో బెట్ట ఉన్నట్లైయితే పుప్పొడి క్రియాశీలత, ఫలదీకరణం దెబ్బతిని కాయలో గింజల సంఖ్య తగ్గుతుంది. కాత సమయంలో బెట్ట మూలంగా కాయ పరిమాణం, గింజల బరువు తగ్గుతుంది. గింజ నిండుకునే దశలో బెట్ట వలన తాలుగింజలు ఏర్పడతాయి. పూత, కాత దశల్లో అధిక వర్షాలు పడితే మొక్కలు ఏపుగా పెరిగి పువ్వులు, కాయలు తగ్గడమే కాకుండా, చీడపీడల ఉధృతి పెరుగుతుంది.



చికెన్ (సుగుణ)	స్కిన్	స్కిన్‌లెస్
	140	170

భవిష్యం

మేషం: ఉత్సాహం, పట్టుదలతో ముందుకు సాగుతారు. ఆర్థిక విషయాలు సంతృప్తినిస్తాయి. పనులు విజయవంతంగా పూర్తి. వ్యాపారవృద్ధి. ఉద్యోగులకు అనుకూలం.

వృషభం: సన్నిహితులతో ముఖ్య విషయాలు చర్చిస్తారు. ఆలయాలు సందర్శిస్తారు. పనుల్లో స్వల్ప ఆటంకాలు. వ్యాపారాలు కొద్దిపాటి లాభాలు. ఉద్యోగులకు మార్పులు ఉండవచ్చు.

మిథునం: బంధువుల కలయిక. విందువినోదాలు. పనుల్లో పురోగతి. ఆధ్యాత్మిక చింతన. వాహనయోగం. వ్యాపారాలు లాభసాటిగా ఉంటాయి. ఉద్యోగులకు ప్రోత్సాహం.



కర్కాటకం: శ్రమకు ఫలితం కాస్త కనిపిస్తుంది. పనుల్లో జాప్యం. ఆర్థిక పరిస్థితి మందగిస్తుంది. పుణ్యక్షేత్రాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలు నత్తనడకన సాగుతాయి.

సింహం: దూరపు బంధువుల కలయిక. విందు వినోదాలు. యత్నకార్యసిద్ధి. మీ అంచనాలు నిజమవుతాయి. వ్యవహారాలలో విజయం. వ్యాపార, ఉద్యోగాలలో ముందడుగు వేస్తారు.

కన్య: అనుకున్న పనుల్లో విజయం. ఆప్తుల నుంచి ఆహ్వానాలు అందుతాయి. ఒక సమాచారం ఊరటనిస్తుంది. ఆలయ దర్శనాలు. వృత్తి, వ్యాపారాలు ఉత్సాహవంతంగా ఉంటుంది.

తుల: రుణాలు చేస్తారు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. బంధువులతో తగాదాలు. పనులు నెమ్మదిగా సాగుతాయి. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఒత్తిడులు.

వృశ్చికం: కుటుంబసమస్యలు. ఆర్థిక ఇబ్బందులు. పనులు నిదానంగా సాగుతాయి. ఆలయాలు సందర్శిస్తారు. వ్యాపారాలు స్వల్పంగా లాభిస్తాయి. ఉద్యోగులకు బాధ్యతలు పెరుగుతాయి.

ధనుస్సు: కొత్త కార్యక్రమాలు చేపడతారు. ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి. పలుకుబడి పెరుగుతుంది. బంధువులతో సఖ్యత. వృత్తి, వ్యాపారాలు ఉత్సాహవంతంగా ఉంటాయి.

మకరం: శుభకార్యాలకు హాజరవుతారు. ఆర్థికాభివృద్ధి. కీలక నిర్ణయాలు. వ్యవహారాలలో విజయం. ఆప్తుల నుంచి ఆహ్వానాలు. వృత్తి, వ్యాపారాలు అనుకూలిస్తాయి.

కుంభం: రాబడి కన్నా ఖర్చులు అధికం. పనులు నిదానంగా సాగుతాయి. పుణ్యక్షేత్రాలు సందర్శిస్తారు. బంధువులతో వివాదాలు. వృత్తి, వ్యాపారాలు సాదాసీదాగా ఉంటాయి.

మీనం: మిత్రులతో మాటపట్టింపులు. ధనవ్యయం. ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు. చేపట్టిన పనులు నిదానంగా సాగుతాయి. వృత్తి, వ్యాపారాలలో స్వల్ప మార్పులు.

– సింహంభట్ల సుబ్బారావు



హలో సాక్షి..

పెద్దపల్లి : 90102 77735
పెద్దపల్లి టౌన్ : 9494494498
పెద్దపల్లి అర్బన్ : 9393746070
పెద్దపల్లి రూరల్ : 97053 46653
సుల్తానాబాద్ : 9949627020
గర్రెపల్లి : 9494722433
కాల్వశ్రీరాంపూర్ : 97053 46655
ఎలిగేడు : 97053 46657
జూలపల్లి : 94419 25698
ఓదెల : 9963 557644
ధర్మారం : 9705346606



సుల్తానాబాద్‌లో ఏటీఎంలు పనిచేయక వినియోగదారులు ఇబ్బందులు పడుతున్నారు. బ్యాంకుల్లోకి వెళ్తే ఏటీఎంల వద్దే డబ్బులు తీసుకోవాలని చెప్తున్నా బ్యాంకర్లు ఏటీఎంలో డబ్బులు పెట్టకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారు.

- కుమార్ కిషోర్, సుల్తానాబాద్

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9010277735

పోచమ్మ ఆలయంలో భక్తుల సందడి

- బొంపల్లి జారుడుబండ వద్ద కిటకిట



పోచమ్మ తల్లికి మొక్కులు చెల్లిస్తున్న భక్తులు

పెద్దపల్లిరూరల్: ప్రతి ఏటా వరికోతలు పూర్తి చేసిన తర్వాత పోచమ్మ తల్లికి మొక్కులు చెల్లించడం రైతుల ఆనవాయితీ. పెద్దపల్లి మండలం బొంపల్లి జారుడు బండ పోచమ్మ ఆలయంలో రైతులు, భక్తులతో ఆదివారం సందడి నెలకొంది. పెద్దసంఖ్యలో భక్తులు ఆలయానికి చేరుకొని పోచమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పోచమ్మకు బోనాలను సమర్పించి తమను చల్లంగా చూసి, పంటల సాగులో మంచి దిగుబడులు వచ్చేలా దయ చూడాలని వేడుకున్నారు. పూజల అనంతరం కోళ్లు, మేకలు బలిచ్చి గుట్ట కింద వంట చేసుకొని విందు వినోదాలు చేసుకున్నారు. పెద్దపల్లి పట్టణంతోపాటు మండలంలోని పాలితం, కాసులపల్లి, కనగర్తి, చందపల్లి, పెద్దమ్మనగర్, బొంపల్లి గ్రామాల నుంచి ఎడ్లబండ్లు, ట్రాక్టర్లు, ఆటోలు, ద్విచక్ర వాహనాలపై ఇక్కడికి చేరుకున్నారు. ఆలయం పక్కనే మంచినీటి పథకం నుంచి పైప్‌లైన్ ద్వారా భక్తులకు నీటి సౌకర్యం కల్పించారు. ఇక్కడి జారుడు బండ వద్ద చిన్నారులు పైనుంచి కిందకు జారుతూ ఉత్సాహంగా గడిపారు.

సేవాభావం అలవర్చుకోవాలి



శ్రమదానం చేస్తున్న విద్యార్థులు

పెద్దపల్లిరూరల్: విద్యార్థులు చదువుతోపాటు సేవాభావాన్ని అలవర్చుకోవాలని మండలంలోని పెద్దబొంకూర్ సర్పంచ్ మొగుసాల సరోత్తంరెడ్డి అన్నారు. పెద్దపల్లి ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల విద్యార్థులతో కూడిన ఎన్ఎస్ఎస్ బృందం ఆదివారం జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో ఉన్న పిచ్చి మొక్కలను తొలగించి మైదానాన్ని చదును చేసే పనులు చేపట్టారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి నరహరి, అధ్యాపకులు శ్రీలత, అశోక్‌కుమార్ పాల్గొన్నారు.

న్యూస్ బాక్స్

మానసిక వికలాంగులకు సరుకులు పంపిణీ

పెద్దపల్లిఅర్బన్: పట్టణంలోని స్ఫూర్తి మానసిక వికలాంగుల పాఠశాలలో విద్యార్థులకు చైతన్య విద్యాభారతి యాజమాన్యం బియ్యం, నిత్యావసర సరుకులను ఆదివారం పంపిణీ చేసింది. పాఠశాలలో విద్యార్థుల మధ్య నూతన సంవత్సర వేడుకలు నిర్వహించి కేక్ కట్ చేశారు. అనంతరం విద్యార్థులకు స్వీట్లు తినిపించి, బియ్యం, నిత్యావసర సరుకులను నిర్వాహకులు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు లక్ష్మణ్, ఉపాధ్యాయులు సంతోశ్, పరశరాము, మౌనిక, ఐశ్వర్య పాల్గొన్నారు.

పల్లెలు తెలంగాణ సంస్కృతికి నిలయాలు

కాల్వశ్రీరాంపూర్: పల్లెలు తెలంగాణ సంస్కృతికి నిలయాలని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుజ్జుల రామకృష్ణారెడ్డి అన్నారు. మండలకేంద్రంలో మహిళలు ఆదివారం కోలాట ప్రదర్శన నిర్వహించారు. జంగ రాజయ్య విరాళం చేసిన చీరెలు, కోలలు పంపిణీ చేశారు. రామకృష్ణారెడ్డిని రేణుకా ఎల్లమ్మ కోలాట బృందం సభ్యులు శాలువా కప్పి సన్మానించారు. పందిల్ల ఎంపీటీసీ వెంకటేశ్, బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు కాసర్ల తిరుపతిరెడ్డి, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, రాజయ్య, మనోహర్‌రెడ్డి, ఈర్ల శంకర్, చంద్రమౌళి, వెంకన్న, మహిళలు పాల్గొన్నారు.

ఆపదలో ఉన్న స్వర్ణకారుడికి సాయం

పెద్దపల్లి: స్వర్ణకార సంఘం సభ్యుడైన కట్కోజుల శంకరచారి అనే వ్యక్తి రెండేళ్లుగా అనారోగ్యంతో బాధ పడుతుండగా, జిల్లా స్వర్ణకార సంఘం స్పందించి రూ.30వేల ఆర్థికసాయం అందించింది. గోదావరిఖనికి చెందిన శంకరచారికి ఈ సాయాన్ని అందజేసినట్లు జిల్లా అధ్యక్షుడు మడుపు రాంనర్సయ్య, గౌరవాధ్యక్షుడు కట్ట సదానందం తెలిపారు. సాయమందించిన వారిలో తంగళ్లపల్లి శంకరమూర్తి, శ్రీరామోజు సత్యనారాయణ, కొండపర్తి శ్యామ్, రాజు తదితరులు రూ. వెయ్యి చొప్పున అందించగా, మిగిలిన సొమ్ము సంఘం సేకరించి అప్పగించిందన్నారు.

సంక్షేమ పథకాలు అందరికీ అందేలా చూడాలి



సంతోష్‌ను సన్మానిస్తున్న నాయకులు

పెద్దపల్లి: ప్రభుత్వం ముదిరాజ్‌ల సంక్షేమానికి అందిస్తున్న అభివృద్ధి పథకాలన్నీ అందేలా చూడాల్సిన బాధ్యత సంఘాలపై ఉందని జిల్లా ముదిరాజ్ మహాసభ అధ్యక్షుడు బల్ల సత్తయ్య అన్నారు. పెద్దపల్లిలో ఆదివారం నియోజకవర్గ అధ్యక్షుడిగా కుంభం సంతోష్‌ను నియమించిన అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. అన్ని గ్రామాల్లోని చెరువులకు చేప పిల్లల పంపిణీ సక్రమంగా జరిగేలా చూడాల్సిన బాధ్యతను సంఘాలే తీసుకోవాలన్నారు. రాష్ట్ర నాయకుడు గుర్రాల మల్లేశం మాట్లాడుతూ బీసీ–డీలో ఉన్న ముదిరాజ్‌లను బీసీ–ఏలో చేర్చాలని కోరారు. పోలు లక్ష్మణ్, పుట్ట మొండయ్య, కొలిపాక రాయమల్లు, చొప్పరి సంపత్, రామానుజం, భూతగడ్డ సంపత్, గరిగంటి నర్సింహరాజు, కందుల సదానందం, రమేశ్, గనబోయిన రాజేందర్, నర్సింగం పాల్గొన్నారు.

చీరెలు పంపిణీ

ఎలిగేడు: మండల కేంద్రంలోని ఎస్సీకాలనీలో కోలాటం నేర్చుకున్న 50 మంది మహిళలకు ఎంపీపీ కవ్వంపల్లి లక్ష్మిదుర్గయ్య ఆదివారం డ్రెస్‌కోడ్ చీరెలు ఉచితంగా పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలను, పండుగలను కాపాడేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషిచేస్తోందన్నారు.

రైతుబంధు సీఎం

- 24గంటల విద్యుత్ సౌకర్యం
- సకాలంలో కోటి ఎకరాలకు సాగునీరు
- కులవృత్తులకు మరింత చేయూత
- 97వేల ఉద్యోగాలు భర్తీ
- ఐడీసీ చైర్మన్ ఈద శంకర్‌రెడ్డి




మాట్లాడుతున్న ఈద శంకర్‌రెడ్డి

సుల్తానాబాద్(పెద్దపల్లి): దేశంలోనే రైతుల సంక్షేమం కోసం తపించే వ్యక్తి సీఎం కేసీఆర్ అని ఐడీసీ చైర్మన్ ఈద శంకర్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం ఆయన మాట్లాడుతూ ఏప్రిల్ నుంచి రైతులకు ఎకరానికి రూ. 4వేల పెట్టుబడులకై అందివ్వనున్నట్లు పేర్కొన్నారు. మంత్రులు ఈటల రాజేం దర్, జోగు రామన్న, స్పీకర్ మధుసూదనాచారితో సబ్ కమిటీ వేసి బీసీలకు 50 శాతం సబ్సిడీతో రుణాలు ఇచ్చేందుకు కృషి చేస్తోం దన్నారు. టీఎస్‌పీ ఎస్‌సీ ద్వారా 37వేల ఉద్యోగాలు భర్తీ చేయగా, ఔట్‌సోర్సింగ్ ద్వారా 60వేల ఉద్యోగాలు భర్తీ చేశామని వివ రించారు. టీఆర్ఎస్ ఎస్సీ సెల్ రాష్ట్ర కార్య దర్శి నారాయ ణ, నాయకులు గడ్డం సత్య నారాయణ తదితరులు పాల్గొన్నారు.

పత్రిక ప్రకటన
నగరపాలక సంస్థ, కరీంనగర్

నగరపాలక సంస్థ యందు రిజిస్ట్రేషన్ చేసుకున్న కాంట్రాక్టర్లకు (గుత్తేదారులు) తెలియజేయునది ఏమనగా జి.ఓ. ఎం.ఎస్. 91, తేది: 25-03-2017 ద్వారా అత్యవసర పనులు అంచనా విలువ కంటే 5.00% శాతము తక్కువకు నామినేషన్ పద్ధతిపై పనులు చేయుటకు రోస్టర్ నిమిత్తము ఆసక్తి గల కాంట్రాక్టర్ల నుండి అంగీకార పత్రము కార్యాలయము పని వేళలలో తేది: 04-01-2018 సా॥ 5.00 లోపు సమర్పించవలసినదిగా కోరడమైనది.

సం/-, కమిషనర్,
నగరపాలక సంస్థ, కరీంనగర్



పల్లె ప్రగతి పథకం కింద ప్రభుత్వం కొన్ని ప్రాథమిక అంశాలను పరిగణనలోకి తీసుకొని వెనుకబడిన మండలాలను ఎంపిక చేసింది. రాష్ట్రంలోనే తక్కువ వర్షపాతం నమోదు కావడం, ఎక్కువ నిరక్షరాస్యత, ప్రభుత్వ ఆస్పత్రుల్లో తక్కువ ప్రసవాల శాతం.. ఎక్కువగా ఎస్సీ, ఎస్టీ జనాభా ఉన్న ప్రాంతాలు, పౌష్టికాహారం సరిగా అందని ప్రాంతాలను గుర్తించి ఈ పథకం కింద ఎంపిక చేశారు.

75 లక్షల మందికి ఆర్థిక ప్రయోజనం

150 తొమ్మిది ఉమ్మడి జిల్లాల్లో ఎంపికైన మండలాలు

రూ.653 కోట్లు స్వయం ఉపాధి కల్పనకు కేటాయించిన నిధులు..

రూ.450 కోట్లు ప్రపంచ బ్యాంకు సమకూరుస్తున్న నిధులు

రూ.203 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం వెచ్చించాల్సిన నిధులు

పట్టాలెక్కని పల్లె ప్రగతి


నిధులున్నా ఖర్చుచేయని వైనం.. మూడేళ్లుగా ప్రచారానికే పరిమితం

జనగామ నుంచి ఇల్లందుల వెంకటేశ్వర్లు:

ప్రపంచ బ్యాంకు సహకారంతో వెనుకబడిన ప్రాంతాల్లోని ప్రజలకు స్వయం ఉపాధి కల్పించడం కోసం ప్రారంభించిన తెలంగాణ పల్లె ప్రగతి పథకం (తెలంగాణ రూరల్ ఇన్‌క్లూసివ్ గ్రోత్ ప్రాజెక్ట్ –టీఆర్ఐజీపీ) పట్టాలెక్కడం లేదు. పథకం ప్రారంభించి మూడేళ్లు కావొస్తున్న పురోగతి కన్పించడం లేదు. కోట్ల రూపాయలు కేటాయించినా ఇప్పటివరకు ఖర్చు చేయని దుస్థితి కన్పిస్తోంది.

ఉపాధి కల్పనే ప్రధానాంశం..

పల్లె ప్రగతి కింద గుర్తించిన గ్రామాల్లోని ప్రజలకు స్వయం ఉపాధి కల్పించడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. వెనుకబడిన ప్రాంతాలను వృద్ధిలోకి తీసుకురావడం ప్రధాన ధ్యేయం. గ్రామీణ ఉత్పత్తి రంగాలను అభివృద్ధి చేస్తూనే ప్రజల ఆసక్తిని బట్టి ఉపాధి కల్పించాలి. గేదెలు, గొర్రెల పెంపకం, పెరటి కోళ్ల పెంపకం, స్వయం ఉపాధి పొందడం కోసం ఏర్పాటు చేసుకునే కుటీర పరిశ్రమలకు తక్కువ వడ్డీతో రుణాలు అందించాల్సి ఉంది. మహిళా పొదుపు సంఘాల సభ్యులకు రుణాలు అందించడం ప్రత్యేక అంశం.



ఆయా జిల్లాలు (ఎంపికైన మండలాలు): వరుసగా.. ఆదిలాబాద్, మహబూబ్‌నగర్, వరంగల్, ఖమ్మం, మెదక్, నల్లగొండ, కరీంనగర్, రంగారెడ్డి, నిజామాబాద్

కేటాయింపులు ఉన్నా..

రాష్ట్ర ప్రభుత్వం, ప్రపంచ బ్యాంకు సంయుక్తంగా తెలంగాణ పల్లె ప్రగతి పథకానికి శ్రీకారం చుట్టాయి. ప్రపంచ బ్యాంకు రూ.450 కోట్లు, రాష్ట్ర ప్రభుత్వం రూ.203 కోట్లతో అత్యంత వెనుకబడిన ప్రాంతాల్లోని ప్రజల ఆర్థికవృద్ధి రేటును పెంచడం కోసం ఈ కార్యక్రమానికి రూపకల్పన చేశారు.

కొనసాగింది ఆరు నెలలే..


హైదరాబాద్ మినహా నాటి తొమ్మిది ఉమ్మడి జిల్లాలోని 150 అత్యంత వెనుకబడిన మండలాలను ఈ పథకానికి ఎంపిక చేశారు. అప్పటి పంచాయతీరాజ్‌శాఖ మంత్రి కేటీఆర్ తెలంగాణ పల్లె ప్రగతి కార్యక్రమాన్ని 2015, ఆగస్టులో మెదక్ జిల్లా కౌడిపల్లిలో ప్రారంభించారు. ఆరు నెలలపాటు పల్లె ప్రగతి కార్యక్రమాలు కొనసాగాయి. ఉన్నట్టుండి ఈ కార్యక్రమాల అమలును నిలుపుదల చేశారు.

లక్ష్యం పెద్దదే.. అయినా..

రూ.653 కోట్ల వ్యయంతో 150 మండలాల్లోని సుమారు 75 లక్షల మందికి ఆర్థిక ప్రయోజనం చేకూర్చే విధంగా చేపట్టిన ఈ పథకం అర్థంతరంగానే ఆగిపోయింది. పల్లె ప్రగతితో తమ జీవితాలు మారిపోతాయని భావించిన వెనుకబడిన ప్రాంతాల్లోని ప్రజలకు ఎదురుచూపులు తప్పడం లేదు.

ఈ పథకం కింద ఎంపిక చేసిన గ్రామాల్లోని రైతులకు విత్తనాలు, ఎరువుల పంపిణీతో పాటుగా పంట చేతికి వచ్చిన తర్వాత మార్కెటింగ్ సౌకర్యం స్థానికంగానే కల్పిస్తారు.

ఈ పథకంలో మంచి అంశాలను చేర్చినా అమలులో జాప్యం జరుగుతోంది. ఎస్సీ, ఎస్టీ, మహిళలకు ఎంతో ప్రయోజనకరంగా ఉన్నా ఏ కారణాల వల్ల నిలిపివేశారో తెలియడం లేదు. ఈ పథకంపై ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకుంటుందో వేచి చూడాలి.



లైన్ క్లియర్

ఢిల్లీ టూ చెన్నై.. చురుగ్గా సాగుతున్న రైల్వే మూడో లైన్ పనులు

పెద్దపల్లి నుంచి ఆది వెంకట రమణారావు:

ఉత్తర, దక్షిణ భారత దేశాన్ని అనుసంధానం చేసే కీలకమైన రైల్వే మూడో ట్రాక్ కొత్త సంవత్సరంలో మొదలు కానుంది. ఢిల్లీ టూ చెన్నై గ్రాండ్ ట్రంక్‌లైన్‌లో రద్దీ తగ్గించేందుకు ప్రత్యామ్నాయంగా ఏర్పాటు చేస్తున్న మూడో లైన్ పనులు చురుగ్గా సాగుతున్నాయి. గూడ్స్ రైళ్లతో ఆదాయం మరింత పెంచుకోవడం, ప్యాసింజర్ రైళ్లు మరిన్ని నడిపించడం, సమయం ఆదా చేయడానికి ఈ మూడో లైన్ దోహదం చేయనుంది. ఇందుకోసం ఉత్తర తెలంగాణలోని వరంగల్ అర్బన్, కరీంనగర్, పెద్దపల్లి, మంచిర్యాల, ఆసిఫాబాద్ జిల్లాల్లో సాగుతున్న పనులు చివరి దశకు చేరుకొన్నాయి.



రామగుండంలో చురుగ్గా సాగుతున్న మూడో లైన్ పనులు

కాజీపేట టూ బల్లార్షా

ఎన్నో ఏళ్లుగా ఉన్న డిమాండ్‌కు అనుగుణంగా కేంద్రం వరంగల్ అర్బన్ జిల్లా కాజీపేట నుంచి మహారాష్ట్రలోని బల్లార్షా వరకు 202 కిలోమీటర్ల మేర రైల్వే మూడో లైన్‌ను నిర్మించేందుకు అనుమతినిచ్చింది. రూ.2063.03 కోట్ల అంచనా వ్యయంతో 2010 జనవరిలో పనులు మొదలయ్యాయి. పలు సాంకేతిక కారణాలతో జాప్యం జరిగింది. ప్రస్తుతం ఎగువ, దిగువతో కూడిన రెండు లైన్లు మాత్రమే ఉండడంతో రద్దీ అధికమై, రైల్వేశాఖకు నష్టం వాటిల్లుతోంది. దీనితో దక్షిణమధ్య రైల్వేశాఖ కాజీపేట నుంచి మహారాష్ట్రలోని బల్లార్షా వరకు కొత్తగా మూడో రైల్వే ట్రాక్‌ను ఏర్పాటు చేసేందుకు పనులు చేపట్టింది. ఈ పనులు మొత్తం పూర్తయ్యేనాటికి రూ.2,403.22 కోట్లు ఖర్చు కావచ్చన్నది రైల్వే శాఖ అంచనా.

ఈ రూట్లో రద్దీ అధికం..

ఉత్తర, దక్షిణ భారత దేశాలను కలిపే కాజీపేట టూ బల్లార్షా రైల్వే లైను అత్యంత రద్దీగా ఉంటుంది. చెన్నై టూ ఢిల్లీ వెళ్లేందుకు ఇదే ప్రధాన మార్గం. ఈ మార్గంలోని ఘట్ చందూర్, మానిక్‌ఘడ్, కాగజ్‌నగర్, రేచిన్‌రోడ్, బెల్లంపల్లి, మంచిర్యాల, రామగుండం, రాఘవాపూర్, పెద్దపల్లి, జమ్మికుంటలో గూడ్స్ రైళ్లు ఎక్కువగా తిరుగుతూ ఉంటాయి. సిమెంట్, బొగ్గు, ఎఫ్‌సీఐ సరుకులను రవాణా చేసే గూడ్స్ రైళ్ల ద్వారా ఒక్కో స్టేషన్‌లో ఏటా సుమారు రూ.వెయ్యి కోట్ల నుంచి రూ.1500 కోట్ల ఆదాయం రైల్వేకు వస్తోంది.

ఒక అంచనా ప్రకారం ప్రస్తుతం ట్రాక్‌పై 100 రైళ్లు నడవాల్సి ఉంటే, 180 రైళ్లు నడుస్తున్నాయి.

“ కాజీపేట–మందమర్రి–బల్లార్షా లైనులో సింగరేణి బొగ్గు గనులు అధికంగా ఉన్నాయి. మూడో రైల్వే ట్రాక్ పూర్తయితే బొగ్గు రవాణా ఊపందుకోవడంతో పాటు, రైల్వే ఆదాయం గణనీయంగా పెరగనుంది.

“ మూడో రైల్వే లైను పనులను విభజించి చేపడుతున్నారు. దీన్నే చెన్నై – న్యూఢిల్లీ నుంచి గ్రాండ్ ట్రంక్ రూట్‌గా పేర్కొంటారు. ఈ లైన్ కోసం ఆసిఫాబాద్, మంచిర్యాల, పెద్దపల్లి, వరంగల్ అర్బన్, కరీంనగర్ జిల్లాల పరిధిలో 29.35 ఎకరాల భూమిని సేకరించారు. ఈ ఆర్థిక సంవత్సరం రూ.160 కోట్లు కేటాయించడంతో పనులు త్వరగా సాగుతున్నాయి. పనులు తుది దశకు రావడంతో జనవరి నెలలో రైల్వే మూడో ట్రాక్ నుంచి రైళ్లు నడిపించేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. సేఫ్టీ అధికారుల బృందం పర్యటించి ట్రాక్ స్థితిగతులను క్షుణ్ణంగా పరిశీలిస్తారు. వీరిచ్చే నివేదిక ఆధారంగా ప్రారంభోత్సవానికి తేదీ ఖరారు చేస్తామని రైల్వే అధికారి ఒకరు తెలిపారు.



పెద్దపల్లిలో మహిళల సంబురాలు



పెద్దపల్లిలో చిన్నారుల వేడుక



పెద్దపల్లిలో రంగులు అమ్ముతున్న మహిళ



పెద్దపల్లిలో కేక్ తీసుకొస్తున్న యువతి



పెద్దపల్లిలో రంగుల అద్దకం కొంటూ..



సిరిసిల్లలో రుమాల్ రోటీ తయారీ..



కరీంనగర్‌లోని ఎస్వీజేసీ కళాశాలలో..



కరీంనగర్ ట్రినిటీ కళాశాలలో...

కొత్త
సరికొత్త ఆ
2017కు వీడ్కో
పాత జ్ఞాపకాలు నె
నవ వసంతానికి సా

విష్‌యూ ఏ హ్యాపీ న

ఉమ్మడి జిల్లాలో నూతన సంవత్సర
ఎన్నో తీపిజ్ఞాపకాలను మిగిల్చుతూ..
సంవత్సరానికి ప్రజలు ఘన వీడ్కోలు
లతో నూతన సంవత్సరానికి గ్రాండ్
తరువాత రోడ్లపైకి వచ్చిన యువత
'హ్యాపీన్యూఇయర్' అంటూ చిందేశా
కలర్‌ఫుల్‌గా ఉండాలని కోరుకుంటూ
న్నారు. చిన్నా, పెద్ద ఇండ్ల వద్ద
శుభాకాంక్షలు

న్యూ ఇ

జో

2017కు ఘన వీడ్కోలు •

చిందేసిన యువత •

...శలు..
...యాలతో..
...లు పలుకుతూ..
...రు వేసుకుంటూ..
...గతం పలుకుతూ..
...్యూ ఇయర్.. 2018..!!

... వేడుకల జోష్ అంబరాన్ని అంటింది. ...కాలంతో పాటు కరిగిపోయిన 2017 ... చెప్పారు. సరికొత్త ఆశలు.. ఆశయా...గా స్వాగతం పలికారు. అర్ధరాత్రి12 ...కేక్‌కట్ చేసి, బాణసంచా కాలుస్తూ.. ...ు. కొంగొత్త సంవత్సరం ప్రతిఒక్కరికీ ... ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకు...కేక్ కట్‌చేసి నూతన సంవత్సర ...తెలుపుకున్నారు.

...యర్ ...ష్

...2018కి గ్రాండ్ వెల్‌కమ్

...జోరుగా వ్యాపారాలు



జగిత్యాలలో ఓ బేకరీలో సందడి



పెద్దపల్లిలో చిందేస్తున్న యువకులు



సిరిసిల్లలో చికెన్ సెంటర్‌లో రద్దీ



సిరిసిల్లలో ఓ వైన్స్ ముందు మందుబాబులు



జగిత్యాలలో కేక్ కట్ చేస్తున్న ఎస్పీ అనంతశర్మ



పెద్దపల్లిలో న్యూ ఇయర్ వేడుకల్లో యువతులు



చిన్నారుల చిందు..



కరీంనగర్ వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో న్యూ ఇయర్ సంబురాలు..



కరీంనగర్ అల్ఫోర్స్ కళాశాలలో...

మరిన్ని విజయాలు సాధించాలి

- రక్షణతో పనిచేస్తూ సింగరేణి ఫలాలు అందుకోవాలి
- 12 కొత్త గనులు, ఐదేళ్లలో 85 మిలియన్ టన్నుల లక్ష్యం
- జాతీయ స్థాయిలో 4వ స్థానానికి ఎదిగిన ఎస్‌టీపీపీ
- తెలంగాణకు10,658 మిలియన్ యూనిట్ల విద్యుత్ సరఫరా
- సింగరేణి సీఎండీ ఎన్.శ్రీధర్


సింగరేణి జైపూర్ విద్యుత్ ప్లాంట్

గోదావరిఖని(రామగుండం): 2018 కొత్త సంవత్సరంలో మరిన్ని విజయాలను సింగరేణి సాధించనుందని, మరిన్ని సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయనున్నామని సంస్థ సీఎండీ ఎన్.శ్రీధర్ పేర్కొన్నారు. సింగరేణి ప్రగతిపథంలో కీలకపాత్ర పోషిస్తున్న కార్మికులు, అధికారులు వారికి వెన్నుదన్నుగా నిలిచి సహకరిస్తున్న వారి కుటుంబీకులకు ఆయన నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. రానున్న సంవత్సరంలో సింగరేణీయులందరూ రక్షణతో పనిచేస్తూ సింగరేణి సంక్షేమ ఫలాలు అందుకుంటూ ఆనందంగా జీవించాలని కోరారు. కొత్తగా 12 గనులు రానున్నాయని, రానున్న ఐదేళ్లలో సింగరేణి 85 మిలియన్ టన్నుల లక్ష్యాన్ని చేరుకోనుందన్నారు. సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం కూడా అత్యుత్తమ పీఎల్‌ఎఫ్ సాధిస్తూ డిసెంబర్‌లో జాతీయ స్థాయిలోనే 4వ స్థానం సాధించడం ఎంతో అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా సింగరేణి కార్మికులు, అధికారులు, సిబ్బందికి అభినందనలు తెలిపారు. బొగ్గు ఉత్పత్తి, విద్యుత్ ఉత్పత్తితో బంగారు తెలంగాణ నిర్మాణానికి ప్రతీ సింగరేణీయుడు కృషి చేయాలని పిలుపునిచ్చారు. బాగా పనిచేసి మూడేళ్లలో అత్యధిక లాభాలు ఆర్జించామని, అదే ఒరవడి కొనసాగిస్తూ మార్చి నాటికి సంస్థ నిర్ధేశించిన లక్ష్యాలను సాధించాలని, మంచి సంక్షేమ ఫలాలు అందుకోవాలని సింగరేణీయులకు విజ్ఞప్తి చేశారు.

సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రంలో 99.5 శాతం పీఎల్‌ఎఫ్

మంచిర్యాల జిల్లా జైపూర్‌లోని సింగరేణి థర్మల్ విద్యుత్ ప్లాంట్ డిసెంబర్‌లో అత్యధికంగా 99.5 శాతం స్టేషన్ పీఎల్‌ఎఫ్ (ప్లాంట్ లోడ్ ఫ్యాక్టర్) సాధించి సరికొత్త రికార్డు నెలకొల్పింది. ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటి వరకు జాతీయ స్థాయిలో 25 అత్యుత్తమ థర్మల్ విద్యుత్ కేంద్రాల జాబితాలో 90శాతం సగటు పీఎల్‌ఎఫ్‌తో కేవలం 18 నెలల్లో జాతీయ స్థాయిలోనే 4వ స్థానంలో నిలవడం గమనార్హం. సెంట్రల్ ఎలక్ట్రిసిటీ అథారిటీ వారు ఈ ఆర్థిక సంవత్సరంలో ఎంపిక చేసిన 25 అత్యుత్తమ థర్మల్ విద్యుత్ కేంద్రాలలో సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం సెప్టెంబర్ వరకు 87.54 శాతం పీఎల్‌ఎఫ్‌తో 8వ స్థానం, నవంబర్ వరకు 89.01 శాతం పీఎల్‌ఎఫ్‌తో 7వ స్థానం, అక్టోబర్ వరకు 88.83 శాతం పీఎల్‌ఎఫ్‌తో 6వ స్థానం సాధించింది.

ప్రతిభ చూపుతున్న రెండు యూనిట్లు..

సింగరేణి థర్మల్ విద్యుత్ ప్లాంటులోని రెండు యూనిట్లు అద్భుతమైన సామర్థ్యంతో పనిచేస్తున్నాయి. 2017 ఫిబ్రవరిలో 100 శాతం పీఎల్‌ఎఫ్ సాధించిన యూనిట్–2 ప్లాంటు, తర్వాత మే 2017, నవంబర్ 2017లో కూడా 100 శాతం పీఎల్‌ఎఫ్ సాధించింది. యూనిట్–1 ప్లాంటు ఏప్రిల్ 2017లో నూరుశాతం, డిసెంబర్‌లో నూరుశాతం పీఎల్‌ఎఫ్ సాధించడం గమనార్హం. డిసెంబర్ చివరి నాటికి 1వ యూనిట్ 5,977 మిలియన్ యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి చేయగా, 5,590 మిలియన్ యూనిట్ల విద్యుత్‌ను గ్రిడ్‌కు సరఫరా చేసింది. యూనిట్–2 ఇప్పటి వరకు 5,415 మిలియన్ యూనిట్లు విద్యుత్ ఉత్పత్తి చేయగా, దీనిలో 5,068 మిలియన్ యూనిట్ల విద్యుత్‌ను గ్రిడ్‌కు సరఫరా చేసింది.

తక్కువ ధరకు 10,658 మిలియన్ యూనిట్ల విద్యుత్

ప్రభుత్వం అందరికీ అందుబాటులో, అన్నివేళలా విద్యుత్ సరఫరా చేయాలన్న సంకల్పంతో ముందుకు సాగుతున్న నేపథ్యంలో సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం 10,658 మిలియన్ యూనిట్లను ఇతరుల కన్నా తక్కువ ధరకే సరఫరా చేసి రాష్ట్ర ప్రగతికి చేయూతనిచ్చింది. తక్కువ ధరకే తెలంగాణ డిస్కంలు విద్యుత్‌ను కొనుగోలు చేయడంతో ఇతర ధరలతో పోలిస్తే దాదాపు వేయి కోట్ల రూపాయలను వారు ఆదా చేసినట్లయ్యింది.

రాష్ట్రాభివృద్ధికి మరింత చేయూత



సింగరేణి థర్మల్ విద్యుత్ ప్లాంటు జాతీయ స్థాయిలో అత్యుత్తమ పీఎల్‌ఎఫ్ సగటు వార్షిక పీఎల్‌ఎఫ్ 90 శాతంతో 4వ స్థానానికి ఎదగడంపై సంస్థ సీఎండీ ఎన్.శ్రీధర్ హర్షం ప్రకటించారు. ప్రభుత్వం 24 గంటల విద్యుత్ సరఫరాను అమలు చేస్తున్న నేపథ్యంలో సింగరేణి థర్మల్ విద్యుత్ కేం ద్రం నూరుశాతం విద్యుత్‌ను అందించేందుకు కృషి చేస్తోందని వెల్లడించారు. ప్లాంటు ప్రగతిలో భాగస్వామ్యులైన ఉద్యోగులు, అధికారులకు ఆయన అభినందనలు తెలిపారు.
– సీఎండీ ఎన్.శ్రీధర్

రక్తమోడుతున్న కోల్‌కారిడార్ రోడ్డు

- నాలుగు నెలల్లో నలుగురు కార్మికులు మృతి
- ప్రమాదభరితంగా మూలమలుపులు
- సింగరేణి అధికారుల ప్రణాళిక లోపంతో ప్రమాదాలు..


కోల్‌కారిడార్ రోడ్డుపై మృతి చెందిన సింగరేణి ఉద్యోగి

యైటింక్లయిన్‌కాలనీ(రామగుండం): సింగరేణి అధికారుల ప్రణాళిక లోపం కార్మిక కుటుంబాలకు శాపంగా మారుతోంది. సింగరేణి యాజమాన్యం 2013లో రూ.36.50 కోట్లతో నిర్మించిన కోల్‌కారిడార్ రోడ్డు ప్రమాదభరితంగా మారింది. గడిచిన నాలుగు నెలల్లో నలుగురు కార్మికులు ఈ రోడ్డుపై మృత్యువాత పడడం ప్రమాదతీవ్రతకు అద్దంపడుతోంది. గోదావరిఖని జీడీకే–5వ గని నుంచి సెంటినరీకాలనీ వరకు 15.19 కిలోమీటర్ల దూరం నిర్మించిన ఈ రోడ్డువెంట ప్రమాదకరమైన మూలమలుపులు ఎనిమిదికి పైగా ఉన్నాయి. అలాగే న్యూమారేడుపాక రెడ్డికాలనీ వద్ద భూసేకరణతో రోడ్డు ఇరుకుగా మారి అక్కడ ప్రమాదాల సంఖ్య పెరిగిపోయి ఎంతోమంది గాయాలపాలయ్యారు. సింగరేణి సంస్థ ఓసీపీల విస్తరణలో భాగంగా ఐదేళ్ల కిందట నిర్మించిన ఈ రోడ్డు ప్రమాదాలకు నెలవుగా మారి సింగరేణి కార్మికులను బలి తీసుకుంటోంది.

‘సాక్షి’ ఆనాడే చెప్పింది..

ఈ రోడ్డు నిర్మించే క్రమంలో ప్రమాదభరితంగా మూలమలుపులు ఉన్నాయన్న విషయాన్ని‘సాక్షి’ దినపత్రిక ఆనాడే వెలుగులోకి తెచ్చింది. అయినప్పటికీ అధికారులు పెద్దగా పట్టించుకోలేదు. మూలమలుపుల వద్ద కొత్తరోడ్డు వెడెల్పు చేసి వదిలేశారు. ప్రమాదాలు మాత్రం ఇదే మూలమలుపుల వద్ద ఎక్కువగా జరుగుతన్నాయి. అన్నిటి కన్నా జీడీకే–6బీ గని వద్దనున్న మూలమలుపు ఇంకా ప్రమాదకరంగా ఉంది. నెలరోజుల కిందట డ్యూటీకి వస్తున్న కార్మికుడు మూలమలుపు వద్ద వేగంగా వచ్చి ఎదురుగా ఉన్న లారీని గమనించక అదే స్పీడుతో ఢీకొని అక్కడికక్కడే మృతిచెందాడు. కాలనీ నుంచి పోతనకాలనీకి వెళ్లే రోడ్డు ఇరుకుగా ఉండడంతో రోడ్డు ప్రమాదాలు పెరిగిపోయి ఒక సింగరేణి కార్మికుడు మృతిచెందడంతో పాటు పలువురు కార్మికులు గాయాలపాలైయ్యారు.

ప్రమాదాలపై యాజమాన్యం స్పందించాలి

ప్రమాదభరితంగా మారిన మూలమలుపు రోడ్డును అలైన్‌మెంట్ మార్చి మూలమలుపులు లేకుండా చూడాలని కోరుతున్నారు. ఈ విషయంలో కొంత నిధులు వెచ్చించి ప్రమాద రహితంగా తీర్చిదిద్దాలని కార్మికులు కోరుతున్నారు. సంస్థ సీఅండ్‌ఎండీ, డైరెక్టర్లు ప్రత్యేక చొరవ చూపి ప్రమాదాలకు అస్కారం లేకుండా రోడ్డును తీర్చిదిద్దాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

విధానపరమైన నిర్ణయాలతో విఫలం

- ఏఐటీయూసీ అధ్యక్షుడు వై.గట్టయ్య

గోదావరిఖని(రామగుండం): సింగరేణిలో సరైన గుర్తింపు యూనియన్ లేకపోవడంతో యాజమాన్యం పరిపాలనతో పాటు విధానపరమైన నిర్ణయాలు తీసుకోవడంలో విఫలమవుతోందని ఏఐటీయూసీ అధ్యక్షుడు వై.గట్టయ్య ఆరోపించారు. సీఎం కేసీఆర్ సింగరేణి కార్మికులకు ఇచ్చిన వాగ్దానాలను అమలుచేయడం లేదని, బొగ్గు ఉత్పత్తి పెంచేందుకు భూగర్భగనులను, ఓసీపీలను ప్రారంభించడంలో ఆలస్యం చేస్తున్నారని పేర్కొన్నారు. గుర్తింపు ఎన్నికల్లో టీబీజీకేఎస్ గెలిచినా కమిటీలు వేయడంలో, సర్టిఫికెట్ పొందడంలో పూర్తి నిర్లక్ష్యంతో యాజమాన్యం గుర్తింపు సంఘం నాయకులకు ప్రాధాన్యత ఇవ్వడం లేదన్నారు. దీంతో కార్మికుల సమస్యలు పరిష్కారం కావడం లేదని కార్మికులకు చాలా నష్టం జరుగుతోందని, యాజమాన్యం అనుకున్న ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించడం కూడా అసాధ్యంగా కనబడుతోందన్నారు. సింగరేణి యాజమాన్యం గమనించి కార్మిక సమస్యల పరిష్కారానికి, సీఎంతో మాట్లాడి సింగరేణిలో పరిపాలన సక్రమంగా నడిపేందుకు కృషి చేయాలని ఆయన కోరారు.

యంత్రాల రాకతో మరింత బాధ్యత

- విజయబాబు, ఆర్జీ–2 జీఎం


విజయబాబు

యైటింక్లయిన్‌కాలనీ(రామగుండం): నూతన యంత్రాలు రావడంతో పాటు మరిన్ని రాబోతున్నాయి. దీంతో మనపై మరింత బాధ్యత పెరిగింది. ఈ ఆర్థిక సంవత్సరంలో రక్షణతో కూడిన రికార్డుస్థాయి బొగ్గు ఉత్పత్తితో సంస్థలోనే ఆదర్శంగా నిలవాలి. ఈసారి 83శాతం బొగ్గు ఉత్పత్తిలో ముందుకెళదాం. సంస్థలోనే మెగా ఓసీపీగా రూపుదిద్దుకొని ఓసీపీ–3 ప్రాజెక్టుపై సంస్థ వ్యాప్తంగా ఉన్న అంచనాలను సాకారం చేయాలి. జీడీకే–7ఎల్‌ఈపీ గనిలో ఉత్పత్తి పెంచేందుకు ఇటీవలే కొత్త ఎస్‌డీఎల్ యంత్రాన్ని కొనుగోలు చేశాం. 15క్యూబిక్ మీటర్ల షావల్స్ రెండు వచ్చే అవకాశం ఉంది. 100 టన్నుల నూతన డంపర్లు 14 కొనుగోలు చేసేందుకు యాజమాన్యం నిర్ణయించింది. ఈ ఏడాది డిసెంబర్ నాటికి గతేడాది రెండు ప్రమాదాలు జరిగి ఇద్దరు మృతి చెందారు. 2018లో ప్రమాదాల్లేని ఏరియాగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలి. నూతన సంవతర్సం అందరూ సుఖసంతోషాలతో ఆనందంగా గడపాలని ఆకాంక్షిస్తున్నా. అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు.

120శాతం ఉత్తత్పిలో సంస్థలోనే అగ్రగామి..

– రాజేందర్‌రెడ్డి, ఆర్జీ–3 జీఎం


రాజేందర్‌రెడ్డి

120శాతం ఉత్పత్తి సాధించి సంస్థలోనే ఆర్జీ–3 డివిజన్ అగ్రగామిగా నిలిచింది. 45.70 లక్షల టన్నుల లక్ష్యానికి 54.65లక్షల టన్నుల ఉత్పత్తి సాధించాం. ఉత్పత్తి, ఉత్పాదకతతో పాటు రక్షణలో కూడా ప్రథమ స్థానంలో నిలవాలి. గతేడాది ఓసీపీ–2లో జరిగిన ప్రమాదంలో కాంట్రాక్టు కార్మికుడు మృతిచెందాడు. ఈసారి ప్రమాదాలు లేని ఏరియాగా తీర్చిదిద్దడంలో ప్రతిఒక్కరి సహకారం అవసరం. ఓసీపీ–1,2 ప్రాజెక్టులకు మరో ఒక్కొక్క ఐదు క్యూబిక్ మీ టర్ల షావల్స్ రాబోతున్నాయి. జీడీకే–10ఏ గని విస్తరణ తొందరగా చేపట్టాలని చూస్తున్నాం. ఓసీపీ–2 నుంచి సీహెచ్‌పీకి కన్వేయర్ బెల్ట్ పొడిగించేలా యోచిస్తున్నాం. జిమ్, పీఎంఈ ప్రారంభమయ్యాయి. వీటిని ఉపయోగించుకుని ప్రతి ఒక్క ఉద్యోగి ఆరోగ్యంగా ఉండాలి. సహజ మరణాలు పెరిగిన నేపథ్యంలో ఫస్ట్‌ఎయిడ్ చికిత్సపై అవగాహన కల్పించనున్నాం. శీతాకాలంలో హార్ట్ సమస్యలున్న ఉద్యోగులు మరింత జాగ్రత్త అవసరం. అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు.


గతేడాది ఉత్పత్తిలో వెనకపడ్డాం

– వీరారెడ్డి, ఏపీఏ జీఎం


వీరారెడ్డి

2017లో బొగ్గు ఉత్పత్తిలో ఏరియా వెనకపడింది. ముఖ్యంగా అడ్ర్యాల లాంగ్‌వాల్ ప్రాజెక్టులో సాంకేతిక సమస్యలతో అనుకున్న మేర ఉత్పత్తి సాధించలేకపోయాం. జనవరి నుంచి బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలు ఊపందుకుంటాయి. రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తికి కార్మికులు, కార్మిక సంఘాల నాయకులు, అధికారుల సహరించాలి. ఈ ఏడాదిలో మరో మూడు మైన్ క్రూజర్స్ అద్దె ప్రతిపాదికన తెప్పించే ఆలోచనలో యాజమాన్యం ఉంది. సాంకేతిక సమస్యలు అధిగమించి నూతన సంవత్సరంలో నూతన ఉత్సాహంతో కలిసికట్టుగా ముందుకు వెళదాం. ఉత్పత్తి, ఉత్పాదకతతో పాటు తమ ఆరోగ్యంపై కూడా ప్రత్యేక శ్రద్ధ వహించాలి. సహజ మరణాలు పెరుగుతున్న నేపథ్యంలో ముందస్తుగా పరీక్షలు చేయించుకుని డాక్టర్ల సలహాతో మందులు తీసుకోవాలి. అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు.

అంకెలు కలపండి రంగులు వేయండి



నాన్నా చెప్పవా


గాల్లోంచి నీటిని వేరు చేయవచ్చా?



గాల్లో అనేక వాయువులతో పాటు నీటి ఆవిరి కూడా ఉంటుందన్న సంగతి మీకు తెలుసు కదా. గాలి లోని ఈ నీటి ఆవిరిని చల్లార్చి, వేరు చేయడం ద్వారా మనం మంచి తాగునీటిని పొందవచ్చు. ఈ సూత్రాన్ని ఆధారంగా చేసుకుని ''వాటర్ మిల్'' (జలయంత్రం) పేరుతో శాస్త్రజ్ఞులు ఈ మధ్యనే ఒక ప్రత్యేక పరికరాన్ని రూపొందించారు. వాటర్ ఫిల్టర్ లాగా చాలా సులభంగా వాడుకొనేందుకు వీలయ్యే ఈ సాధనం త్వరలోనే ప్రపంచమంతటా అందుబాటులోకి వస్తుందని అంటున్నారు. ఏ ప్రదేశంలో ఉంచినప్పటికీ అక్కడి గాలిని స్వీకరించి, అందులోని నీటి ఆవిరిని వేరుచేసి, దానిని చల్లార్చి నీరుగా మార్చి ఈ పరికరం మనకు అందిస్తుంది. ఎడారి ప్రాంతాలు, నీటికి కటకటగా వుండే ప్రాంతాల వారికి 'వాటర్‌మిల్' ఒక వరం లాంటిదే అనడంలో ఎలాంటి సందేహం లేదు. అయితే ఇప్పటికి కొన్ని వేల సంవత్సరాల కిందట మన భూగోళం మీద కొన్ని ప్రాంతాలకు చెందిన ప్రజలు ఇలాంటి సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగిస్తూ తమ నీటి అవసరాలను తీర్చుకోవడం అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తోంది. క్రిమియా అనే ఎడారి ప్రాంతంలో నివసించే ప్రజలు దాదాపుగా ఒక పిరమిడ్ ఆకారంలో వుండే కట్టడాలను నిర్మించి వాటి సాయంతో మంచినీటిని ఉత్పత్తి చేసుకునే వారు.

సముద్రం నుంచి బయలుదేరి ఎడారి మీదుగా ప్రయాణించే గాలి కొన్ని ప్రత్యేకమైన ఏర్పాట్ల ద్వారా పిరమిడ్ (లాంటి కట్టడం) లోకి వెళ్లేది. ఆ వేడిగాలి పిరమిడ్‌లోకి వెళ్లగానే దాని లోపలి గోడలకు తగిలి చల్లబడేది. ఇందుకు అనువుగా ఆ కట్టడం లోపలి గోడల్లో లెక్కలేనన్ని రంధ్రాలు, చిన్న చిన్న సొరంగ మార్గాలు వుండేవి. ఇలా సముద్రపు గాలి చల్లబడగానే అందులోని నీటి ఆవిరి చిన్న చిన్న తుంపరల్లాగా పిరమిడ్ గోడలకు అంటుకొనేది. ఈ ప్రక్రియ మళ్లీ మళ్లీ జరుగుతూ వుండడంతో చిన్న చిన్న నీటి తుంపరలు క్రమేణా పెద్ద చుక్కలుగా మారి, రాతి కట్టడం గోడల వెంబడి జారి కిందికి చేరుకునేవి. ఆ విధంగా కట్టడం కింది భాగంలో పెద్ద మొత్తంలోనే నీరు సేకరించబడేది. పురాతత్వ శాస్త్రజ్ఞులు జరిపిన తవ్వకాలలో ఇలాంటి కట్టడాలు బయట పడినప్పుడు వారి తెలివితేటలకు నిజంగానే అందరూ ముక్కుమీద వేలేసుకున్నారు.

కింద ఇచ్చిన ఆవు బొమ్మను పక్కన ఖాళీ గళ్లలో గీసి రంగులు వేయండి.






పక్కన రెండు బొమ్మల మధ్య 10 తేడాలు ఉన్నాయి. గుర్తించండి.

లెక్కించండి

కింది బొమ్మలో ఎన్ని త్రికోణాలు ఉన్నాయో లెక్కించండి



పక్కన ఉన్న ఆరు నీడలలో కింద రంగులలో ఉన్న బొమ్మ అసలైన నీడ ఏదో గుర్తించండి



త్రికోణాల జవాబు: 28



మన పెద్దపల్లి

సాక్షి పెద్దపల్లి

సోమవారం | జనవరి | 1 | 2018

వెండితెర



ఎంసీఏ
శ్రీనివాస్
(పెద్దపల్లి –222 756) 11.30, 2.30, 6.30, 9.30

హలో!
సంగీత
(పెద్దపల్లి –222 756) 11.30, 2.30, 6.30, 9.30)

ప్రజాసేవతోనే ఉద్యోగులకు గుర్తింపు

- ఆర్టీసీ చైర్మన్ సోమారపు
- డీసీపీ విజేందర్‌రెడ్డికి ఉద్యోగ విరమణ సన్మానం



డీసీపీ దంపతులను గజమాలతో సన్మానిస్తున్న ఆర్టీసీ చైర్మన్, ఎమ్మెల్యే, సీపీ దుగ్గల్



సన్మానిస్తున్న ఇన్‌చార్జి కలెక్టర్ ప్రభాకర్‌రెడ్డి

పెద్దపల్లి: నిరంతరం ప్రజా సమస్యలపై స్పందిస్తూ, వాటి పరిష్కారం కోసం పని చేసే ఉద్యోగులకు మంచి గుర్తింపు లభిస్తుందని ఆర్టీసీ చైర్మన్ సోమారపు సత్యనారాయణ అన్నారు. స్థానిక నందన గార్డెన్స్‌లో ఆదివారం జరిగిన డీసీపీ విజయేందర్‌రెడ్డి ఉద్యోగ విరమణ సభలో పాల్గొని మాట్లాడారు. ఎస్సైగా పోలీస్ శాఖలో విధుల్లో చేరి డీసీపీ స్థాయికి చేరుకోవడం మామూలు విషయం కాదన్నారు. కొత్తగా ఏర్పడిన జిల్లాలో శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా ప్రజలు ప్రశాంత వాతావరణంలో జీవించేందుకు తోడ్పాటునందించారన్నారు. రామగుండం పోలీస్ కమిషనర్ విక్రమ్‌జిత్ దుగ్గల్ మాట్లాడుతూ పెద్దపల్లిలో పని చేసిన తక్కువ కాలంలోనే మంచి గుర్తింపు తెచ్చుకున్నారన్నారు. చీఫ్‌విప్ కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ పోలీస్ శాఖలో విజేందర్‌రెడ్డిలాంటి అధికారులు అరుదుగా ఉంటారన్నారు. ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ ఉద్యోగంలో చేరికతోపాటు విరమణ కూడా సహజంగా జరిగే పరిణామమేనన్నారు. అనంతరం డీసీపీ విజేందర్‌రెడ్డిని పోలీస్ శాఖ, ప్రజాప్రతినిధులు, అధికారులు శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో మంచిర్యాల డీసీపీ వేణుగోపాల్, అడిషనల్ డీసీపీ రవికుమార్, కరీంనగర్ కార్పొరేషన్ కమిషనర్ శశాంక, ఏసీపీలు సింధూశర్మ, అపూర్వరావు, పెద్దపల్లి ఏసీపీ హబీబ్‌ఖాన్, మున్సిపల్ చైర్మన్ ఎల్.రాజయ్య, జిల్లా గ్రంథాలయ చైర్మన్ రఘువీర్‌సింగ్, జెడ్పీటీసీ యాట దివ్యరెడ్డి పాల్గొన్నారు.

కలెక్టర్‌ను సన్మానించిన సీపీ

ఉద్యోగ విరమణ పొందిన ఇన్‌చార్జి కలెక్టర్ ప్రభాకర్‌రెడ్డిని రామగుండం సీపీ విక్రమ్‌జిత్ దుగ్గల్ సన్మానించారు. ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ రఘువీర్‌సింగ్‌లు కూడా కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించారు.

దివాకర్‌రెడ్డి శస్త్రచికిత్సకు రూ.7లక్షల సాయం



చెక్కు అందిస్తున్న ఎమ్మెల్యే దాసరి

పెద్దపల్లి: పెద్దపల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పొన్నం దివాకర్‌రెడ్డికి జరిపించే శస్త్ర చికిత్సకు ప్రభుత్వం నుంచి మంజూరు చేయించిన రూ.7లక్షల చెక్కును ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి ఆదివారం అందజేశారు. దివాకర్‌రెడ్డి కొద్ది రోజులుగా అనారోగ్యానికి గురైన విషయాన్ని ఆయన కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లడంతో ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూ. 7లక్షల చెక్కును ఇప్పించారు. అలాగే ఓదెలకు చెందిన పల్కపాటి మల్లయ్యకు రూ. 20వేలు, శాంతినగర్‌కు చెందిన సరితకు రూ. 5వేలు, చందపల్లికి చెందిన రాజన్‌కు రూ. 14,500, పందిల్లకు చెందిన సాగర్‌కు రూ. 16వేలు, తొగర్రాయికి చెందిన అరుణ్‌కుమార్‌కు రూ. 9500 చెక్కులు అందించారు. నాయకులు దాసరి చంద్రారెడ్డి, బోడకుంట శంకర్, అటికం శంకర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

కారు బోల్తా

ఎలిగేడు: శివపల్లి గ్రామశివారులో ఆదివారం సాయంత్రం కారు బోల్తాపడింది. ఎలిగేడు నుంచి కాట్నపల్లి వైపు వెళ్తుండగా శివపల్లి స్టేజీ దాటగానే ఒక్కసారిగా కారు అదుపుతప్పి రోడ్డు కిందివైపు దూసుకెళ్లి పల్టీలు కొట్టిందని అందులో ఉన్న వ్యక్తులకు గాయాలైనట్లు సమాచారం. ప్రమాదానికి గల కారణాలు తెలియరాలేదు. జూలపల్లి పోలీసులు ఘటనస్థలంకు చేరుకుని వివరాలను సేకరిస్తున్నట్లు జూలపల్లి పోలీసులు తెలిపారు.

కాల్వలకు విద్యుత్ మోటార్లు వాడొద్దు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి

సుల్తానాబాద్: ఎస్సారెస్పీ డీ86 కెనాల్‌కు విద్యుత్ మోటార్లు వాడొద్దని, మంత్రి ఈటల రాజేందర్ ఆదేశాలతో కెనాల్ వెంట అధికారులు పర్యటిస్తూ రైతులకు సూచనలిస్తున్నట్లు ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి తెలిపారు. మండలంలోని రేగడి మద్దికుంటలో ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల ప్రహరీకి ఆదివారం శంకుస్థాపన చేసి మాట్లాడారు. సింగూరు నుంచి నిజామాబాద్‌కు 15టీఎంసీ ల నీరు వాడుకుంటున్నారన్నారు. జగిత్యాల, బాల్గొండ, కోరుట్లలలో 2లక్షల ఎకరాలకు సాగునీరు, 4,500 క్యూసెక్కులు వెళ్తుండగా పెద్దపల్లి జిల్లాలో 2.70 లక్షల ఎకరాలకు 2300 క్యూసెక్కుల నీటిని వదిలితే మనకు చేరేవి 1700 క్యూసెక్కులేనని వివరించారు. డీ86, డీ83 కెనాల్‌లకు ప్రస్తుతం 900 క్యూసెక్కులు వస్తుందన్నారు. 2వ తేదీతో నీటి విడుదల బంద్ అవుతుందని, 9న మళ్లీ రిలీజ్ అవుతాయని అన్నారు. కాగా ప్రతి నెల రూ.200 పంచాయతీ కార్యదర్శి కత్తిరిస్తుందని స్థానిక రైతు ముసుగు మోహన్‌రెడ్డి ఎమ్మెల్యే దృష్టికి తేగా ఎంపీడీవోకు చెప్తానన్నారు. ఆటస్థలంతోపాటు స్టేజీ నిర్మాణానికి, పాఠశాల స్థలాన్ని ఉపయోగించుకోవాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సర్పంచ్ రాజకొమురయ్య, సింగిల్‌విండో చైర్మన్ నోముల రాజేశ్వర్‌రెడ్డి, ఎంపీటీసీ తాండ్ర తిరుపతి, విద్యా కమిటీ చైర్మన్ నల్లగొండ స్వామిగౌడ్, ఎన్.రాజిరెడ్డి, మాజీ ఎంపీపీ పాల రామారావు, గట్టు శ్రీనివాస్‌గౌడ్, ఎంఈవో నర్సింగం, ప్రజాప్రతినిధులు రాంరెడ్డి, శంకర్‌రెడ్డి, దయాకర్, అంజయ్యగౌడ్, నిశాంత్‌రెడ్డి, సదానందం, శ్రీగిరి శ్రీనివాస్, సంపత్‌గౌడ్, సజయ్, సంజీవ్, నిసార్, వీరకుమార్ పాల్గొన్నారు.

ఆసుపత్రులపై నమ్మకం పెరిగింది

ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజలకు నమ్మకం పెరిగిందని ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి అన్నారు. ఏఎంసీ చైర్మన్ తిప్పారపు కమల దయాకర్ కూతురు మొదటి ప్రసవంలో కుమారుడు జన్మించగా వారికి కేసీఆర్ కిట్‌ను అందించి మాట్లాడారు. రోజురోజుకు ప్రభుత్వ ఆసుపత్రిపై ప్రజలకు నమ్మకం పెరగడం రోజుకు సుల్తానాబాద్ ఆసుపత్రిలో 3 నుంచి 5 ప్రసవాలు జరగడం అందుకు నిదర్శనమన్నారు.

అసభ్యకరంగా ప్రవర్తించిన వ్యక్తులపై కేసు

జూలపల్లి: మండలంలోని కాచాపూర్‌లో వివాహిత పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన నలుగురు వ్యక్తులపై ఆదివారం కేసు నమోదైనట్లు ఎస్‌హెచ్‌వో బూస రవి తెలిపారు. ఈనెల 30న వివాహిత దుకాణం వద్ద నుంచి కూతురుతో కలిసి ఇంటికి నడిచి వెళ్తుండగా దర్శనాల సంపత్ అనే వ్యక్తి వెనకనుంచి వచ్చి అసభ్యకరంగా ప్రవరిస్తుండగా ఆమె కేకలు వేస్తూ విడిపించుకునే ప్రయత్నం చేసింది. అతనికి సాయంగా దర్శనాల సత్యం, గోల్లె తిరుపతి, ధర్మారం మండలం కొత్తూరుకు చెందిన సంతోశ్ నాయక్‌లు వచ్చి వారు కూడా అసభ్యకరంగా ప్రవర్తించారు. ఈ మేరకు వివాహిత ఫిర్యాదు చేయగా నలుగురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు స్టేషన్ హౌజ్ ఆఫీసర్ రవి చెప్పారు.

డప్పులు అందజేత

ఎలిగేడు: మండలంలోని శివపల్లి ఎస్సీకాలనీలో 16 మంది డప్పు కళాకారులకు టీటీఆర్ ఫౌండేషన్ అధ్యక్షుడు తానిపర్తి తిరుపతిరావు ఆదివారం డప్పులు అందజేశారు. ఈసందర్భంగా తిరుపతిరావు మాట్లాడుతూ పేదల శక్తి సామర్థ్యాలను సామాజిక అభివృద్ధికి ఉపయోగించుకోవాలని అన్నారు. ఆపదలో ఉన్న వారిని ఆదుకునేందుకు టీటీఆర్ ఫౌండేషన్ ఎల్లవేళలా అందుబాటులో ఉండి ఆదుకుంటున్నారు. డప్పు కళాకారుల జిల్లా అధ్యక్షుడు పల్లె సురేందర్, నాయకులు పొన్నాల శంకర్, లచ్చయ్య, పోచయ్య, నర్సయ్య, లచ్చయ్య, కొండయ్య, రాజు, చొక్కయ్య, మనోజ్, అజిత్, అంజీ, యశ్వంత్, దేవేందర్, ఫౌండేషన్ బాధ్యులు కాసర్ల మధుసుదన్‌రెడ్డి, రాజేశం, పిట్ట భాస్కర్, సల్వాజి తిరుమల్‌రావు, బొంకూరి మధు పాల్గొన్నారు.

Zone Guide

రేపటి నుంచి రెండో విడత భూ రికార్డుల ప్రక్షాళన

ఎలిగేడు: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టి నిర్వహిస్తున్న భూరికార్డుల ప్రక్షాళనలో భాగంగా జనవరి 2 నుంచి రెండో విడత గ్రామసభలను నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ ఆర్.సురేశ్ తెలిపారు. 2న నర్సాపూర్, లోకపేట, 3న శివపల్లి, ధూళికట్ట, 4న సుల్తాన్‌పూర్, ముప్పిరితోట, 5న బుర్హాన్‌మియాపేట, ర్యాకల్‌దేవుపల్లి, 6న ఎలిగేడులో గ్రామసభలు జరుగుతాయన్నారు. రైతులు రెండో విడత సభలను సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ కోరారు.

సుల్తానాబాద్: భూరికార్డుల ప్రక్షాళనలో భాగంగా 2 నుంచి గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ రజిత ఒక ప్రకటనలో తెలిపారు. 2న దుబ్బపల్లి, రెబ్బల్‌దేవ్‌పల్లి, 3న నీరుకుళ్ల, కాట్నపల్లి, 4న ఐతరాజుపల్లి, సుద్దాల, 5న తొగర్రాయి, చిన్నబొంకూర్, 6న కనుకుల, చిన్న కల్వల, 7న మంచరామి, గట్టెపల్లి, 8న రేగడిమద్దికుంట, కొదురుపాక, 9న భూపతిపూర్, కదంబాపూర్, 10న పూసాల, గొల్లపల్లి, 11న గర్రెపల్లి, మీయాపూర్, 12వ తేదిన సుల్తానాబాద్ గ్రామసభతో ముగుస్తాయని ఆమె తెలిపారు.

రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా శ్రీనివాస్‌రెడ్డి



సుల్తానాబాద్: మండలంలోని కాట్నపల్లి గ్రామ రెడ్డి సంక్షేమ సంఘం, సుల్తానాబాద్ మండల ఫర్టిలైజర్ అసోసియేషన్ అధ్యక్షుడిగా మట్ట శ్రీనివాస్‌రెడ్డిని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా పబ్బతి మల్లారెడ్డి, కేసిరెడ్డి తిరుపతిరెడ్డి, ఉమ్మెంతల మోహన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా ఉమ్మెంతల సంపత్ రెడ్డి, సహాయ కార్యదర్శిగా రంగారెడ్డి, గూడపాటి కిరణ్‌రెడ్డి, కార్యవర్గ సభ్యులుగా రాజిరెడ్డి, మల్లారెడ్డి, వెంకట రాజిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రత్నాకర్ రెడ్డిచ సలహాదారులుగా మోరపల్లి మోహన్ రెడ్డి ,ఉప సర్పంచ్ తిరుపతి రెడ్డి, ఉమ్మెంతల బాస్కర్ రెడ్డి, గూడపాటి శ్రీనివాస్ రెడ్డి, కొండం భాస్కర్ రెడ్డి, గాదె సంపత్ రెడ్డి ఎన్నికయ్యారు.

More transpiration leads more rainfall



Sura Satyanarayana
Principal,
Minority Residential School,
Serilingampally

10th Class Special
Biology (EM)

TRANSPORTATION
THE CIRCULATORY SYSTEM

1 Mark Questions

1. **Observe the given information and answer the question.**

Student	Heartbeat	Pulse rate
Raju	72	72
Ravi	72	72

What is relationship between heartbeat and pulse rate?

A. Both Raju and Ravi's heartbeat and pulse rate equal.

2. **Write the relation between transpiration in plants and rainfall?**

A. 1) Plants release water in the form of water vapour through transpiration which helps to form clouds.
2) When air currents bring air near to clouds, it becomes fully saturated and come down as rain.
3) So more transpiration leads more rain fall.

3. **The lumen size is bigger in vein when compared with artery. Why?**

A. 1) The lumen size of veins is bigger because transportation of more blood volume without any pressure.
2) Besides, the valves occupy space inside veins.

4. **Artery walls are strong and elastic. Why?**

A. Arteries carry blood from heart to different parts of the body. Heart pumps the blood into arteries with a pressure. To withstand the increase in the pressure, the artery walls are strong and elastic.

5. **Which is the largest artery in the body? Why is it big in size?**

A. 1) The largest artery in the body is Aorta.
2) The aorta is big in size because it has to supply oxygenated blood to all the parts of the body except lungs.

Important 2 Marks Questions:

1. Write the differences between right auricle and left auricle?
2. Cockroach has open circulatory system. Why do we call it as open circulatory system? Mention any two animals that have open circulatory system?
3. After learning about blood circulatory system, what changes would you like to bring in your food habits?
4. What happens if the transpiration doesn't takes place in plants?
5. What questions do you pose to your teacher to understand "Blood clotting"?
6. If you get a chance to meet cardiologist, what questions you ask about the problems related heart?
7. Draw the block diagram of double circuit circulation.
8. After knowing about circulatory system, what precautions you would suggest to your elders about edema?


Important 4 Marks Questions

1. Examine the information given below and then write answer to the questions.

Person	Occupation	Age	B.P Reading	Remarks
Ramulu	Farmer	38	120/80	Normal B.P.
Srilatha	Housewife	62	150/120	High B.P.
Prakash	Business man	42	140/110	High B.P.
Kalpana	Teacher	35	90/70	Low B.P.

i) Is there any relation between age and blood pressure? Explain.
ii) What are the effects of high blood pressure?
iii) What are the effects of low blood pressure?
iv) What represent numerator and denominator in B.P. reading?

2. We know that roots absorb water with minerals from soil. Root hair plays an important role in absorbing water. Explain how plants absorb water through root hair.
3. If the valves in veins of the legs fail to stop the flow of blood, what could be the consequences of this failure?
4. How can you prove that the water transport through the xylem?
5. Draw a block diagram to explain single and double circulation. Write differences between them.
6. Observe the Heart diagram and answer the following questions.



i) Write the parts of A, B, C, D, E, F.
ii) Name the blood vessed that carries deoxygenated blood to chamber A
iii) Name the blood versel that carries oxygenated blood to chamber "B"

Choose the correct answer

1. The term "cardiac" refers to which organ?
1) Heart 2) Vein
3) Lymph 4) Capillary
2. On which side of the human heart is low in oxygen?
1) Left ventricle 2) Right auricle
3) Right ventricle 4) Both 1 and 2
3. Which structures of the heart control the flow of the blood?
1) Arteries 2) Veins
3) Valves 4) Capillaries
4. Which of the following opinions is correct?
1) Ravi said xylem and phloem cells are arranged one upon the other to form a tube like structure
2) John said, xylem and phloem are not separate tube like structures
3) Salma said, xylem and phloem cells connect together to form a tube like structure
4) Hari said, because of its shape xylem and phloem cells said to be tube like structures
5. An Aphid pierces its proboscis into the ___ to get plant juices.
1) Xylem 2) Phloem
3) Cambium 4) Vascular bundle
6. Heart is most important part in transport system. For smooth functioning of heart one should:
1) Take nutritious food
2) Do exercise daily
3) Habituated to smoking 4) 1, 2
7. The membrane that covers the lungs is "Pleura". The two layered membrane that covers the heart is:
1) Pleura 2) Pericardium
3) Cerebro spinal 4) Sclera
8. The word "pulmonary" refers to:
1) Heart 2) Lungs
3) Kidneys 4) Liver
9. The valves that present between right atrium and right ventricle are:
1) Bicuspid valves
2) Tricuspid valves
3) Pulmonary vales
4) Mitral valves
10. The valves that present between left atrium and left ventricle are:
1) Mitral valves
2) Tricuspid valves
3) Pulmonary valves
4) Aortic valves
11. Lower part of the legs of Raju was swollen due to overnight journey in sitting position without moving. This stage is called:
1) Hypoxia 2) Hyperemia
3) Edema 4) Clotting of blood
12. The pulse rate of children over 10 years and adults including senior citizens is:
1) 70 -10 2) 60 -110
3) 80 - 120 4) 90 - 120
13. The pulse rate of well trained adult athletes is:
1) 40 - 60 2) 60 - 100
3) 70 - 130 4) 90 - 120
14. Stethoscope was discovered by:
1) Calvin 2) Laennec
3) William Harvey 4) Landsteiner
15. The largest artery in our body is:
1) Pulmonary artery 2) Cardiac artery
3) Aorta 4) Inferior artery
16. The blood vessels which collect blood from upper parts (head) of the body are:
1) Superior vena cava
2) Inferior vena cava
3) Pulmonary veins 4) Cardiac veins
17. The whole processes of cardiac cycle is approximately completed in:
1) 0.8 sec 2) 0.9 sec
3) 0.10 sec 4) 0.11 sec
18. The liquid portion of the blood with nutrients that flows out of capillaries is:
1) Tissue fluid 2) Serum
3) Plasma 4) Trambin
19. The natural protoplasmic movements seen in amoeba are:
1) Drownian movements
2) Brownian movements
3) Peristaltic movements
4) Ciliated movement
20. The first eucoelomate animals are:
1) Platy helminthes 2) Nematy helminthes
3) Annelids 4) Arthropods
21. Open type of circulatory system is present in:
1) Cockroach 2) Earth warm
3) Humans 4) Frog

KEY

1) 1 2) 4 3) 3 4) 3 5) 2 6) 4
7) 2 8) 2 9) 2 10) 1 11) 3 12) 2
13) 1 14) 2 15) 3 16) 1 17) 1 18) 1
19) 2 20) 3 21) 1

సార్క్ దేశాల విపత్తు నిర్వహణ కేంద్రం ఎక్కడ ఉంది?



బొమ్మనబోయిన శ్రీనివాస్
సీనియర్ ఫ్యాకల్టీ

ప్రకృతి వైపరీత్యాలు

మాదిరి ప్రశ్నలు

1. భారతదేశంలో తరచుగా తుఫానులకు గురయ్యే ప్రాంతాలు ఏవి?
   ఎ) తూర్పు, ఈశాన్య ప్రాంతాలు
   బి) తూర్పు, ఆగ్నేయ ప్రాంతాలు
   సి) పశ్చిమ, నైరుతి ప్రాంతాలు
   డి) పశ్చిమ, వాయవ్య ప్రాంతాలు
2. వరదలు ఎక్కువగా సంభవించే మైదాన ప్రాంతాలు ఏవి?
   ఎ) గంగా సింధూ మైదానం
   బి) దక్కన్ పీఠభూమి మైదాన ప్రాంతం
   సి) కృష్ణా- గోదావరి డెల్టా మైదానం
   డి) గంగా-బ్రహ్మపుత్ర మైదానం
3. దక్షిణ భారతదేశంలో తీవ్ర కరువుకు గురయ్యే ప్రాంతం ఏది?
   ఎ) రాయలసీమ (ఆంధ్రప్రదేశ్)
   బి) కొంగునాడు (తమిళనాడు)
   సి) దక్షిణ తెలంగాణ
   డి) వయనాడు (కేరళ)
4. కింది వాటిలో వేగంగా వచ్చే విపత్తులు కానివి ఏవి?
   ఎ) అగ్నిపర్వతాలు పగిలిపోవడం
   బి) కొండ చరియలు విరిగిపడటం
   సి) వరదలు రావడం
   డి) కరువుకాటకాలు సంభవించడం
5. కింది వాటిలో విపత్తుల నిర్వహణ చర్యలకుకు సంబంధించనిది ఏది?
   ఎ) విపత్తులు రాకుండా ఆపడం
   బి) విపత్తుల ప్రభావాన్ని తగ్గించడం
   సి) విపత్తులను ఎదుర్కొనే సంసిద్ధతను ఏర్పరచడం
   డి) పైవేవీ కావు
6. 'సునామీ' అనే పదంలో 'సు' అంటే జపాన్ భాషలో అర్థమేమిటి?
   ఎ) అల బి) ప్రమాదం
   సి) సముద్రం డి) రేవు
7. సునామీకి సంబంధించి కింది వాటిలో సరైంది ఏది?
   ఎ) సునామీ అలలు తీరాన్ని చేరుతున్నప్పుడు వాటి వేగం, తరంగ దైర్ఘ్యం తగ్గుతుంది
   బి) సముద్రంలో భూపలకల కదలికల వల్ల, అగ్నిపర్వతాల విస్ఫోటనం వల్ల, కొండచరియలు విరిగిపడటం వల్ల సునామీ వస్తుంది
   సి) రోజులో ఏ సమయంలోనైనా సునామీ సంభవించవచ్చు
   డి) పైవన్నీ సరైనవే
8. తక్కువ వర్షపాతం కురవడం అంటే?
   ఎ) సగటు వర్షపాతం కంటే తక్కువగా వర్షం పడటం
   బి) సగటు వర్షపాతం కంటే 20-59 శాతం తక్కువగా వర్షం పడటం
   సి) సగటు వర్షపాతం కంటే 19 శాతం ఎక్కువ నుంచి 19 శాతం తక్కువ వరకు వర్షపాతం ఉండడం
   డి) సగటు వర్షపాతంలో 60 శాతం కంటే తక్కువగా వర్షం పడటం
9. కరువు ప్రభావం వల్ల ఏర్పడే తీవ్ర పరిణామాల్లో కింది వాటిలో లేనిది ఏది?
   ఎ) భూగర్భ నీటిమట్టం పడిపోతుంది
   బి) ప్రజల వలసలు పెరుగుతాయి
   సి) వ్యవసాయ అనుబంధ రంగాల్లోని ప్రజల కొనుగోలు శక్తి పడిపోతుంది
   డి) పైవేవీ కావు
10. IWMPను విస్తరించండి.
   ఎ) Integrated Watershed Management Programme
   బి) Internal Water Management Programme
   సి) Integrated Water Maintenance Project
   డి) Internal Watershed Management Project
11. 'టెర్రరిజం' (ఉగ్రవాదం) అనే ఆంగ్ల పదం 'Terrorisme' అనే ఏ భాషాపదం నుంచి ఉద్భవించింది?
   ఎ) గ్రీక్ బి) ఫ్రెంచ్
   సి) లాటిన్ డి) ఇటాలియన్
12. భూకంపం సంభవించే ప్రాంతాన్ని ఏమని పిలుస్తారు?
   ఎ) భూకంప నాభి
   బి) భూకంప అధికేంద్రం
   సి) భూకంప ద్రోణి
   డి) భూకంప పరివాహం
13. భూకంపాలను నమోదు చేసే కేంద్రాలకు మొదటగా చేరే తరంగాలు ఏవి?
   ఎ) P తరంగాలు బి) S తరంగాలు
   సి) M తరంగాలు డి) L తరంగాలు
14. కింది వాటిలో 'ర్యాలీ తరంగాలు' ఏవి?
   ఎ) P తరంగాలు బి) S తరంగాలు
   సి) T తరంగాలు డి) L తరంగాలు
15. భూ ఉపరితలంపై నష్టానికి కారణమవుతున్న భూకంప తరంగాలు ఏవి?
   ఎ) ప్రాథమిక తరంగాలు
   బి) గౌణ తరంగాలు సి) దీర్ఘ తరంగాలు
   డి) చర్యశీలా తరంగాలు
16. లోతునాభి (Deep Focus) భూకంపాలు అంటే?
   ఎ) భూకంప నాభి లోతు 300కి.మీ. కంటే అధికంగా ఉండి ఏర్పడే భూకంపాలు
   బి) భూకంప నాభి లోతు 500కి.మీ. కంటే అధికంగా ఉండి ఏర్పడే భూకంపాలు
   సి) భూకంప నాభి లోతు 300కి.మీ.- 500కి.మీ. మధ్య ఉండి ఏర్పడే భూకంపాలు
   డి) భూకంప అభికేంద్రానికి అతి లోతుగా ఏర్పడే భూకంపాలు
17. కింది వాటిలో భూకంపాలు సంభవించడానికి కారణం కానిది ఏది?
   ఎ) హిమ సంపాతాలు
   బి) భూపాతాలు
   సి) అత్యధిక స్థాయిలో అంతర్భూజల నిక్షేపాలను వినియోగించడం
   డి) పైవేవీ కావు
18. అత్యధికంగా భూకంపాలు సంభవించే ప్రాంతాల్లో కింది వాటిలో లేనిది ఏది?
   ఎ) అలూషియన్ ద్వీపాలు
   బి) కాకసమ్ పర్వతాలు
   సి) కురైల్ ద్వీపాలు డి) అకైషీ పర్వతాలు
19. కింది వాటిలో అత్యంత తీవ్ర భూకంపం ఏది?
   ఎ) కోయనా భూకంపం (మహారాష్ట్ర- 1967)
   బి) ఉత్తర కాశీ భూకంపం (ఉత్తరప్రదేశ్- 1991)
   సి) లాతూరు భూకంపం (మహారాష్ట్ర- 1993)
   డి) భుజ్ భూకంపం(గుజరాత్- 2001)
20. 'ఫూజిటా స్కేలు' ఏ ప్రకృతి విధ్వంసాన్ని వర్గీకరిస్తుంది?
   ఎ) భూకంపాలు బి) టొర్నెడొలు
   సి) సునామీలు డి) భూపాతాలు
21. జాతీయ విపత్తుల నిర్వహణ దినోత్సవాన్ని ఎప్పుడు నిర్వహిస్తారు?
   ఎ) డిసెంబర్ 28 బి) అక్టోబర్ 29
   సి) మే 10 డి) జూన్ 27
22. సాధారణంగా సునామీ సగటు వేగం ఎంత ఉంటుంది?
   ఎ) 800 కి.మీ./గం.
   బి) 500 కి.మీ./గం.
   సి) 1000 కి.మీ./గం.
   డి) 200 కి.మీ./గం.
23. ఇంటర్నేషనల్ సునామీ ఇన్ఫర్మేషన్ సెంటర్ ఎక్కడ ఉంది?
   ఎ) ఇవా (హవాయి)
   బి) హోనోలులు (హవాయి)
   సి) పాల్మర్ (అలస్కా) డి) గోవా
24. జాతీయ విపత్తు నిర్వహణ ప్రాధికారిక సంస్థను ఏ సంవత్సరంలో నెలకొల్పారు?
   ఎ) 2005 బి) 2006
   సి) 2008 డి) 2009
25. జాతీయ విపత్తు స్పందన దళం (National Disaster Response Force) ప్రధాన కార్యాలయం ఎక్కడ ఉంది?
   ఎ) హైదరాబాద్ బి) చెన్నై
   సి) న్యూఢిల్లీ డి) ముంబై
26. కింది వాటిలో విపత్తు నిర్వహణ చర్యల్లో భాగం కాని కార్యక్రమం ఏది?
   ఎ) సహాయక చర్యలు చేపట్టడం
   బి) నియంత్రణ
   సి) పునరావాసం కల్పించడం
   డి) ఉపశమన చర్యలు
27. నేషనల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ చైర్మన్‌గా ఎవరు వ్యవహరిస్తారు?
   ఎ) కేంద్ర హోం మంత్రి
   బి) కేంద్ర రక్షణ మంత్రి
   సి) కేంద్ర పర్యావరణ విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి
   డి) ప్రధానమంత్రి
28. 'డిజాస్టర్' (విపత్తు) అనే ఆంగ్ల పదం 'Dusaster' అనే గ్రీకు పదం నుంచి వచ్చింది. దాని అర్థం ఏమిటి?
   ఎ) ప్రమాదకరమైన పక్షి
   బి) దుష్ట రాక్షసి సి) చెడు నక్షత్రం
   డి) శాంతి దేవత
29. రిక్టర్ స్కేల్‌పై భూకంప తీవ్రత 7.0గా నమోదైతే, అది ఎన్ని అణుబాంబుల శక్తితో సమానంగా అంచనా వేస్తారు?
   ఎ) 100 బి) 1000
   సి) 10 డి) 10,000
30. ఇప్పటివరకు అత్యధిక ప్రాణ నష్టం కలిగించిన తుఫాన్ ఏది?
   ఎ) కత్రినా బి) టిప్
   సి) భోలా డి) ఐలా
31. భూకంప సముద్ర తరంగం అంటే?
   ఎ) భూకంపం బి) సునామీ
   సి) టొర్నెడొ డి) భూపాతం
32. 'టొర్నెడొ' అనే ఆంగ్ల పదం 'Tronada' అనే స్పానిష్ భాషాపదం నుంచి వచ్చింది. దాని అర్థం ఏమిటి?
   ఎ) గాలి తుఫాను బి) మెరుపుల వర్షం
   సి) భయంకరమైన ఉరుము
   డి) ఉరుముల తుఫాను
33. అతి తీవ్రమైన టొర్నెడొల వాయువేగం గంటకు ఎన్ని కిలోమీటర్లు?
   ఎ) 100 పైన బి) 200 పైన
   సి) 300 పైన డి) 500 పైన
34. కాన్సాస్ (USA) నగరంలోని ఒక పిండి బస్తా ఏ ప్రకృతి విపత్తు వల్ల 177 కి.మీ. దూరంలోని ప్రదేశంలో లభించింది?
   ఎ) సునామీ బి) భూపాతం
   సి) వరదలు డి) టొర్నెడొ
35. ప్రపంచంలోనే అత్యంత తీవ్రమైన టొర్నెడొలు ఏ దేశంలో సంభవిస్తున్నాయి?
   ఎ) యు.ఎస్.ఎ. బి) కెనడా
   సి) బంగ్లాదేశ్ డి) న్యూజిలాండ్
36. భూపాతాలకు దారితీసే ప్రధాన కారణాల్లో కింది వాటిలో లేనిది ఏది?
   ఎ) భూసహజ ప్రకంపనలు
   బి) అటవీ నిర్మూలన
   సి) శిలా శైథిల్యం డి) గనుల తవ్వకం
37. 'అంతర్జాతీయ ప్రకృతి వైపరీత్యాల తగ్గింపు దశాబ్దం'గా యూఎన్‌వో ఏ కాలాన్ని ప్రకటించింది?
   ఎ) 2000-2010 బి) 1990-2000
   సి) 2005-2015 డి) 2010-2020
38. కింది వాటిలో 'కేంద్రీయ ఉద్భేదనం' ద్వారా ఏర్పడిన అగ్నిపర్వతం ఏది?
   ఎ) ఎట్నా బి) క్రాకటోవా
   సి) కిలిమంజారో డి) హేల్యాకోలా
39. కింది వాటిలో ప్రపంచ మధ్య పర్వత మేఖలలో ఉన్న అగ్నిపర్వతం ఏది?
   ఎ) వెసూవియస్ బి) ఫ్యూజియామా
   సి) బారెన్ డి) మానాలోవా
40. 'మధ్యధరా సముద్రపు దీపస్తంభం' అని ఏ అగ్నిపర్వతాన్ని పిలుస్తారు?
   ఎ) కిలిమంజారో బి) స్ట్రాంబోలి
   సి) నార్కొండం డి) ఫ్యూజియామా
41. సార్క్ దేశాల విపత్తు నిర్వహణ కేంద్రం ఎక్కడ ఉంది?
   ఎ) ఢాకా బి) కొలంబో
   సి) ఖాట్మండ్ డి) న్యూఢిల్లీ
42. ప్రపంచ విపత్తు నివేదికను ఎవరు తయారు చేస్తారు?
   ఎ) యూఎన్‌వో
   బి) ఇంటిగ్రేటెడ్ ప్యానెల్ ఆన్ క్లైమేట్ చేంజ్
   సి) ఇంటర్నేషనల్ రెడ్‌క్రాస్ సొసైటీ
   డి) ఇంటర్నేషనల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ ఆర్గనైజేషన్
43. విపత్తు నిర్వహణలో అత్యంత ముఖ్యమైన అంశం ఏది?
   ఎ) ఉపశమన చర్యలు
   బి) విపత్తు హెచ్చరిక సి) పునరావాసం
   డి) నష్ట నివారణ చర్యలు

సమాధానాలు

1) బి	2) డి	3) ఎ	4) డి	5) ఎ
6) డి	7) డి	8) బి	9) డి	10) ఎ
11) బి	12) ఎ	13) ఎ	14) డి	15) సి
16) ఎ	17) డి	18) బి	19) డి	20) బి
21) బి	22) ఎ	23) బి	24) ఎ	25) సి
26) బి	27) డి	28) సి	29) ఎ	30) సి
31) బి	32) డి	33) డి	34) డి	35) సి
36) ఎ	37) బి	38) ఎ	39) ఎ	40) బి
41) డి	42) సి	43) బి		

గతంలో వచ్చిన ప్రశ్నలు

1. ఆఫ్రికాలోని 'గుడ్‌హోప్ అగ్రం' వద్ద భూకంపం సంభవించింది. దాని 'S' తరంగాలు కింది వాటిలో ఏ ప్రాంతానికి ముందుగా చేరుతాయి? *(డీఎస్సీ-2012)*
   ఎ) బ్రెజిల్ బి) ఈజిప్ట్
   సి) ఆస్ట్రేలియా డి) అంటార్కిటికా
2. 2004లో హిందూ మహాసముద్రంలో వచ్చిన చారిత్రాత్మక సునామీ మాగ్నిట్యూడ్ ఎంత? *(డీఎస్సీ-2012)*
   ఎ) 6.0 బి) 7.0
   సి) 8.0 డి) 9.0
3. ప్రపంచంలో అత్యంత చురుకుగా ఉన్న అగ్నిపర్వతం ఏది? *(టెట్-2017)*
   ఎ) మౌంట్ వెసూవియస్
   బి) స్ట్రాంబోలి
   సి) మౌంట్ కిలిమంజారో
   డి) ఫ్యూజియామా
4. మెక్సికో సింధుశాఖలో ఏర్పడే చక్రవాతాలను ఏమంటారు? *(టెట్ - 2014)*
   ఎ) టైఫూన్లు బి) హరికేన్లు
   సి) సైక్లోన్లు డి) విల్లీ-విల్లీ
5. ద్రవ పదార్థాల ద్వారా ప్రసరించలేని భూకంప తరంగాలు ఏవి? *(డీఎస్సీ-2006)*
   ఎ) S తరంగాలు బి) M తరంగాలు
   సి) L తరంగాలు డి) P తరంగాలు

సమాధానాలు

1) బి	2) డి	3) బి	4) బి	5) ఎ

SAARC

టీఎస్‌పీఎస్సీ
టీఆర్‌టీ
ఎస్‌జీటీ - సోషల్ స్టడీస్
ప్రత్యేకం

నూతన సంవత్సరం(2018)లో ఆశలు నెరవేర్చాలని, హామీలను అమలు చేయాలని సింగరేణి కార్మికులు కోరుతున్నారు. 2017లో పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని యాజమాన్యానికి విజ్ఞప్తి చేస్తున్నారు. వారసత్వ ఉద్యోగాల(కారుణ్య) నియామకాలు చేపట్టాలని, సొంతింటి కల నెరవేర్చాలని, సంక్షేమంపట్ల శ్రద్ధ వహించాలని వేడుకుంటున్నారు.

–సాక్షి నెట్‌వర్క్



ఆశలు నెరవేరాలి

కార్పొరేటు వైద్య సౌకర్యం కల్పించాలి



తల్లిదండ్రులకు కార్పొరేట్ వైద్యం అందిస్తున్న యాజమాన్యం, మాపిల్లల పెళ్లయ్యేంతవరకు కూడా వారికి వైద్య సౌకర్యం అందేలా చూడాలి. ఉన్నత చదువులు చదివే క్రమంలో ఏదైనా ప్రమాదం జరిగితే ఆర్థికంగా కుంగిపోవాల్సి వస్తోంది. కార్మికుల పిలల్లకు రెండో కాన్పు ఉచితంగా చేస్తున్న యాజమాన్యం పుట్టిన చిన్నారులను వైద్యం అందించక బయటకు పంపిస్తోంది.

– జక్కుల దామోదర్‌రావు, ఈపీ ఫిట్టర్, రామగుండం–3 ఏరియా

వేజ్, డిజిగ్నేషన్ ప్రొటెక్షన్ కల్పించాలి



రోడ్డు ప్రమాదంలో కింద పడి గాయాలపాలయ్యాను. చికిత్స పొంది వచ్చాక ఈపీ ఆపరేటర్ నుంచి జనరల్ మజ్దూర్‌గా డిజిగ్నేషన్ ఇచ్చారు. దీంతో ప్రతినెలా రూ. 20వేల వేతనం తక్కువగా వస్తోంది. ఇలాంటి విధానాన్ని ఎత్తివేసి వేజ్ ప్రొటెక్షన్, డిజిగ్నేషన్ ప్రొటెక్షన్ కల్పించాలి.

– కొండిళ్ల రాజమల్లు, జనరల్‌మజ్దూర్, రామగుండం–2 ఏరియా

సమస్యల పరిష్కారంపై దృష్టి నిలపాలి



1947 పారిశ్రామిక వివాదాల చట్టం ప్రకారం ఉద్యోగులు, కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఫిర్యాదులను స్వీకరించి పరిష్కరిస్తారు. కానీ సింగరేణిలో అలా జరగడం లేదు. అందువల్లనే ఇటీవల యాజమాన్యం ప్రత్యేకంగా 'గ్రీవెన్స్ డే' పేరుతో కార్యక్రమం చేపట్టి ఫిర్యాదులను స్వీ కరించింది. కార్మికుల నుంచి ఫిర్యాదులను నిరంతరం స్వీకరించాలి. కార్మికులు, యూనియన్లతో పారిశ్రామిక సంబంధాలను మెరుగుపర్చుకోవాలి. కార్మిక సంక్షేమాన్ని పట్టించుకోవాలి. కొత్త ఏడాది యాజమాన్యం దృష్టి పెట్టాలి.

– మేరుగు రాజయ్య, ఫిట్టర్, ఎంఓసీపీ, రామగుండం–1 ఏరియా

పెండింగ్ సమస్యలు పరిష్కరించాలి



సింగరేణిలో రోజురోజుకూ కార్మికుల సంఖ్య తగ్గుతోంది. ఉత్పత్తి లక్ష్యం మాత్రం పెరుగుతోంది. తక్కువ సంఖ్యలో మేమున్నా ఉత్పత్తి లక్ష్యాలను మొక్కవోని ధైర్యంతో సాధిస్తున్నాం. నూతన సంవత్సరంలో కార్మికుల చిరకాల కోరికైన సొంతింటికలను నెరవేర్చాలి. వారసత్వ ఉద్యోగాలను పునరుద్ధరించాలి. సూపర్ స్పెషాలిటీ వైద్యాన్ని కుటుంబ సభ్యులందరికీ అందించాలి.

– బొప్పిశెట్టి సత్యనారాయణ, వెల్డర్, మెయిన్‌వర్క్‌షాప్, కార్పొరేట్ ఏరియా

వారసత్వ ఉద్యోగాలు ఇవ్వాలి



నూతన సంవత్సరంలోనైనా వారసత్వ ఉద్యోగాలు ఇవ్వాలి. గత 19 సంవత్సరాలుగా నిలిచిపోయి 2016 లో మళ్లీ తెరమీదికి వచ్చాయి. కానీ ఇప్పటిదాకా అమలు చేయడంలేదు. కనీసం ఈ సంవత్సరమైనా అమలు చేయాలి. కార్మిక కు టుంబాలు అవస్థ పడుతున్నాయి. యాజమాన్యం ఎస్‌ఎల్‌పీ అమలుచేసినట్లుగానే వారసత్వ ఉద్యోగాలు (కారుణ్యనియామకాలు) వీలైనంత త్వరగా ఇవ్వాలి.

–ఎండీ హనీఫ్, జనరల్ మజ్దూర్, వీకే–7షాఫ్ట్, కొత్తగూడెం ఏరియా

ఇల్లెందుకు పూర్వవైభవం తీసుకురావాలి



సింగరేణి పుట్టినిల్లైన ఇల్లెందు ఏరియాలో ప్రభుత్వం నూతన బొగ్గుబావులను త్వరితగతిన ప్రారంభించి పూర్వ వైభవం తీసుకురావాలి. గుండాల మండలం ప్రాంతాల్లో బొగ్గ నిక్షేపాలు అనేకంగా ఉనట్లు యాజమాన్యం గుర్తించిన విషయం విదితమే. ఆయా ప్రాంతాల్లోని భూనిర్వాసితులకు మెరుగైన పరిహారం అందించి వెంటనే గనులను ప్రారంభించాలి. నూతన గనులు వస్తేనే ఇల్లెందు ఏరియాకు మంచి భవిష్యత్ ఉంటుంది.

–సముద్రాల లక్ష్మణ్‌రావు, స్టోర్స్ కార్మికుడు, ఇల్లెందు ఏరియా

రక్షణతో కూడిన ఉత్పత్తి సాధించాలి

సీఎండీ శ్రీధర్

సింగరేణి(కొత్తగూడెం): కొత్త సంవత్సరంలో సింగరేణి మరిన్ని విజయాలు సాధించనుందని సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ నడిమిట్ల శ్రీధర్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కార్మికులు రక్షణతో కూడిన ఉత్పత్తిని సాధించాలని సూచించారు. యాజమాన్యం కార్మికుల కోసం మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు చేపట్టనుందని వివరించారు. సింగరేణీయులందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. సింగరేణి సంస్థ తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిన తర్వాత 3 ఏళ్లలో సగటున 3 శాతం వృద్ధిరేటును సాధించిందని పేర్కొన్నారు. ఈ సంవత్సరం కొత్తగా 12 గనులు రానున్నాయని, రానున్న 5 ఏళ్లకాలంలో సింగరేణి 850 లక్షల టన్నుల ఉత్పత్తి లక్ష్యాన్ని చేరుకోనుందని వివరించారు. సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం కూడా అత్యుత్తమ పీఎల్‌ఎఫ్ సాధిస్తూ డిసెంబర్ నెలలో జాతీయస్థాయిలో 4వస్థానంలో నిలిచిందని పేర్కొన్నారు. ఇదే ఒరవడితో 2017–18 ఆర్థిక సంవత్సర వార్షిక లక్ష్యాన్ని సాధించేందుకు అందరూ కృషిచేయాలని కోరారు.

ఆస్పత్రులకు ఔట్‌సోర్సింగ్ పోస్టులు..

295 పారామెడికల్ ఖాళీల భర్తీకి గ్రీన్ సిగ్నల్

కోల్‌బెల్ట్(భూపాలపల్లి జిల్లా): సింగరేణి సంస్థలోని ఏరియా ఆస్పత్రుల్లో ఔట్‌సోర్సింగ్ విధానంలో సిబ్బందిని భర్తీ చేయాలని యాజమాన్యం నిర్ణయించింది. ఇప్పటి వరకు సింగరేణిలోని అన్ని భూగర్భ గనులు, ఓపెన్‌కాస్టు, కాలనీల్లో మాత్రమే ఔట్ సోర్సింగ్ సిబ్బంది పనిచేస్తున్నారు. సింగరేణివ్యాప్తంగా ఇప్పటికే ఉపరితల పనులతోపాటు భూగర్భ గనుల్లో అవుట్ సోర్సింగ్ సిబ్బందితో పలు పనులు చేపడుతున్నారు. వాహనాల వినియోగం, పారిశుద్ధ్య పనులు, గెస్ట్ హౌస్‌ల నిర్వహణ, సివిల్ పనులు, ఓబీ వెలికితీత తదితర పనులను ఇప్పటికే సింగరేణి సంస్థ ప్రైవేట్ రంగానికి అప్పగించగా ఔట్‌సోర్సింగ్ విధానంతో పనులు చేపడుతున్నారు. గతంలో సింగరేణి ఆస్పత్రుల్లో ప్రైవేట్ సిబ్బందితో పనులు చేయించగా కార్మిక సంఘాల జోక్యంతో నిలుపుదల చేసింది. తాజాగా సింగరేణి వ్యాప్తంగా 295 మంది పారామెడికల్ సిబ్బందిని ప్రధాన ఆస్పత్రులలో నియమించేందుకు రంగం సిద్ధం చేసింది. 128 మంది స్టాఫ్ నర్సులు, 15 మంది ల్యాబ్‌టెక్నీషియన్‌లు, 80 మంది వార్డు బాయ్‌లు, 45 మంది ఆయాలు, 10 మంది ఈసీజీ, టుడీఈకో, టీఎన్‌టీ, హోల్డరు టెక్నీషియన్‌లు, నలుగురు డయాలసిస్ టెక్నీషియన్‌లను, 8 మంది బ్లడ్ బ్యాంక్ టెన్నిషియన్‌లు, ఏడుగురు వెంటిలేటర్ టెక్నిషియన్లను నియమించాలని యాజమాన్యం నిర్ణయించింది. ఈ మేరకు ఔట్ సోర్సింగ్ ఏజెన్సీల నుంచి దరఖాస్తులను కూడా ఆహ్వానించింది.

వేతనాలు ఇలా..

295 మందికి తెలంగాణ వైద్య విధాన పరిషత్ కమిషనర్ ఇచ్చిన జీఓ ప్రకారం వీరందరికి జీతాలు ఇవ్వనున్నారు. స్టాఫ్ నర్సులకు రూ. 20వేలు, ల్యాబ్ టెక్నీషియన్‌లు, ఈసీజీ, డయాలసిస్, బ్లడ్ బ్యాంక్, వెంటిలేటర్ టెక్నీషియన్‌లకు రూ. 15వేలు, వార్డు బాయ్, ఆయాలకు రూ. 12వేల చొప్పున జీతాలు ఇవ్వనున్నారు. సంవత్సర కాలానికి రూ. 6.50 కోట్లతో ఈ టెండర్లు పిలిచారు. జీజేఆర్ ఔట్ సోర్సింగ్ సెక్యూరిటీ, గార్డ్స్ మెనేజ్‌మెంట్ సర్వీసెస్, ఎస్ఎస్‌వీ క్రియేషన్ సంస్థ టెండర్లు వేశాయి.

3,157 మందికి ఎస్‌ఎల్‌పీ ప్రమోషన్లు

కార్మికులకు నూతన సంవత్సర కానుక

సింగరేణి(కొత్తగూడెం): సింగరేణి యాజమాన్యం కార్మికులకు నూతన సంవత్సర కానుకగా సర్వీస్ లింక్‌డ్(ఎస్ఎల్‌పీ) ప్రమోషన్ ఇచ్చింది. భూగర్భ గనుల్లో పనిచేసేవారికి ప్రతీ ఏడు సంవత్సరాలకు ఒకసారి, సర్ఫేస్‌లో పనిచేసేవారికి ప్రతీ ఎనిమిదేళ్లకోసారి ఈ పదోన్నతులు ఇస్తోంది. సింగరేణి వ్యాప్తంగా ఉన్న 11 ఏరియాల్లోని 3,157 మంది కార్మికులకు ప్రమోషన్ కల్పిస్తూ ఆదివారం యాజమాన్యం సర్క్యూలర్ జారీ చేసింది.

ఏరియా	ప్రమోషన్ పొందిన కార్మికుల సంఖ్య
కొత్తగూడెం కార్పొరేట్	63
కొత్తగూడెం ఏరియా	188
మణుగూరు	136
ఇల్లెందు	83
రామగుండం–1	400
రామగుండం–2	170
రామగుండం–3	235
భూపాలపల్లి	490
శ్రీరాంపూర్	1040
మందమర్రి	272
బెల్లంపల్లి	80
మొత్తం	3,157

పెద్దపల్లి | సోమవారం | జనవరి | 1 | 2018 సాక్షి

నేరాల నియంత్రణపై దృష్టి

గోదావరిఖని: కొత్తసంవత్సరంలో రామగుండం కమిషనరేట్ పరిధిలో నేరాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి పెట్టనున్నామని పోలీస్‌కమిషనర్ విక్రమ్‌జిత్ దుగ్గల్ తెలిపారు. ప్రజలు మెచ్చేలా సేవలందించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. నూతన సంవత్సరంలో కమిషనరేట్ పరిధిలో పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో తీసుకోనున్న చర్యల గురించి సీపీ 'సాక్షి'తో మాట్లాడారు. వివరాలు ఆయన మాటల్లోనే..

- ప్రజలు మెచ్చేలా సేవలు
- రామగుండం పోలీస్‌కమిషనర్ విక్రమ్‌జిత్ దుగ్గల్

జిల్లా కేంద్రాల్లో మోడ్రన్ ఠాణాలు

పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాకేంద్రాల్లోని ఠాణాలతోపాటు గోదావరిఖనిలోని వన్‌టౌన్‌ను మోడ్రన్ పోలీస్‌స్టేషన్లుగా తీర్చిదిద్దనున్నాము. కమిషనరేట్ పరిధిలోని ప్రతీ పోలీస్‌స్టేషన్‌లో రిసెప్షన్ సెంటర్ ఏర్పాటు చేయడం ద్వారా మరిన్ని సేవలందించే అవకాశం కలుగుతుంది. దీని ద్వారా పోలీస్ వ్యవస్థపై ప్రజల్లో నమ్మకం కలుగుతుంది. నేరస్తులు, అసాంఘికశక్తులపై కఠినంగా వ్యవహరించనున్నాం. రౌడీలు, భూకబ్జదారుల ఆగడాలను నియంత్రిస్తాం. రౌడీలు తమ పద్ధతిని మార్చుకునేలా కౌన్సిలింగ్ ఇస్తాం..మారకపోతే రౌడీషీట్ సైతం తెరుస్తాం. గ్రామాలు, పట్టణాల్లోని ప్రజల వివరాలు, పరిశ్రమలు, రౌడీషీటర్లు, రాజకీయనాయకుల వివరాలను సేకరించి 'జనమైత్రి' యాప్‌లో పొందుపరుచనున్నాము. కమిషనరేట్ పరిధిలో గుట్కా, గుడుంబా విక్రయాలు, పేకాట, రేషన్‌బియ్యం రవాణా, ఇసుక అక్రమ రవాణా, నకిలీ విత్తనాలను నియంత్రిస్తాం. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు పెరుగుతున్నందునా వాటిపై అధ్యయనం చేయాలని నిర్ణయించాం. ఈ కేసుల నమోదుకు కారణాలను తెలుసుకునేందుకు రెవెన్యూ, ఇతర శాఖల అధికారులతో కలిసి అధ్యయనం చేయాలనుకుంటున్నాం.

రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి

రామగుండం పోలీస్‌కమిషనరేట్ పరిధిలో 2017లో 793 రోడ్డు ప్రమాదాల్లో 242 మంది మృతిచెందగా, 551 మంది గాయపడ్డారు. కొత్త సంవత్సరంలో రోడ్డు ప్రమాదాల నివారణకు కఠిన చర్యలు తీసుకోనున్నాం. వాహనాలు పత్రాలు ఉండడంతోపాటు హెల్మెట్ కచ్చితంగా ధరించడం, మద్యం తాగి వాహనం నడపకుండా కఠిన చర్యలు తీసుకోనున్నాం. కమిషనరేట్ పరిధిలోని ప్రధాన పట్టణాల్లో అవసరమైన చోట ట్రాఫిక్ సిగ్నల్స్‌ను ఏర్పాటు చేయనున్నాము.

పోలీసులే లీడర్లు

గ్రామాలు, పట్టణాల్లోని సమస్యలను పరిష్కరించేందుకు విలేజ్ పోలీస్ ఆఫీసర్లకు అవసరమైన శిక్షణ ఇవ్వనున్నాం. స్థానికులు సమస్యలు తెలిపితే వీపీవోలు సంబంధిత శాఖల అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నాం. స్థానికులకు వీపీవోలే లీడర్లుగా వ్యవహరిస్తారు. గిరిజన ప్రాంతాల్లో తీవ్రవాదాన్ని రూపుమాపేందుకు ప్రభుత్వం ప్రకటిస్తున్న పలు పథకాలను వారి దరికి చేరేలా కృషి చేస్తాం.

సాంకేతికతతో ముందుకు..

నేరాల నియంత్రణకు సాంకేతిక పరిజ్ఞానంతో ముందుకు సాగుతాము. తెలంగాణకాప్, హాక్ ఐ, ఈ పెట్టి కేస్ సిస్టమ్, డయల్ 100, పిటిషన్ మానిటరింగ్ సిస్టమ్‌ను ఉపయోగించనున్నాము. కమిషనరేట్‌లో సైబర్ క్రైమ్ ల్యాబ్, భరోసా సెంటర్‌ను ఏర్పాటుకు చర్యలు తీసుకుంటాము. కమ్యూనిటీ సీసీ టీవీలను ఏర్పాటుకు 'నేనుసైతం' కార్యక్రమం, వాహనాలకు జీపీఎస్ అమలు, ఉద్యోగాలు ఇప్పిస్తామని డబ్బులు తీసుకుని మోసం చేసే వారిపై మార్కెట్ ఇంటిలిజెన్స్ యూనిట్ల ద్వారా నియంత్రించనున్నాము.

1..2..3..4



కమాన్‌పూర్(మంథని): మండలకేంద్రంలోని గోకుల్‌నగర్ నివాసి దుర్కి కుమార్‌కు చెందిన మేక ఒకే ఈతలో ఆదివారం ఉదయం నాలుగు మేక పిల్లలను ఈనింది. సాధారణంగా మేకలకు ఒక్కటి లేదా రెండు పిల్లలు పుడతాయి. కానీ ఈ మేక మాత్రం ఒకే ఈతలో నాలుగు పిల్లలను పెట్టింది.

పలువురు ఎస్సైలకు సీఐలుగా పదోన్నతి

గోదావరిఖని: రామగుండం పోలీస్‌కమిషనరేట్ పరిధిలో ఎస్సైలుగా పనిచేస్తున్న వారికి సీఐలుగా పదోన్నతి కల్పించారు. గోదావరిఖని వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఎస్సైలుగా పనిచేస్తున్న గంగాధర్ రమేశ్‌బాబును రామగుండం ట్రాఫిక్ రెండో ఇన్‌స్పెక్టర్‌గా, కె.శ్రీనివాసరావును కమిషనరేట్ సీసీఎస్ రెండో ఇన్‌స్పెక్టర్‌గా, ఎ.మహేందర్‌ను గోదావరిఖని వన్‌టౌన్ రెండో ఇన్‌స్పెక్టర్‌గా పదోన్నతి కల్పించి బదిలీ చేశారు. రైల్వేలో పనిచేస్తున్న ఎస్.శ్రీనివాస్‌ను రామగుండం కమిషనరేట్ సీఎస్‌బీ ఇన్‌స్పెక్టర్‌గా, కరీంనగర్‌లో పనిచేస్తున్న బి.రాజేందర్‌ను సీసీఎస్ ఇన్‌స్పెక్టర్‌గా, బుద్దె స్వామిని రామగుండం ట్రాఫిక్ ఒకటో ఇన్‌స్పెక్టర్‌గా, కరీంనగర్‌లో పనిచేస్తున్న బి.శ్రీధర్‌ను రామగుండం పీసీఆర్ ఇన్‌స్పెక్టర్‌గా, ఆదిలాబాద్‌లో పనిచేస్తున్న ఎన్.శ్రీనివాస్‌ను గోదావరిఖని టూటౌన్ రెండో ఇన్‌స్పెక్టర్‌గా, రాజన్నసిరిసిల్లలో పనిచేస్తున్న టి.కిరణ్‌ను రామగుండం లీగల్ సెల్ ఇన్‌స్పెక్టర్‌గా, ఖమ్మంలో పనిచేస్తున్న పి.మల్లయ్యను రామగుండం ఎస్‌బీ ఇన్‌స్పెక్టర్‌గా, కరీంనగర్‌లో పనిచేస్తున్న సరిలాల్ జాటోత్‌ను రామగుండం టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్‌గా, నిర్మల్‌లో పనిచేస్తున్న నాగపురి శ్రీనివాస్‌ను రామగుండం సైబర్‌క్రైమ్ ఇన్‌స్పెక్టర్‌గా బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

స్వచ్ఛ సర్వేక్షన్‌లో పదిలోపు ర్యాంక్ లక్ష్యం

- ఇంటి నుంచే స్వచ్ఛత మెరుగుపడాలి
- ఆర్టీసీ చైర్మన్ సోమారపు, మేయర్ లక్ష్మీనారాయణ



మాట్లాడుతున్న ఆర్టీసీ చైర్మన్ సోమారపు సత్యనారాయణ

కోల్‌సిటీ(గోదావరిఖని): రామగుండం నగరం స్వచ్ఛ సర్వేక్షన్‌లో మొదటి పది స్థానాల్లో నిలిచేలా ప్రజలు సహకరించాలని ఆర్టీసీ చైర్మన్ సోమారపు సత్యనారాయణ, నగర మేయర్ కొంకటి లక్ష్మీనారాయణ కోరారు. కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఆదివారం మార్కండేయ కాలనీలోని గార్డెన్స్‌లో నిర్వహించిన స్వచ్ఛ సర్వేక్షన్–2018 అవగాహన కార్యక్రమంలో మాట్లాడారు. ఎమ్మెల్యే సోమారపు మాట్లాడుతూ తాను మున్సిపల్ చైర్మన్‌గా ఉన్నప్పుడు తడి, పొడి చెత్త సేకరణకు ప్రజలు ఎలా సహకరించారో..ఇప్పుడు అంతకంటే ఎక్కువ సహకరించాలని కోరారు. కార్పొరేషన్ మేయర్ కొంకటి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ప్రతి ఇంటికి చెత్త డబ్బాలు సైతం అందించడంతో పాటు చెత్త సేకరణకు కొత్తగా ట్రైసైకిళ్లు కొనుగోలు చేసినట్లు తెలిపారు. కార్పొరేషన్‌కు ప్రజలు సహకరిస్తే రామగుండం ప్రథమ ర్యాంకు సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. రామగుండం నగర స్వచ్ఛ బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరిస్తున్న టీవీ యాంకర్ కత్తి కార్తీక మాట్లాడుతూ ప్రజల్లో చైతన్యంతో ఇది సాధ్యమన్నారు. మరో బ్రాండ్ అంబాసిడర్ ప్రముఖ నృత్య కళాకారిణి గుమ్మడి ఉజ్వల నృత్యప్రదర్శన ఆకట్టుకుంది. మేజిక్‌రాజా, ప్రశాంతి వ్యాఖ్యాతలుగా వ్యవహరించారు. మున్సిపల్ కమిషనర్ బి.శ్రీనివాసరావు, డెప్యూటీ మేయర్ సాగంటి శంకర్, కార్పొరేటర్లు మహంకాళి స్వామి, రావుల రాజేందర్, సోమారపు లావణ్య, ముప్పిడి సత్యప్రసాద్, దాసరి ఉమాదేవి, బక్కి రాజకుమారి, సింహాచలం మాధవి, జనగామ నర్సయ్య, తోట అనసూర్య, నాయిని భాగ్యలక్ష్మి, బాలసాని స్వప్నతిరుపతి, ఐఎంఏ అధ్యక్షుడు అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

హిందుత్వమే ప్రపంచశాంతికి సంకేతం

- వీహెచ్‌పీ ప్రఖండ ప్రముఖ్ అశోక్‌రెడ్డి



భజరంగ్‌దళ్‌లో చేరుతున్న యువకులను స్వాగతిస్తున్న అశోక్‌రెడ్డి

పెద్దపల్లిరూరల్: ప్రపంచశాంతికి హిందూధర్మమే సంకేతంగా నిలుస్తుందని విశ్వహిందూ పరిషత్ ప్రఖండ ప్రముఖ్ చాడ అశోక్‌రెడ్డి అన్నారు. సోమవారం పెద్దపల్లి మండలం రాగినేడులో పెద్ద సంఖ్యలో యువకులు భజరంగ్‌దళ్‌లో చేరారు. అశోక్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో మతమార్పిడులకు పాల్పడుతున్న వారి ఆటకట్టించేందుకు యువత ముందుకురావాలన్నారు. హిందూ ఆలయాలపై జరుగుతున్న దాడులను తిప్పికొట్టాల్సిన అవసరం ఉందన్నారు. కరీంనగర్ శాతవాహన యూనివర్సిటీలో భరతమాత చిత్రపటాన్ని తగలబెట్టి దళితులపై దాడులు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. నాగపురి తిరుపతి, వీహెచ్‌పీ జిల్లా కార్యవర్గసభ్యుడు రాపర్తి గోపీ, భజరంగ్‌దళ్ నాయకులు భూతగడ్డ రాజ్‌కుమార్, కుక్క వంశీ, అంజి, నవీన్ పాల్గొన్నారు.

ఆన్‌లైన్‌లోనే ఎంప్లాయిమెంట్‌కార్డు నమోదు

- నేటి నుంచి అమల్లోకి

పెద్దపల్లిరూరల్: విద్యావంతులైన నిరుద్యోగ యువత ఉపాధి అవకాశాల కోసం తమ పేర్లను ఆన్‌లైన్‌లో, మీసేవ కేంద్రాల ద్వారా నమోదు చేసుకునేలా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. www.employment.telangana.gov.in వెబ్‌సైట్‌ను అందుబాటులోకి తెచ్చింది. పేరు నమోదు చేసుకోవాలనుకునే అభ్యర్థి తమ వద్ద ఉన్న విద్యార్హత, కులం ఒరిజినల్ సర్టిఫికెట్లను అప్‌లోడ్ చేయడంతోపాటు సెల్ఫ్ డిక్లరేషన్‌ను జతపర్చాల్సి ఉంటుందని ఎంప్లాయిమెంట్ అధికారి తెలిపారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఉపాధికల్పనాధికారి కార్యాలయంలో నమోదు చేసుకున్న వివరాలను సైతం ఆన్‌లైన్ చేసినట్లు పేర్కొన్నారు. కొత్తవారు జనవరి 1 నుంచి నమోదు చేసుకోవాలని సూచించారు.

ప్రభుత్వ పథకాలు పేదలకు అందేలా చూశా..

- అందరికీ ధన్యవాదాలు
- పదవీ విరమణ సన్మానసభలో ఇన్‌చార్జి కలెక్టర్ ప్రభాకర్‌రెడ్డి



పదవీ విరమణ పత్రాలపై సంతకం చేస్తున్న ఇన్‌చార్జి కలెక్టర్ ప్రభాకర్‌రెడ్డి

పెద్దపల్లిఅర్బన్: రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమానికి ప్రవేశపెట్టిన పథకాలు వారి ధరికి చేరేలా కృషి చేశానని ఇన్‌చార్జి కలెక్టర్ ప్రభాకర్‌రెడ్డి అన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆదివారం జిల్లా అధికార యంత్రాంగం ఆధ్వర్యంలో నిర్వహించిన పదవీ విరమణ ఆత్మీయ సన్మాన సభలో మాట్లాడారు. తన సామర్థ్యంపై నమ్మకముంచి జిల్లా బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న కాళేశ్వరం ప్రాజెక్టు, హరితహారం, భూరికార్డుల శుద్ధీకరణ వంటి కార్యక్రమాల విజయవంతానికి కృషి చేసినట్లు తెలిపారు. ఇందుకు సహాయ, సహకారాలు అందించిన స్థానిక నాయకులు, అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాను ఓడీఎఫ్‌గా ప్రకటించేందుకు, పథకాల లక్ష్యాలను చేరుకోవడంలో అధికారులు అందించిన సహకారం మరువలేనిదన్నారు. అనంతరం టీఎన్‌జీవో, రెవెన్యూ, రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ నాయకులు, హైకోర్టు న్యాయవాది నాగమణి కలెక్టర్‌ను సన్మానించారు. ఇన్‌చార్జి డీఆర్వో అశోక్‌కుమార్, ఇన్‌చార్జి డీఆర్‌డీవో ప్రేమ్‌కుమార్, జిల్లా ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు రాజన్న, ఏవో నాగార్జున, డీఏవో తిరుమల్‌ప్రసాద్, డీవైఎస్‌వో రాజవీరు, ఆర్డీవో పద్మయ్య తదితరులు పాల్గొన్నారు.

అటవీశాఖ భూముల పరిరక్షణపై దృష్టి

- వరద నీటితో భూగర్భ జలాల పరిరక్షణ
- బీట్ ఆఫీసర్లు శ్రీనివాస్‌రెడ్డి, కె.స్వామి, అన్వర్

రామగుండం: అంతర్గాం, పాలకుర్తి, రామగుండం మండలాల పరిధిలోని అటవీ భూముల గుర్తింపుపై అటవీశాఖ అధికారులు ప్రత్యేక చర్యలు చేపడుతున్నారు. ఇందులో భాగంగానే గ్రామాల్లోని అటవీశాఖ భూములను గుర్తించేందుకు భూముల చుట్టూ కాంటూర్ కందకాలను తవ్విస్తున్నారు. దీంతో బహుళ ప్రయోజనాలుంటాయని అధికారులు పేర్కొంటున్నారు. అ టవీభూముల గుర్తింపు సులభంగా ఉండడమే కాకుండా గుట్టలపై నుంచి వచ్చే వరదనీరు కందకాల్లో నిలిచి భూగర్భజలాలు పెరుగనున్నాయి. అటవీ ప్రాంతంలో వన్యప్రాణులకు సైతం తాగునీటి కొరతను తీర్చవచ్చంటున్నారు. భూగర్భజలాల పెంపుతో



అటవీ భూముల్లో తవ్వుతున్న కందకాలు

సమీపంలోని వ్యవసాయ భూముల్లో ఆరుతడి పంటలసాగు గణనీయంగా చేపట్టవచ్చంటున్నారు. ఏదేమైనా ఇప్పటికే రెవెన్యూశాఖ గ్రామాల వారీగా క్షేత్రస్థాయిలో భూ ప్రక్షాళన ప్రక్రియ పూర్తిచేయగా అటవీశాఖ సైతం తమ భూములను గుర్తించే పనిలో పడ్డారు. ఈక్రమంలో అంతర్గాం మండలంలోని ఎగ్లాస్‌పూర్ తదితర గ్రామాల్లో కందకాల తవ్వకాల పనులు జోరందుకున్నాయి దీనిని అటవీశాఖ అధికారులు బేతెల్లి శ్రీనివాస్‌రెడ్డి, కె.స్వామి, అన్వర్‌ల పర్యవేక్షణలో తవ్వకాలు జరుగుతున్నాయి.

సీఐగా పదోన్నతి పొందిన మహేందర్‌కు సన్మానం



మహేందర్‌ను సన్మానిస్తున్న సభ్యులు

గోదావరిఖని: గోదావరిఖని వన్‌టౌన్ ఎస్సైగా పనిచేస్తూ సీఐగా పదోన్నతి పొందిన ఏకే.మహేందర్‌ను హనుమాన్‌నగర్ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఆదివారం హనుమాన్‌నగర్‌లో పూలమాలలు, శాలువాలతో సన్మానించారు. యూత్ సభ్యులు ఎడవెల్లి శ్రీకాంత్‌రెడ్డి, అనిల్‌రెడ్డి, గాదె నరేశ్, లంక నరేశ్, నూకల అభిషేక్, పోరండ్ల అరుణ్, కిరణ్, పొనగంటి శశికాంత్, కందుగుల ఆకాశ్ తదితరులు పాల్గొన్నారు.

12

మన రామగుండం

సాక్షి పెద్దపల్లి

సోమవారం | జనవరి 1 | 2018

వెండితెర



టైగర్ జిందా హై (హిందీ)
శ్రీనివాస(ఫోన్–241688)
11:30, 2:30, 6:30, 9:30.

ఎంసీఏ
న్యూఅశోక(ఫోన్–244885)
11:30, 2:30, 6:00, 9:00.

హలో
ఊర్వశి(ఫోన్–244885)
11:30, 2:30, 6:00, 9:00.

ఘనంగా న్యూ ఇయర్ వేడుకలు





జ్యోతినగర్: న్యూ ఇయర్ వేడుకల్లో మహిళలు, స్పందన పాఠశాలలో, సిద్దార్థ పాఠశాలలో విద్యార్థుల నృత్యాలు

గోదావరిఖనిటౌన్/యైటింక్లయిన్ కాలనీ/జ్యోతినగర్: గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలో ఆదివారం 2017 సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ 2018 నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. అడ్డగుంటపల్లిలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో 2018 ఆకారంలో విద్యార్థులు కూర్చుని నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. ద్వారకనగర్‌లోని గుడ్ మార్నింగ్ పాఠశాలలో కల్చరల్ ఫేర్ కార్యక్రమానికి రామగుండం ట్రాఫిక్ ఏసీపీ వెంకట రమణ హాజరై కేక్ కట్‌చేశారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. మార్కండేయకాలనీలోని సిద్దార్థ పాఠశాలలో, ఆర్కే గార్డెన్‌లో ఆర్టీసీ చైర్మన్ సోమారపు సత్యనారాయణ హాజరై వేడుకలకు స్వాగతం పలికారు. యైటింక్లయిన్‌కాలనీలోని స్పందన పాఠశాలలో న్యూఇయర్ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఎన్టీపీసీ రామగుండం విద్యుత్ ప్రాజెక్టు పీటీఎస్‌లోని జ్యోతిక క్లబ్ ఆవరణలోని మ్యూజిక్ హాలులో 47,48 డివిజన్ల కార్పొరేటర్లు కొలిపాక సుజాత, కొలని కవితా రెడ్డిల ఆధ్వర్యంలో కొత్త సంవత్సరం సందర్భంగా కేక్ కట్ చేసి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.

Zone Guide

చాంబర్ ఆఫ్ కామర్స్ ట్రేడ్ అధ్యక్షుడిగా రవీంద్రాచారి



జి.రవీంద్రాచారి



రామస్వామి

గోదావరిఖని: గోదావరిఖని ఏరియా చాంబర్ ఆఫ్ కామర్స్,ట్రేడ్ నూతన కమిటీని కల్యాణ్‌నగర్‌లోని రాజస్థాన్ భవన్‌లో ఎన్నుకున్నారు. సమావేశానికి 30రకాల వ్యాపారాలకు చెందిన 150 మంది ప్రతినిధులు హాజరయ్యారు. కమిటీ గౌరవాధ్యక్షుడిగా ఆర్టీసీ చైర్మన్ సోమారపు సత్యనారాయణ, వ్యవస్థాపక అధ్యక్షుడిగా రాజేశ్ శర్మ, అధ్యక్షుడిగా గుగ్గిళ్ల రవీంద్రాచారి, ప్రధాన కార్యదర్శిగా బంక రామస్వామి, కోశాధికారిగా గుండ రాజు, కార్పొరేటర్లు ముప్పిడి సత్యప్రసాద్, తానిపర్తి గోపాల్‌రావు సలహాదారులుగా ఈ.రాఘవరావు, రమాపతిరావు, జి.కాశీనాథం, మోరె శ్రీనివాస్, కో–ఆర్డినేటర్‌గా దొమ్మాటి తిరుపతిగౌడ్, ఉపాధ్యక్షులుగా కె.అనిల్‌రెడ్డి, సంపత్, పవన్ లాహోటీ, ఆడెపు శంకర్, రెడ్డి భాస్కర్, సంయుక్త కార్యదర్శులుగా మూల్‌చంద్ సంక్లా, సునీల్‌జాదవ్, వి.శ్రీనివాస్, సాంస్కృతిక కార్యదర్శిగా పొరండ్ల ఆనంద్, కార్యవ ర్గ సభ్యులను ఎన్నుకున్నారు. అనంతరం కమిటీ సభ్యులు ఆర్టీసీ చైర్మన్ సోమారపు సత్యనా రాయణను కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. లక్ష్మినగర్, కల్యాణ్‌నగ ర్ తదితర ప్రాంతాల్లో వన్‌వేను పూర్తిగా ఎత్తివేయాలని, దీంతో వ్యాపారస్తులు ఆర్థికంగా నష్టపోతున్నందున సహకరించాలని ఆర్టీసీ చైర్మన్ ను కోరారు. ఈ విషయంలో సంపూర్ణంగా సహకరిస్తానని వ్యాపారస్తులకు హామీఇచ్చారు.

ఉచిత వైద్యశిబిరం



రోగులను పరీక్షిస్తున్న వైద్యుడు శ్రీధర్

జ్యోతినగర్: పాలకుర్తి మండలం ఎల్కలపల్లిలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఆదివారం గోదావరిఖని శ్రీదేవి నర్సింగ్ హోంకు చెందిన డాక్టర్ శ్రీధర్ ఉచిత వైద్యశిబిరం ఏర్పాటుచేసి వైద్యపరీక్షలు చేశారు. సర్పంచ్ పల్లె శ్రీనివాస్ మాట్లాడుతూ.. ప్రతి గురువారం ఉచిత వైద్యపరీక్షలు అందిస్తుండడం అభినందనీయం అన్నారు. 200 మందికి వైద్యపరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో రాము, సంతోశ్, తిరుపతి, శోభ, నాగరాజు పలువురు పాల్గొన్నారు.

మహిళలకు ముగ్గుల పోటీలు

గోదావరిఖని: సంక్రాంతి పండగ సందర్భంగా సోమవారం నుంచి 15వ తేదీ వరకు వివిధ ఏరియాల్లో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించనున్నట్లు పెద్దపల్లి జిల్లా అభివృద్ధి ఫోరం అధ్యక్షుడు పెద్దంపేట శంకర్ తెలిపారు. ఆదివారం సాయిలీలా రెసిడెన్సీలో కరపత్రాలు విడుదల చేసి మాట్లాడారు. ముగ్గుల పోటీల్లో పాల్గొన్న ప్రతి మహిళకు బహుమతులు అందిస్తామన్నారు. అనంతరం నూతన సంవత్సరం సంబరాలు నిర్వహించారు. కేక్ కట్‌చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఫోరం ప్రధాన కార్యదర్శి మేకల మల్లేశం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సంఘాల సలహా దారులు దయానంద్‌గాంధీ, బొల్గం సురేశ్‌కుమార్‌గౌడ్, మేర్గు మల్లయ్య, బాలసాని స్వామి గౌడ్, మంద రమేశ్, దుర్గం నర్సయ్య, తాటికొం డ శంకర్, ఏపూరి లక్ష్మణ్, సత్యనారాయణ, జిమ్మిడి మల్లేశ్ పాల్గొన్నారు.

క్యాన్సర్ బాధితుడికి ఆర్థికసాయం



ఆర్థికసాయం అందిస్తున్న ఆర్టీసీ చైర్మన్ సత్యనారాయణ

జ్యోతినగర్: క్యాన్సర్‌తో బాధపడుతున్న వ్యక్తికి ఆర్టీసీ చైర్మన్ సోమారపు సత్యనారాయణ ఆర్థికసాయం అందించి తన ఔదార్యాన్ని చాటుకున్నారు. ఆదివారం పాలకుర్తి మండలం ఎల్కలపల్లిలో క్యాన్సర్‌తో బాధపడుతున్న కంక మధుకు రూ.5వేలు అందించారు. అనంతరం అదే గ్రామానికి చెందిన వడ్లకొండ గౌరయ్యను, రోహిణిలను పరామర్శించారు. ఇటీవల మృతిచెందిన కే.వెంకటేశ్వర్లు కుటుంబ సభ్యులను ఓదార్చారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ అధ్యక్షుడు రాజ్‌కుమార్, కార్పొరేషన్ ఫ్లోర్‌లీడర్ ముప్పిడి సత్యప్రసాద్, రత్నాకర్ సతీశ్, ఎంపీటీసీ దేవమణి, శ్రీనివాస్, కనుకయ్య పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు పరామర్శ

పాలకుర్తి: మండలంలోని కన్నాల జీడీనగర్‌లో ఇటీవల మృతిచెందిన వారి కుటుంబాలను ఆర్టీసీ చైర్మన్ సోమారపు సత్యనారాయణ ఆదివారం పరామర్శించారు. కన్నాల సింగిల్‌విండో చైర్మన్ మల్క రామస్వామి తండ్రి మల్క నారాయణ అనారోగ్యంతో ఇటీవల మృతిచెందాడు. జీడీనగర్‌కు చెందిన కాంగ్రెస్ నాయకులు సూర రవి రోడ్డుప్రమాదంలో మృతిచెందగా వారి కుటుంబాలను సోమారపు సత్యనారాయణ పరామర్శించి సానుభూతి తెలిపారు. ఆయన వెంట ఎంపీపీ ఆడెపు రాజేశం, నాయకులు ఫయాజ్, మాదాసు రాజ్‌కుమార్ ఉన్నారు.

వృద్ధాశ్రమానికి ఆర్థికసాయం అందజేత



ఆర్థిక సాయం అందిస్తున్న దాతలు

కోల్‌సిటీ: గోదావరి ఖని తిలక్‌నగర్‌లో ని శ్రీధర్మశాస్త్ర వృ ద్ధాశ్రమానికి శ్రీరా మ విద్యానికేతన్ స్టూడెంట్స్ అసోసియేషన్ పూర్వవి ద్యార్థులు ఆశ్రమాన్ని సందర్శించి ఆశ్రమ నిర్వాహకుడు కౌ టం బాబుకు రూ.10వేలు విరాళాన్ని ఆదివారం అందించా రు. వృ ద్ధులకు, నిరుపేద ప్రజలకు రూ.5కే భోజన కార్యక్రమానికి త మ వంతుసాయంగా అందించినట్లు అసోసియేసన్ నాయకులు తెలిపారు. కార్యక్రమంలో సూర్యదేవర జ్యోతి, గుర్రాల మహేందర్, ముప్పు రమేశ్, పడాల ఉదయ్, కొత్తూరు విష్ణు, వేముల సరస్వతి, శారద పాల్గొన్నారు.

కాలేయ వ్యాధిగ్రస్తుడికి ఆర్థిక సాయం



ఆర్థిక సాయం అందిస్తున్న దాతలు

గోదావరిఖనిటౌన్: గోదావరిఖని గణేశ్ నగర్‌కు చెందిన కట్కూజుల శంకరాచారి కాలేయ వ్యాధి గ్రస్తుడికి ఆదివారం జిల్లా స్వర్ణకారుల సంఘం, వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయకమిటీ ఆధ్వర్యంలో నీడ స్వచ్ఛంద సంస్థ చొరవతో టీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కోరుకంటి చందర్ హాజరై రూ.30వేల ఆర్థికసాయం అందించారు. నీడ స్వ చ్ఛంద సంస్థ పల్లెర్ల రమేశ్‌గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర స్వర్ణకారుల సంఘం ప్రధాన కార్యదర్శి కందుకూరి పూర్ణచారి, జిల్లా స్వర్ణకారుల సంఘం నాయకుడు రాం నర్సయ్య పాల్గొన్నారు.

టూటౌన్ సీఐగా వెంకటేశ్వర్లు



యైటింక్లయిన్‌కాలనీ: గోదావరిఖని టూ టౌన్ సీఐగా సీహెచ్.వెంకటేశ్వర్లు ఆదివారం ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ సీఐగా పనిచేసిన చల్లా దేవారెడ్డి మంచి ర్యాల్ జిల్లా కేంద్రంలోని పీసీఆర్ సీఐగా బదిలీపై వెళ్లారు. గోదావరిఖని ట్రాఫిక్ సీఐగా పనిచేస్తున్న వెంకటేశ్వర్లును టూ టౌన్‌కు బదిలీ చేశారు. ఉద్యోగ బాధ్యతలు చేపట్టగా సిబ్బంది స్వాగతం పలికారు.

విశ్రాంత కార్మికులకు సన్మానం

రామగుండం: స్థానిక రైల్వేస్టేషన్ ఏరియాలోని దక్షిణ మధ్యరైల్వే పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం పలువురు పెన్షనర్స్‌ను ఘనంగా సన్మానించారు. ఇందులో 75 ఏళ్లు నిండిన సి.వెంకటస్వామి, బండి ఓదెలు, అంకం కొమురయ్య, అయిత చంద్రయ్య, సత్యనారాయణ తదితరులను శాలువ, పూలమాలలతో సన్మానించారు. కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు జన్ను మాణిక్యం, వడ్డీల నర్సయ్య, అబ్దుల్ ఘనీ, యాకూబ్, డీఎస్.నకారే తదితరులున్నారు.

వైసీసీ కార్పొరేషన్ అధ్యక్షుల నియామకం

గోదావరిఖని: యూత్ కాంగ్రెస్ రామగుండం కార్పొరేషన్ తొమ్మిది డివిజన్ల అధ్యక్షులను నియోజకవర్గ అధ్యక్షుడు ఎండీ. ముస్తాఫా నియమిస్తూ ఆదివారం ఉత్తర్వులు జారీచేశారు. 8వ డివిజన్ అధ్యక్షుడిగా సిరిసిల్ల శ్రీకాంత్, 10వ డివిజన్ అధ్యక్షుడిగా రాపెల్లి మహేందర్, 15వ డివిజన్ అధ్యక్షుడిగా ఎండీ. అజారుద్దీన్, 27వ డివిజన్ అధ్యక్షుడిగా చింతల నరేశ్, 39వ డివిజన్ అధ్యక్షుడిగా విస్లావత్ శ్రీనివాస్‌నాయక్, 41వ డివిజన్ అధ్యక్షుడిగా పసెట్ల చంద్రమౌళి, 42వ డివిజన్ అధ్యక్షుడిగా బిమ్మల రవికుమార్, 43వ డివిజన్ అధ్యక్షుడిగా నల్ల వెంకటేశ్, 45వ డివిజన్ అధ్యక్షుడిగా రేణికుంట్ల శ్రీకాంత్ ఎన్నికయ్యారు.

కడుపుబ్బ నవ్వించిన కామెడీ స్కిట్స్

కోల్‌సిటీ: హైదరాబాద్ చిక్కడపల్లిలోని త్యాగరాయ గాన సభలోని కళా వెంకట దీక్షితులు వేదికపై, గోదావరిఖని కళాకారులు మేజిక్‌రాజా, చంద్రపాల్ ప్రదర్శించిన కామెడి స్కిట్స్ శనివారం రాత్రి ప్రేక్షకులను కడుపుబ్బ నవ్వించాయి. ఫ్రెండ్స్ కామెడీ క్లబ్ 5వ వార్షికోత్సవం త్యాగరాయగాన సభలో నిర్వహించారు. నిర్వాహకులు ఎంవీ సుబ్రహ్మణ్యం ఆహ్వానం మేరకు స్మైల్‌ప్లీజ్ లాఫింగ్‌క్లబ్ నిర్వాహకుడు మేజిక్‌రాజా, చంద్రపాల్ కామెడీ స్కిట్స్‌తో స్థానిక కళాకారులు అలరించారు. అతిథులుగా హాజరైన ప్రముఖ సినీ రచయిత శంకరమంచి పార్థసారథి, సినీనటుడు జెన్నీ రాజాను, చంద్రపాల్‌ను ప్రత్యేకంగా అభినందించి ఈనెల 12న హైదరాబాద్‌లో జరిగే జంధ్యాల జయంతి సభలో పాల్గొని స్కిట్స్ ప్రదర్శించాల్సిందిగా ఆహ్వానించారు. కార్యక్రమంలో క్లబ్ నిర్వాహకుడు ఎంవీ సుబ్రమణ్యం, మోహనకృష్ణ, భవాని, కేఎల్. కామేశ్వరరావు, జేఎల్ నర్సింహారావు పాల్గొన్నారు.

హలో సాక్షి..
మంథని : 9440381258
సెంటినరీకాలనీ : 9866444343
కమాన్‌పూర్ : 9849433556
ముత్తారం : 9705346624

మంథని: మంథని నియోజకవర్గంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించే దిశగా ఎమ్మెల్యే పుట్ట మధు 'మన ఊరు–మన ఎమ్మెల్యే' పేరుతో నిర్వహిస్తున్న కార్యక్రమం మొదటి విడత మంచి ఫలితాలను చూపింది. దీంతో సోమవారం నుంచి రెండో విడతకు శ్రీకారం చుట్టారు. నియోజకవర్గంలోని రామగిరి మండలం లొంకకేసారం గ్రామం నుంచి ప్రారంభించడానికి శ్రీకారం చుట్టనున్నారు. రాష్ట్ర ఆర్థిక మంత్రి ఈటల రాజేందర్ ఈ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించ నున్నారు. ఇందు కోసం అక్కడి టీఆర్‌ఎస్ శ్రేణులు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నారు.

- నేటి నుంచి రెండో విడత 'మన ఊరు–మన ఎమ్మెల్యే'
- రెండు నెలలపాటు నియోజకవర్గంలో కొనసాగింపు
- లొంకకేసారంలో ప్రారంభించనున్న మంత్రి ఈటల


సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే(ఫైల్)

సమస్యల పరిష్కారమే లక్ష్యంగా..

అన్ని గ్రామాలు కలిసేలా పర్యటన

నియోజకవర్గంలోని తొమ్మిది మండలాల్లో సుమారు రెండు నెలలపాటు 'మన ఊరు–మన ఎమ్మెల్యే' కార్యక్రమం ఉంటుంది. ఒక్కొ మండలంలో 5 నుంచి 8 రోజులు ఎమ్మెల్యే పర్యటిస్తారు. మండలాల్లోని అన్ని గ్రామాల ప్రజలను ఎమ్మెల్యే కలుసుకునేలా ఏర్పాట్లు చేశారు. ఆయా గ్రామాల్లోకి ఎమ్మెల్యే వెళ్లి అక్కడి సమస్యలను అడిగి తెలుసుకుంటారు. కొన్ని సమస్యలకు అక్కడికక్కడే పరిష్కారం చూపడం, సమస్య తీవ్రతను బట్టి హామీ ఇవ్వడమా? లేదా పెద్ద సమస్య ఏమైనా ఉంటే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడం జరుగుతుంది. గ్రామాల్లోని ప్రధాన కూడలిలో గ్రామస్తులతో ముచ్చటించి సమస్యలను తెలుసుకుని వారితో ఎమ్మెల్యే మాట్లాడారు.

ముఖ్యమంత్రి నుంచి ప్రత్యేక నిధులు

ఉమ్మడి జిల్లాలో ఎక్కడా లేని విధంగా మూడేళ్ల క్రితం చేపట్టిన 'మన ఊరు–మన ఎమ్మెల్యే' కార్యక్రమానికి మంచి స్పందన రావడంతో రాష్ట్రం దృష్టి ఇక్కడ కేంద్రీకృతమైంది. మొదటి విడత పూర్తయిన సందర్భంగా మంథనిలో పెద్దఎత్తున బహిరంగసభ నిర్వహించారు. రెండో విడత ముగింపులోనూ భారీ సభ నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. కార్యక్రమంలో ఎదురయ్యే సమస్యలను పరిష్కరించేందుకు అవసరమైన నిధుల కోసం ఎమ్మెల్యే ప్రయత్నాలు చేశారు. ఇందుకోసం తనదైన శైలిలో నిధులను సమకూర్చుకున్నారు. అలాగే ఎంపీటీసీలకు రూ.12 కోట్ల నిధుల మంజూరుకు ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించడంతో అభివృద్ధికి కలిసివచ్చే అవకాశం ఉంది.

మొదటి విడతలో అనేక సమస్యల పరిష్కారం

2015 జనవరి 1 నుంచి మొదటి విడతలో నిర్వహించిన 'మన ఊరు–మన ఎమ్మెల్యే' కార్యక్రమంలో అనేక సమస్యలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా వాటి పరిష్కారానికి మార్గం చూపారు. అదే జోష్‌తో రెండో విడతకు రెడీ అయ్యారు.

సమస్యలు పరిష్కారమయ్యాయి..



మొదటి విడతలో మా ఉమ్మడి కమాన్‌పూర్ మండలం నుంచే 'మన ఊరు–మన ఎమ్మెల్యే' ప్రారంభమైంది. మండలంలో అనేక సమస్యలు పరిష్కారమయ్యాయి. నాగెపల్లి నుంచి ముత్తారం వరకు డబుల్ రోడ్ నిర్మాణంతోపాటు అనేక అభివృద్ధి కార్యక్రమాలు పూర్తయ్యాయి.

– పూదరి సత్యనారాయణ, బేగంపేట

మిగిలిన సమస్యల పరిష్కారానికే..



నియోజకవర్గంలోని మారుమూల గ్రామాలను చూడని ఎమ్మెల్యేలున్నారు. తాను ఎమ్మెల్యే అయ్యాక ప్రతి గ్రామాన్ని పర్యటించి అక్కడి సమస్యల పరిష్కారానికి పనిచేశా. మొదటి విడత 'మన ఊరు–మన ఎమ్మెల్యే' ద్వారా నా దృష్టికి వచ్చిన సమస్యలను పరిష్కరించా. ఏమైన మిగిలి ఉన్నా వాటిని పరిష్కరించడమే కాకుండా మరోమారు నా ప్రజలను కలుసుకునేందుకు వెళ్తున్న.

– పుట్ట మధు, ఎమ్మెల్యే,మంథని


రామగిరి మండలం సెంటినరీకాలనీలోని వాణి సెకండరీ పాఠశాల పక్కన స్థానికుల అవసరాల కోసం సింగరేణి యాజమాన్యం నిర్మించిన టాయిలెట్స్‌లో నీటి సదుపాయం కల్పించక పోవడంతో నిరుపయోగంగా మారాయి.

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9440381258

న్యూస్ బాక్స్

వికలాంగులకు ట్రై సైకిళ్ల పంపిణీ

మంథని: మంథని మండలం ఖానాపూర్‌కు చెందిన పర్వవేన శంకర్, సూరయ్యపల్లికి చెందిన అప్పాల శంకరయ్యకు పుట్ట లింగమ్మ ట్రస్టు ద్వారా ట్రైసైకిళ్లను ఆదివారం అందజేసినట్లు ట్రస్టు చైర్మన్ తుల్వేగారి శ్రీనివాస్ తెలిపారు. దివ్యాంగులైన వీరు నడవడానికి ఇబ్బంది పడుతున్న విషయాన్ని ట్రస్టు దృష్టికి తీసుకురాగా తమవంతుగా సహకారమందించామని తెలిపారు. ఆయన వెంట ఎంపీపీ ఏగోళ్ళు కమల, వైస్ ఎంపీపీ వేల్పుల గట్టయ్య, నాయకులు బత్తుల విజయలక్ష్మి, పుట్ట రామన్న, పాల రవి, శంకర్‌లాల్, సది, ఆసీఫ్, ఖలీల్, కామ తిరుపతి పాల్గొన్నారు.

నెలరోజులుగా నిలిచిన నీటి సరఫరా

ముత్తారం: మండలంలోని ఖమ్మంపల్లిలో నెల రోజులుగా రక్షిత మంచినీటి పథకం నీటి సరఫరా నిలిచిపోయిందని ఎంపీటీసీ బండారి సుధాకర్ తెలిపారు. రక్షిత మంచినీటి పథకంకు సంబంధించిన పైప్‌లైన్‌కు ప్లాంజ్ బిగించడంలో సర్పంచ్ నిర్లక్ష్యం వహిస్తున్నాడని ఆరోపించారు. రూ.100 విలువ గల ప్లాంజ్ బిగించకుండా గ్రామస్తులను తాగునీటి కోసం సర్పంచ్ ఇబ్బందులకు గురి చేస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిపై సంబంధిత అధికారులు స్పందించి రక్షిత మంచినీటి సరఫరాను పునరుద్ధరించాలని ఆయన కోరారు.

మినరల్ వాటర్ ప్లాంట్లకు మోక్షమెప్పుడు?

ముత్తారం: సింగరేణి సంస్థ ఓసీపీ2 ప్రభావిత గ్రామమైన మచ్చుపేట్లలో ఏర్పాటు చేయాల్సిన మినరల్ వాటర్‌ప్లాంట్లకు మోక్షం లభించడం లేదు. ప్రభావిత గ్రామంలోని ప్రజలకు పరిశుభ్రమైన తాగునీరు అందించాలనే లక్ష్యంలో గ్రామంలో సింగరేణి యాజమాన్యం రెండేళ్ల క్రితం ఇక్కడ మినరల్ వాటర్‌ప్లాంట్ మంజూరు చేసింది. అయితే సంబంధిత అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఇప్పటికీ వాటర్ ప్లాంట్ పనులు ప్రారంభం కాకపోవడంతో గ్రామస్తులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైన సింగరేణి యాజమాన్యం స్పందించి గ్రామంలో వెంటనే మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

ఎమ్మెల్యే సారూ.. మా గోస చూడరూ..!

రామగిరి(సెంటినరీకాలనీ): మంథని ఎమ్మెల్యే పుట్టమధు సోమవారం నుంచి చేపడుతున్న 'మన ఊరు–మన ఎమ్మెల్యే'పై మండల ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. వివిధ సమస్యలపై గతంలో నిర్వహించిన కార్యక్రమం సందర్భంగా ఆయన పలు హామీలు ఇచ్చారు. కానీ అవి ఇప్పటికీ నెరవేరలేదు. ఈసారి నిర్వహిస్తున్న కార్యక్రమంలోనైనా సమస్యలు పరిష్కరిస్తారన్న ఆశతో ఉన్నారు. కల్వచర్ల నుంచి లొంకకేసారం వెళ్లే రోడ్డు పూర్తిగా చెడిపోయింది. దీంతో గ్రామస్తులు రోడ్డుపై బైఠాయించి ఎమ్మెల్యే, ఎంపీకి విన్నవించగా రోడ్డును బాగుచేస్తామని ఇచ్చిన హామీ ఇంతవరకు నెరవేరలేదు. ఈ రోడ్డు మరమ్మతులు నెరవేరునా అని ఎదురు చూస్తున్నారు.

అధ్వానంగా డ్రెయినేజీ వ్యవస్థ

గ్రామంలో డ్రెయినేజీ వ్యవస్థ పూర్తిగా అస్తవ్యస్తంగా మారింది. గతంలో తెనుగువాడలో డ్రెయినేజీ సమస్యను ఎంపీ, ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా వెంటనే అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఇచ్చిన హామీ నెరవేరలేదు.

ప్రారంభం కాని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం

గత ప్రభుత్వ హయాంలో నిర్మించిన ప్రాథమిక ఆరోగ్యకేంద్ర భవనం ప్రారంభించకపోవడంతో ప్రభుత్వ వైద్యసేవలు అందుబాటులోకి రాలేదు. అంతేకాకుండా గ్రామంలో ఇప్పటి వరకు అంతర్గత రోడ్లు, నీటి వసతి పూర్తిస్థాయిలో లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులకు గురౌతున్నారు.

సెంటిమెంట్ ఊరిపై నిర్లక్ష్యమేలా?

మంథని ఎమ్మెల్యేకు లొంకకేసారం సెంటిమెంట్ ఊరని పేరుంది. ఆయన ఏకార్యక్రమమైనా ఇక్కడి నుంచే ప్రారంభించడం ఆనవాయితీ. ఇప్పటికే మూడున్నరేళ్లు గడిచిపోయాయి. ఎమ్మెల్యే పదవి కాలంలో మిగిలింది ఇక ఏడాదిన్నర సమయమే. ఇప్పటికైనా తన సెంటిమెంట్ గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తారని ప్రజలు ఆశిస్తున్నారు.


ప్రారంభం కాని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం

12
మన మంథని
సాక్షి పెద్దపల్లి
సోమవారం | జనవరి | 1 | 2018



వెండితెర



పడిపోయా నీ మాయలో..
శ్రీనివాస(ఫోన్–241688)
గృహం
న్యూఅశోక(ఫోన్–244885)
జవాన్
ఊర్వశి(ఫోన్–244885)
కమాన్‌పూర్
ఎంసీఏ
వెంకటేశ్వర
11:00, 2:00, 6:00, 9:00.

వెల్‌కం టు 2018



మంథని: తీపి, చేదు జ్ఞాపకాలను మిగిల్చిన 2017 సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ ఆనందాన్ని పంచే 2018కు వెల్‌కం చెబుతూ మంథని నియోజకవర్గ ప్రజలు ఆదివారం ఆనందోత్సవాల్లో మునిగితేలారు. యువకులు నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కేక్‌లు కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు. స్వీటు దుకాణాలు సందడిగా మారాయి. కాగా పలువురు అధికారులు మంథని ఎమ్మెల్యే పుట్ట మధుకు పుష్పగుచ్ఛం ఇచ్చి పాత సంవత్సరానికి వీడ్కోలు తెలిపి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

ఊపందుకున్న వరినాట్లు

ముత్తారం: ముత్తారం మండల పరిధిలో వరినాట్లు ఊపందుకున్నాయి. మండలంలోని మచ్చుపేట పంచాయతీ పరిధి శుక్రవారంపేట టూటీఎం రిజర్వాయర్ నుంచి సాగునీరు విడుదల చేయడంతో వారం రోజులుగా రైతులు పంటపొలాల్లో జంబులు కొట్టించి నాట్లు వేస్తూ వ్యవసాయ పనుల్లో నిమగ్నమయ్యారు. మండలం పరిధిలోని మానేరు పరివాహక ప్రాంతాలైన ఓడేడ్, ముత్తారం, పారుపెల్లి, శాత్రాజ్‌పల్లి, వెంటేశ్వర్లపల్లి, శాలగుండ్లపల్లి, అడవిశ్రీరాంపూర్, అమరాబాద్, సందరెల్లి, ఖమ్మంపల్లి, రంగయ్యపల్లి, జిల్లెల్లపల్లి గ్రామాల్లో ఎక్కువగా వరిపంట సాగు చేస్తారు. ఒక్కసారిగా నాట్లు ఊపందుకోవడంతో కూలీల కొరత ఏర్పడుతుంది. ఒక్కొక్క కూలీకి రోజుకు రూ 300 చెల్లించినా దొరకని పరిస్థితి నెలకొంది. దీంతో వరినాట్లు వేయడానికి రైతులు కూలీల కోసం పడరాని పాట్లు పడుతున్నారు. నాటు వేసే కూలీలకు వారం పది రోజుల ముందుగానే డబ్బులు అడ్వాన్స్ చెల్లించాల్సిన పరిస్థితి నెలకొంది.



వరినాటు వేస్తున్న మహిళా కూలీలు

Zone Guide

అధికారుల సమాచారం

మంథని మండలం:		
పద్మయ్య	ఆర్డీవో	7995070705
సుధాకర్	తహసీల్దార్	7995070741
వెంకట్‌చైతన్య	ఎంపీడీవో	9989930744
నటేష్ గౌడ్	సీఐ	9440795150
ఉపేందర్	ఎస్సై	9440795159
విజయభాస్కర్	వ్యవసాయ సహాయ సంచాలకులు	7288894156
చిందం శ్రీకాంత్	వ్యవసాయ అధికారి	7288894157
శ్రీనివాస్	ఏఈ, ఎన్‌పీడీసీఎల్	9440811911
కమాన్‌పూర్ మండలం:		
రాజమణి	తహసీల్దార్	7995070737
వినయ్	డెప్యూటీ తహసీల్దార్	7995070738
సునంద	ఆర్ఐ	7995070739
పిట్టల సదయ్య	సీనియర్ అసిస్టెంట్	9849475501
రాజు	ఎంపీడీవో	9989930738
సంపత్‌రావు	ఎంఈవో	9490126521
మధుసూదన్ రావు	ఎస్సై	9440795158
రజిని	ప్రాథమిక వైద్యాధికారి	9963217732
దుర్గాప్రసాద్‌రెడ్డి	పశువైద్యాధికారి	9441175496
శైలజశాంతి	ఐకేపీ ఏపీఎం	9177501039
ముత్తారం మండలం:		
పుష్పలత	తహసీల్దార్	7995070745
విజయ్‌కుమార్	ఇన్‌చార్జి ఎంపీడీవో	9989501847
చంద్రయ్య	ఎంఈవో	9866835402
షేక్ మస్తాన్	ఎస్సై	9440795162
ప్రణవ్	ప్రభుత్వవైద్యాధికారి	9652759857
చిందం శ్రీకాంత్	ఏవో	8886612840
రాజ్‌కుమార్	ఏఈ, పంచాయతీరాజ్	9701682568
మాధూరి	ఏఈ, ఆర్‌డబ్ల్యూఎస్	9010847572
పద్మావతి	ఏపీఎం,ఐకేపీ	9177501042
దయామణి	ఏపీవో, ఈజీఎస్	7095515949
దుర్గాప్రసాద్‌రెడ్డి	ఇన్‌చార్జి పశువైద్యాధికారి	7330848480
మౌనికారెడ్డి	పశువైద్యాధికారి	8500300693

రోడ్డుపైకి ముళ్లపొదలు



కమాన్‌పూర్: కమాన్‌పూర్ మండలం పెంచికల్‌పేటలోని తెలుగుతల్లి విగ్రహం నుంచి గోదావరిఖని వెళ్లే దారిలో తుమ్మ పొదలు దారిపైకి పెరిగిపోవడంతో రహదారిపై వెళ్లే వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. పలుమార్లు తుమ్మ కొమ్మలు గుచ్చుకొని గాయపడిన సంఘటనలు చోటు చేసుకున్నాయి. ఇప్పటికైనా పాలకులు స్పందించి తుమ్మ పొదలను తొలగించాలని కోరుతున్నారు.

ప్రారంభానికి ముస్తాబైన కమ్యూనిటీ హాల్

ముత్తారం: ఆదివారంపేటలో నిర్మించిన యాదవ సంఘం కమ్యూనిటీ హాల్ ప్రారంభానికి ముస్తాబైంది. నూతనంగా నిర్మించిన పంచాయతీ కార్యాలయం ఎదుట సుమారు 6 ఏళ్ల క్రితం కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. అయితే నిధులు కొరతతో నిర్మాణం స్లాబ్ వేయడంతోనే నిలిచిపోయింది. దీంతో యాదవ సంఘం నాయకులు నిధులు మంజూరు గురించి జెడ్పీటీసీ చొప్పరి సదానందంను కలిసి పరిస్థితిని వివరించారు. ఈమేరకు స్పందించిన ఆయన జిల్లా పరిషత్ నిధుల నుంచి రూ.3లక్షలు మంజూరు చేయడంతో యుద్ధప్రాతిపదికన కమ్యూనిటీ హాల్ నిర్మాణం పూర్తి కావడంతో ప్రారంభానికి రంగులు వేసి ముస్తాబు చేశారు.



యాదవ సంఘం కమ్యూనిటీ హాల్

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

కమాన్‌పూర్: కమాన్‌పూర్ మండలం లింగాల గ్రామ శివారులో ఆదివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో పెద్దపల్లి మండలం రాఘవపూర్‌కు చెందిన మోదుంపల్లి లింగయ్య(50) అనే వ్యక్తి మృతి చెందాడు. మోదుంపల్లి లింగయ్య గోదావరిఖనిలో బంధువుల ఇంట్లో జరిగిన ఓ శుభకార్యానికి వెళ్లి టీవీఎస్ ఎక్సెల్‌పై రాఘవపూర్‌కు వస్తుండగా వాహనం అదుపుతప్పి కిందపడడంతో తలకు తీవ్రగాయాలై అక్కడిక్కడే మృతి చెందాడని ఎస్సై ఆది మధుసూదన్‌రావు తెలిపారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉందన్నారు. కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని పెద్దపల్లి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించినట్లు తెలిపాడు.



మృతిచెందిన లింగయ్య

నేడు పలు అభివృద్ధి పనులు ప్రారంభం

మంథని: మంథనిలో పలు అభివృద్ధి పనులను రాష్ట్ర ఆర్థిక మంత్రి ఈటల రాజేందర్ సోమవారం ప్రారంభించనున్నారు. రూ.3కోట్లతో నిర్మించిన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం, రూ.2 కోట్లతో చేపట్టిన ప్రభుత్వ బాలికల, బాలుర జూనియర్ కళాశాలల అదనపు తరగతి గదులను ప్రారంభిస్తారు. అలాగే మరిన్ని అభివృద్ధి పనులను మంత్రి ప్రారంభించనున్నారు.

ఇంటర్వ్యూ



చిందం శ్రీకాంత్
అంశం : సేంద్రీయ సాగు
వ్యవసాయాధికారి, ముత్తారం

ప్రశ్న: సేంద్రీయ సాగు విధానాలేమిటి?
జవాబు: పచ్చిరొట్టె ఎరువులైన జీలుగు, జనుముల వాడకం, జీవామతం ద్వారా సాగు, చీడపీడల నివారణకు కాషామాల పిచికారి ద్వారా సాగు చేయడం.
ప్రశ్న: జీలుగు, జనుము, పచ్చిరొట్టె విత్తనాల సాగు వల్ల లాభాలు ఏమిటి?
జవాబు: నేలకు అధిక మొత్తంలో సేంద్రీయ కర్బనం అందిస్తూ నత్రజని వాడకాన్ని తగ్గిస్తాయి.
ప్రశ్న: జీవామృతం అంటే ఏమిటి?
జవాబు: పశువుల పేడ, మూత్రం, శనగపిండి, నీటి మిశ్రమాన్ని జీవామృతం అంటారు.
ప్రశ్న: జీవామృతంతో సాగు చేస్తే పంటల దిగుబడి ఎలా ఉంటుంది?
జవాబు: జీవామృతంతో వరి సాగు చేస్తే ఎలాంటి ఎరువులు వాడాల్సిన అవసం ఉండదు. తక్కువ పెట్టుబడులతో సాధారణ దిగుబడి వస్తుంది.
ప్రశ్న: రైతులకిచ్చే సూచనలేంటి?
జవాబు: ముందస్తుగా విత్తనశుద్ధి చేసిన తర్వాతనే పంటలు వేసుకొని ఆధునిక వ్యవసాయపద్ధతులు పాటించాలి.

– ముత్తారం


పెద్దపల్లిలో మహిళల సంబురాలు


పెద్దపల్లిలో చిన్నారుల వేడుక


పెద్దపల్లిలో రంగులు అమ్ముతున్న మహిళ


పెద్దపల్లిలో కేక్ తీసుకొస్తున్న యువతి


పెద్దపల్లిలో రంగుల అద్దకం కొంటూ..


సిరిసిల్లలో రుమాల్ రోటీ తయారీ..


కరీంనగర్‌లోని ఎస్వీజేసీ కళాశాలలో..

సోమవారం | జనవరి | 1 | 2018 సాక్షి 8&9

కొత్త ఆశలు..
సరికొత్త ఆశయాలతో..
2017కు వీడ్కోలు పలుకుతూ..
పాత జ్ఞాపకాలు నెమరు వేసుకుంటూ..
నవ వసంతానికి స్వాగతం పలుకుతూ..

విష్‌యూ ఏ హ్యాపీ న్యూ ఇయర్.. 2018..!!

ఉమ్మడి జిల్లాలో నూతన సంవత్సర వేడుకల జోష్ అంబరాన్ని అంటింది. ఎన్నో తీపిజ్ఞాపకాలను మిగిల్చుతూ.. కాలంతో పాటు కరిగిపోయిన 2017 సంవత్సరానికి ప్రజలు ఘన వీడ్కోలు చెప్పారు. సరికొత్త ఆశలు.. ఆశయాలతో నూతన సంవత్సరానికి గ్రాండ్‌గా స్వాగతం పలికారు. అర్ధరాత్రి12 తరువాత రోడ్లపైకి వచ్చిన యువత కేక్‌కట్ చేసి, బాణసంచా కాలుస్తూ.. 'హ్యాపీన్యూఇయర్' అంటూ చిందేశారు. కొంగొత్త సంవత్సరం ప్రతిఒక్కరికీ కలర్‌ఫుల్‌గా ఉండాలని కోరుకుంటూ ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. చిన్నా, పెద్ద ఇండ్ల వద్ద కేక్ కట్‌చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

న్యూ ఇయర్ జోష్

2017కు ఘన వీడ్కోలు • 2018కి గ్రాండ్ వెల్‌కమ్

చిందేసిన యువత • జోరుగా వ్యాపారాలు


జగిత్యాలలో ఓ బేకరీలో సందడి


పెద్దపల్లిలో చిందేస్తున్న యువకులు


సిరిసిల్లలో చికెన్ సెంటర్‌లో రద్దీ


సిరిసిల్లలో ఓ వైన్స్ ముందు మందుబాబులు


జగిత్యాలలో కేక్ కట్ చేస్తున్న ఎస్పీ అనంతశర్మ


పెద్దపల్లిలో న్యూ ఇయర్ వేడుకల్లో యువతులు


చిన్నారుల చిందు..


కరీంనగర్ వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో న్యూ ఇయర్ సంబురాలు..



కరీంనగర్ ట్రినిటీ కళాశాలలో...



కరీంనగర్ అల్ఫోర్డ్స్ కళాశాలలో...